ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM, SRIKAKULAM

27-12-2022 మంగళవారం సంపుటి : 28 సంచిక : 327, పేజీలు : 12 వెల : 6.50



గురుగోవింద్ సింగ్ బోధనలు స్ఫూర్తిదాయకం: ప్రధాని

లాలూకు సిబిఐ షాక్: రైల్వే స్కాంపై మళ్లీ దర్యాప్తు

9లో


# వచ్చే నెల భూహక్కు పత్రాలు

- సమగ్ర భూసర్వే పూర్తయిన గ్రామాలవారికి ఇస్తామన్న సిఎం జగన్
- భూసర్వేకు అవసరమైన డ్రోన్‌లు సిద్ధం చేయాలి
- నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణమైన సర్వే
- గ్రామ సచివాలయాల్లో ఖాళీలు భర్తీ చేయాలి



**విజయవాడ,డిసెంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సమగ్ర భూసర్వే పూర్తయిన 2వేల గ్రామాలకు సంబంధించి భూమిహక్కుల పత్రాలను అందించేకార్యక్రమం జనవరి మాసాంతానికి పూర్తి చేస్తామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. ఆ దిశలో అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అధికార యంత్రాంగం క్షేత్ర స్థాయి నుంచి ఇచ్చిన నివేదికలను అనుసరించి తొలివిడత సర్వే పూర్తయిన 2లక్షల మ్యూటేషన్లు, 92వేల ఫస్ట్‌టైం ఎంట్రీస్ జరిగినట్లు వివరించారు. వీటిలో 7,29.000మందికి భూహక్కు పత్రాలు అందించామన్నారు. 19వేల భూవివాదాలను పరిష్కారమయ్యాయన్నారు. ఫలితంగా రూ.37.57కోట్ల మేరకు ఆదాయినట్లు తెలిపారు.

మరో 2వేల గ్రామాల్లో 2023 ఫిబ్రవరి 15 నాటికి సర్వే పూర్తి చేయడానికి అధికారులు కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష, భూముల సమగ్ర రీసర్వేపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి సోమవారం తన వ్యక్తిగత కార్యాలయంలో సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా సమగ్రభూసర్వే కోసం ఉపయోగిస్తున్న డ్రోన్లు, సర్వే రాళ్లను సిఎం జగన్ పరిశీలించారు. డ్రోన్ల పనితీరును అధికారులు సిఎం జగన్‌కు వివరించారు. పట్టణ,నగర ప్రాంతాల్లో కుడా వైఎస్‌ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సిఎం జగన్ తెలిపారు. మున్సిపాలిటీలు, నగర పంచాయతీలు,నగరపాలక సంస్థలతో కలిపి 123 ప్రాంతాల్లో 15,02,392 ఎకరాల్లో సర్వే నిర్వహిస్తామన్నారు.

సమగ్ర సర్వే పురోగతిపై అధికారుల నుంచి నివేదికలను సీఎం జగన్ తీసుకున్నారు. సమావేశంలో సిఎం జగన్ మాట్లాడుతూ సర్వే ప్రక్రియలు గ్రామ, వార్డు సచివాలయం యూనిట్‌గా నిర్వహించే పరిస్థితి ఉండాలన్నారు. ఇందుకు అనుగుణంగా సిబ్బంది లేని సచివాలయాల్లో ఖాళీగాఉన్న ఉద్యోగాలు భర్తీ చేసుకోవాలన్నారు. తమ ప్రభుత్వం చేపట్టిన ఈ పని వలన రెవెన్యూ వ్యవస్థ సమగ్రం ప్రక్షాళనవుతుందన్నారు. దీని వలన ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందనే దుగ్ధతతో విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు. ప్రజలునమ్మి పాలన అప్ప

≫2



శ్రీశైలం మల్లన్న ఆలయంవద్ద రాష్ట్రపతి ముర్ము, తెలంగాణ గవర్నర్ తమిళిసైకి ఘనంగా స్వాగతం పలుకుతున్న రాష్ట్రమంత్రి రోజా

## శ్రీశైలం మల్లన్నను దర్శించిన

# రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

### ఘనంగా స్వాగతం పలికిన రాష్ట్ర మంత్రులు

### రాష్ట్రపతి వెంట కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ గవర్నర్ తమిళిసై తదితరులు

**శ్రీశైలం ప్రాజెక్టు, డిసెంబరు26, ప్రభాతవార్త:** అష్టాదశ జ్యోతిర్లింగక్షేత్రమైన శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంను సోమవారం నాడు భారతదేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శ్రీశైల భ్రమరాంబా మల్లికార్జున స్వామివార్లను దర్శించుకున్నారు. ముందుగా వారు సున్నిపెంట హెలిప్యాడ్‌కు ఉదయం 11.45 గంటలకు చేరుకున్నారు. భారతరాష్ట్రపతి ద్రౌపతి ముర్ము వెంట తెలంగాణా రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరాజన్ వచ్చారు. సున్నిపెంట హెలిప్యాడ్ వద్ద రాష్ట్రపతి ముర్ముకు తెలంగాణా గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్ ఘనస్వాగతం పలికారు. తదుపరి ఎపి ఉపముఖ్యమంత్రి, దేవదాయశాఖ మంత్రివర్యులు కొట్టు సత్యనారయణ, ఆర్థిక, ప్రణాళిక, శాసనసభ వ్యవహారాల మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, భారత పర్యాటక అబివృద్ధి, సాంస్కకృతికశాఖ మంత్రివర్యులు కిషన్ రెడ్డి, నంద్యాల పార్లమెంటు సభ్యులు పోచా బ్రహ్మానంద రెడ్డి, స్థానిక ఏమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరి ప్రవీణ్‌కుమార్, ఏడిజిపి ఎల్‌ఎల్‌ఓ రవిశంకర్, నంద్యాల జిల్లా కలెక్టర్ మునజీర్ జిలానీ సామూన్,జిల్లా ఎస్పి రఘువీర్‌రెడ్డిలు స్వాగతం పలికారు.

తదుపరి సున్నిపెంట హెలిప్యాడ్ నుండి రోడ్డుమార్గం గుండా 12.45 గంటలకు శ్రీశైలంకు చేరుకున్నారు. ఆలయ రాజగోపురం వద్ద గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్,ఏపి ఉప ముఖ్యమంత్రి కోట్టు సత్యనారయణ,పర్యాటకశాఖ మంత్రి వర్యులు ఆర్.కె.రోజారెడ్డి, దేవదాయశాఖ కమిషనర్ హరి జవహర్‌లాల్, దేవస్థానం ఈఓ ఎస్.లవన్న,

≫2

# మార్చి 15 నుంచి ఇంటర్ పరీక్షలు

## షెడ్యూలు విడుదల

**విజయవాడ,డిసెంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఇంటర్ విద్యార్థులను ఏపీ ప్రభుత్వం అప్రమత్తం చేసింది. ఇంటర్ పరీక్షల షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి ఎంవీ శేషగిరిరావు ఆదేశాలను అనుసరించి బోర్డు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్ షేడ్యూల్ ఉత్తర్వులను సోమవారం సాయంత్రం విడుదల చేసారు.

మార్చి15వ తేది నుంచి ఏప్రిల్ 3వరకు జూనియర్ ఇంటర్ పరీక్షలు,మార్చి 16వ తేది నుంచి ఏప్రిల్ 4వరకు సీనియర్ ఇంటర్ పరీక్షలు జరుగుతాయి. ఎథిక్,హ్యుమన్ వాల్యూస్‌పై పరీక్ష ఫిబ్రవరి 22వ తేదిన ఉదయం10గంటల నుంచి 1గంట వరకు జరుగుతుంది. ఎన్వీరాన్‌మెంట్ ఎడ్యుకేషన్‌పై పరీక్ష ఫిబ్రవరి 24వతేది ఉదయం 10గంటలనుంచి 1గంట వరకు జరుతాయి. ప్రాక్టికల్ ఏగ్జామ్ 15ఏప్రిల్ నుంచి 25 ఏప్రిల్ వరకు జరుగుతాయి. 30ఏప్రిల్ నుంచి 10మే వరకు కుడా ప్రాక్టికల్స్ జరుగుతాయి. ఇవి రెండు సేషన్లు ఉదయం 9 నుంచి 12వరకు,మధ్యాహ్నం 2గంటల నుంచి 5గంటల వరకు ప్రాక్టికల్స్ జరుగుతాయి.

# పప్పుల చీటీల పేరుతో టోకరా



పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న బాధితులు

## 11 వేల మంది నుంచి రూ.4 కోట్లు వసూలు

### విజయనగరం జిల్లాలో మహిళా వలంటీర్ ఘరానా మోసం

### పోలీసులను ఆశ్రయించిన బాధితులు

**నెల్లిమర్ల, డిసెంబరు 26 ప్రభాతవార్త :** విజయనగరం జిల్లా నెల్లిమర్ల మండలంలో ఘరానా మోసం బయల్పడింది. సంక్రాంతికానుకలుగా పప్పుల చిట్టీ పేరుతో ఏడాదంతా నెలవారీగా సుమారు 11 వేల మంది నుంచి సుమారు నాలుగు కోట్ల రూపాయిలు సొమ్ము వసూలు చేసి చివరకు చేతులెత్తేసిన మహిళా వలంటీర్ నిర్వాకం బయల్పడింది. నెలకు ఒక్కో ఖాతాదారుడి నుంచి 300 రూపాయిల వంతున వసూలు చేసి డిసెంబరు చివరి వారంలో బియ్యం, మంచినూనెతో పాటు సుమారు 24 రకాల వస్తువులు అందజేస్తానని చెప్పి గత వారం రోజులుగా ఆచూకీ లేకపోవడంతో అసలు విషయం బయల్పడింది. ఇంత వరకు లభించిన సమాచారం మేరకు ఆమె వందలాది మంది ఏజెంట్ల ద్వారా సుమారు 4 కోట్ల రూపాయిలు వసూలు చేసినట్లు తెలుస్తున్నది. గడువు దగ్గరకు వస్తున్నా సదరు వ్యక్తి అందుబాటులో లేకపోవడంతో సొమ్ము కట్టిన లబ్దిదారులు ఆందోళన మొదలయింది. బాధితులు నెల్లిమర్ల, గుర్ల పోలీసులను ఆశ్రయించారు. వివరాలు ఇలా ఉన్నాయి. నెల్లిమర్ల మండలం కొండగుంపాం గ్రామానికి చెందిన పతివాడ శ్రీలేఖ అదే గ్రామంలో వలంటీర్‌గా పనిచేస్తున్నది.

గత ఏడాది నుంచి పప్పుల చీటీల వ్యాపారం ప్రారంభించింది. చెప్పిన ప్రకారం గత ఏడాది డిసెంబర్ చివరలో ఒప్పందం ప్రకారం చిట్టీలో ఉన్న వివరాల మేరకు రేషన్ సరుకులను అందజేసింది. ఆమెపై నమ్మకం కుదిరిన ఖాతాదారులు ఈ ఏడాది కూడా ఆమె పెట్టిన షరతులు ప్రకారం సొమ్ము చెల్లించడం ప్రారంభించారు. అన్ని గ్రామాల్లోనూ ఏజెంట్లు కూడా పెరిగారు. ఏజెంట్లకు ఒక్కోచీటి సరుకులు ఉచితం అని చెప్పడంతో వారు కూడా వందలాది మంది నుంచి నెలవారీగా సొమ్ము వసూలు చేసి నవంబర్ నెలాఖరు నాటికే 12నెలలసొమ్ము శ్రీలేఖకుఅందజేశారు. అయితే డిసెంబరు నెలాఖరుకు

≫2



## కాపులకు రిజర్వేషన్లు కల్పించాలి

### సిఎం జగన్‌కు ముద్రగడ బహిరంగ లేఖ

**కాకినాడ బ్యూరో,డిసెంబరు 26, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాపులకు ఇ.డబ్ల్యూ.యస్. రిజర్వేలను అమలు చేయాలని, బలిజ, కాపు, తెలగ, ఒంటరిలకు ప్రభుత్వ నీయమాలకు అనుగుణంగా రిజర్వేషన్‌లు కల్పించాలంటూ రాష్ట్ర కాపు ఉద్యమ నాయుకుడు ముద్రగడ పద్మనాభం ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్‌రెడ్డికి బహిరంగ లేఖ రాసారు. సోమవారం ఆయన రాసిన లేఖలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ఇడబ్ల్యూయస్‌పై సానుకూలంగాతీర్పును ఇవ్వడం

≫2

# నేడు ఢిల్లీకి సిఎం జగన్

**విజయవాడ,డిసెంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం జగన్ నేడు సాయంత్రం ఢిల్లీ బయలుదేరి వెళ్తారు. అక్కడ ఆ రాత్రికి బసచేసి. బుధవారం ఆయన భారత ప్రధాని నరేంద్రమోడీతో భేటీ అవుతారు. ఈ బేటీలో రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలతో పాటుగా త్వరలో ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన జి-20సదస్సుకు సంబంధించి నిర్వహించిన సమావేశాల విషయాన్ని ప్రస్తావిసారు. జీ-20 సదస్సులు మన రాష్ట్రంలో విశాఖలో జరుగునున్నాయి. పోలవరం ప్రాజెక్టుకు సవరించిన నిధుల మేరకు నిధులు కేటాయింపు, తక్షణ సహాయకంగా రీఎంబర్‌మెంటు నిధులు కేటాయింపు చేయించే దిశలో కేంద్రం స్పందించాలని సిఎం జగన్ డిమాండ్ చేయనున్నారు. విభజన హామీ నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు,రామాయపట్నం పోర్టుకు నిధుల కేటాయింపు,అన్నింటికి మించి ప్రత్యేక హోదా అంశాన్ని సిఎం జగన్ ప్రధాని మోడీ దృష్టికి తీసుకుని వెళ్లనున్నారు. బుధవారం ఢిల్లీ పర్యటన ముగిసిన తరువాత ఆయన నేరుగా నర్సీపట్టణం వెళ్తారని సమాచారం. అక్కడ ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు.

# హెటిరోనుంచి కరోనా మాత్రలు



**న్యూఢిల్లీ, డిసెంబరు 26:** హైదరాబాద్‌కేంద్రంగా ఉన్న మందుల ఉత్పత్తిసంస్థ హెటిరోకు చెందిన కొవిడ్19 చికిత్సలో వినియోగించే మాత్రలు నిర్మట్రెల్‌వీర్‌కు ప్రపంచ ఆరోగ్యసంస్థ ఔషధ ముందస్తు ధృవీకరణ పొందింది. ఇందుకు సంబంధించి హెటిరోసంస్థ ప్రకటన విడుదలచేసింది. ఫైజర్‌కంపెనీ ఉత్పత్తి చేసిన కొవిడ్ నోటిమాత్ర పాక్స్‌లోవిడ్‌కు ముందు ప్రపంచ ఆరోగ్యసంస్థ ధృవీకరణ ఇచ్చిందని, కొవిడ్‌పరంగా హైరిస్క్ ఉన్న రోగుల్లోకూడా మంచి ఫలితాలు వచ్చినట్లు వెల్లడించింది. ప్రస్తుతం హెటిరోకంపెనీ ఉత్పత్తిచేసిన 'నిర్మట్రెల్‌వీర్' ఫైజర్‌కంపెనీ పాక్స్‌లోవిడ్‌కు జనరిక్ వెర్షన్ అని వెల్లడించింది. నిర్మట్రెల్‌వీర్, రిటోనావీర్‌లను స్వల్పన, ఒకమోస్తరు కొవిడ్ క్షణాలున్న రోగులకు వినియోగించవచ్చని ఆసుపత్రుల్లో చేరిన రోగులకుసైతం వీటిని వాడవచ్చనిసూచించింది. రోగనిరోధకశక్తి తగ్గిన రోగులు, వ్యాక్సినేషన్ చేయని రోగులకుసైతం వినియోగించవచ్చని వెల్లడించింది. హెట్రో ఇందుకు సంబంధించి కాంబోపాక్‌ను విడుదలచేసింది. నిర్మాకామ్‌పేరిట నిర్మట్రెల్‌వీర్ 150ఎంజి

≫2




వార్త

మానవ ప్రగతికి అడ్డుగోడలు తరతరాల మూఢాచారాలే.

-మిల్

# తెలుగు కాంతులు సభలకేనా ?

"ఏ జాతి తన భాష, సంస్కృతులను మరిచిపోతుందో ఆ భాష మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందన్న మహాత్ముని మాటలు అక్షర సత్యాలని ఆంధ్రప్రదేశ్ న్యాయమూర్తి జస్టిస్ ఇ.వి.శేషసాయి అభిప్రాయపడ్డారు. విజయవాడలో రెండురోజులపాటు జరిగిన ఐదవప్రపంచ తెలుగురచయితల మహాసభలు ముగింపు సందర్భంగా ఆయన ఆవేదన, ఆందోళన పూరితమైన ప్రసంగం చేసారు. కళలు, కళారూపాలు, సాహిత్యం అన్నవి భాషారూపాలలో ఉంటాయని ఒక్కసారి భాష అంతరించిపోతే అవన్నీ కనుమరుగైపోతాయని చివరకు తెలుగువాళ్లమని చెప్పుకునే పరిస్థితి ఉండదని న్యాయమూర్తి ఆందోళన వ్యక్తంచేసారు. ఎంతో ఘనంగా రెండురోజులపాటు నిర్వహించిన ఈ సభల్లో పద్దెనిమిది తీర్మానాలు ఆమోదించారు. మాతృభాషను కాపాడుకునేందుకు నిరంతరం అప్రమత్తంగా వుండాలని సభలో పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ఇప్పుడే కాదు తెలుగుకు సంబంధించి సమావేశాలు ఏ స్థాయిలో ఎక్కడ జరిగినా తెలుగును కాపాడుకోవలసిన ఆవశ్యకతను గురించి చర్చోపచర్చలు జరుగుతూనే వున్నాయి. తీర్మానాలు చేస్తూనే వున్నారు. ప్రపంచస్థాయిలో జరిగే సమావేశాలు ఎంతో అట్టహాసంగా జరుగుతున్నాయి. వాస్తవంగా భాష ఔన్నత్యం కోసం ఒక మహాసభను జరిపి ప్రపంచంలో నలుమూలల్లో వున్న తెలుగు అభిమానులను ఒక దగ్గరకు చేర్చి తెలుగుభాషా విశిష్టతను గురించి జాతికి చాటాలనే సంకల్పానికి 1975లోనే అంకురార్పణ జరిగింది. అయితే ప్రపంచమే ఒక గ్లోబల్ విలేజ్‌గా మారింది. సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందుతుంటే తెలుగు.. తెలుగంటూ పరిమితులు గీసుకుంటే ఎలా? అని ప్రశ్నించేవారు కూడా వున్నారు. అభివృద్ధివైపు పరుగులిడవచ్చు. అందుకు అను కూలమైన అవసరమైన భాషలను నేర్చుకోవచ్చు. అన్యభాషలను ద్వేషించమని చెప్పడంలేదు. కానీ మాతృభాష పైన మమకారం, అభిమానం పెంచుకోవడం తప్పుకాదు. తెలుగు భాష అమలుకు ఎన్నో చట్టాలు చేశారు. ఎన్నో నిబంధనలు విధించారు. అధికారా భాషాసంఘాన్ని ఏర్పాటు చేశారు. ఇప్పుడు రెండు రాష్ట్రాలు అయిన తరువాత రెండు అధికార భాషా సంఘాలు ఏర్పడ్డాయి. ఏదో నామమాత్రపు అధికారాలు తప్ప తెలుగు రాష్ట్రాల్లో కనీసం ప్రభుత్వ కార్యాలయాలు తెలుగును అమలు చేయని అధికారులపై చర్యలు తీసుకొనే అధికారాలైనా కట్టబెట్టలేదు. పరిపాలనా విషయంలో తెలుగుకు తీరని అన్యాయం జరుగుతున్నది. వాస్తవానికి 1966 మే 14న తెలుగును అధికార భాషగా గుర్తించారు. ఇన్ని దశాబ్దాలైనా నేటికీ తెలుగు అధికార భాషగా అమలు కావడంలేదు. అందుకు త్రికరణ శుద్ధిగా ప్రయత్నం జరగడంలేదనేది వాస్తవం. ఇందువల్ల సామాన్యులు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పోలీస్ అకాడమీ చేసిన సర్వేలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. అధిక శాతం నేరాల్లో నేరస్తులు శిక్ష నుంచి తప్పించుకోగలుగుతున్నారు. ఇందుకు ప్రధాన కారణం అభియోగం పత్రం(చార్జిషీట్) పకడ్బందీగా దాఖలు చేయకపోవడమని బయట పడింది. ఆంగ్ల భాష అంతగా రాని టైపిస్టులు కింది స్థాయి ఉద్యోగులతో అభియోగ పత్రాలు తయారు చేయిస్తున్నారు. అయితే చెప్పదలచుకున్నదంతా బాధితులు పూర్తిగా చెప్పలేకపోతున్నారు. బాధితులు చెప్పున్న విషయాలు ఆంగ్లంలోకి తర్జుమా చేయడంలో పోలీసు ఉద్యోగులు విఫలమవుతున్నారు. ముఖ్యాంశాలెన్నో చార్జిషీటులో చోటు చేసుకోవడం లేదు. బాధితుల్లో అధిక శాతం ఆంగ్ల పరిజ్ఞానం లేకపోవడంతో మధ్యవర్తులు కంగారు పడుతున్నారు. ఇప్పుడు తాజాగా కంప్యూటర్లు రావడం మరింత సులువుగా మారిపోయింది. హత్య కేసులకు ఒక నమూనా, దొంగతనాలకు ఒక నమూనా.. ఇలా కొన్ని నమూనాలను తయారు చేసుకొని ఆయా కేసులు వచ్చినప్పుడు పేర్లు మాత్రం మార్చి చార్జిషీటు తయారు చేస్తున్నారు. కోర్టుముందుకు వచ్చినప్పుడు వాస్తవంగా జరిగినదానికి చార్జిషీటులో వున్నదానికి తేడా వుండడంతో బాధితులు, సాక్షులు తడబడుతున్నారు. అలా ఎన్నో కేసులు వీగిపోతున్నాయి. ఒక్క పోలీసు శాఖ అనే కాదు, ప్రభుత్వపరంగా విడుదలవుతున్న ఉత్తర్వులన్నీ ఆంగ్లంలోనే ఉంటున్నాయి. అవేవీ సామాన్యులకు అర్థంకావు. ప్రభుత్వ శాఖలన్నింటిలోనూ తెలుగు అమలుకు చిత్తశుద్ధితో కృషి చేస్తే సామాన్యులకెంతో మేలు చేసినవాళ్లవుతారు. అంతేకాదు, నిత్యం ప్రజలతో కలసి మెలసి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించాల్సిన అత్యంత కీలకమైన జిల్లా కలెక్టర్, ఎస్‌పి లాంటి పదవుల్లో తెలుగు రానివారితో నింపుతున్నారు. వీరికి తెలుగు రాదు, ఫిర్యాదుదారులకు ఆంగ్లం రాదు. వారు తమ బాధను ఎలా వ్యక్తంచేస్తారు? వీరికి ఎలా అర్థమవుతుంది? ఎలా పరిష్కరిస్తారు? నేతలు మనసుపెట్టి ఒక్కసారి ఆలోచించాలి. స్థానిక భాష కొంతవరకైనా వచ్చి వుండాలనే నిబంధన ఏమైందో అర్థంకాదు. 1816లో ఛార్లెస్ ఫ్రిన్స్ బ్రౌన్ మద్రాసు అడుగు పెట్టినప్పుడు తెలుగు భాష అంటూ ఒకటి వుందని కూడా ఆయనకు తెలియదు. స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకుని వారితో మమేకం కావాలనుకుంటే వారి భాష నేర్చుకుంటేనే తప్ప అది సాధ్యం కాదని ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం గుర్తించింది. ఆ నిబంధన మేరకే బ్రౌన్ తెలుగు నేర్చుకోవడమే కాదు, ఏకంగా ఒక నిఘంటువునే తయారు చేసి తెలుగు ప్రజలకు, తెలుగుకు మరిచిపోలేని సేవలు అందించారు. ఇప్పటికైనా వాస్తవికతను పాలకులు దృష్టిలో పెట్టుకుని సామాన్యులకు ఉపయోగపడే విధంగా భాషను తీర్చిదిద్దాలి. తెలుగు అమలుకు త్రికరణశుద్ధిగా నడుం కట్టాలి. అప్పుడే ఈ సభలకు అర్థం, పరమార్థం ఉంటుంది.

అనివార్యమైన యుద్ధం అంటూ ఉండదు. యుద్ధం వచ్చిందంటే మానవ మేధస్సు విఫలమైందన్న మాట.



బోనార్ లా

దేశం కోసం తమ జీవితాలను అర్పించగల, సర్వత్యాగాలు చేయగల, సర్వసన్నద్ధులైన యువకులు నేడు కావాలి.



స్వామి వివేకానంద

## ప్రజావాక్కు



### ముఖ్యమంత్రి చొరవ చూపాలి!

గత మూడున్నర సంవత్సరాలుగా రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టులు ముందుకు సాగని పరిస్థితి ఉంది. వర్షాలు సమృద్ధిగా కురిసినా,నీటిని పంటపొలాలకు మళ్లించడానికి జలాశయాలు,పంట కాలువలు లేక వ్యవసాయం దైవాధీనంగా కొనసాగుతోంది. రవాణా సౌకర్యాలు అంతంత మాత్రమే. వివిధ కారణాలతో పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామికవేత్తలు ముందుకు రావడం లేదు. ఈ నేపథ్యంలో ఉపాధి లేక గ్రామాలకు గ్రామాలువలసలుపోతున్నారు.రాష్ట్రవిభజన హామీల్లో భాగంగా రాయలసీమకు రావాల్సిన నిధులు కేంద్రం ఇవ్వడం లేదు. అభివృద్ధికానరాక ప్రజల్లో అసంతృప్తి పెరిగిపోతున్నది. ముఖ్యమంత్రి చొరవ తీసుకొని కేంద్రం నుంచి రావాల్సిన నిధులను రాబట్టివెనుకబడినరాయలసీమఅభివృద్ధికిప్రత్యేకదృష్టి పెట్టాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### ర్యాగింగ్‌కు పాల్పడడం దురదృష్టకరం

రాష్ట్రంలోని విద్యాసంస్థల్లో ర్యాగింగ్ మళ్లీ వెలుగుచూడటం ఆందోళనకర విషయం. కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో కింది తరగతివారిని శారీరకంగా,మానసికంగా పైతరగతి విద్యార్థులు వేధిస్తూ పైశాచిక ఆనందం పొందడం దురదృష్టకరం. ఇలాంటి ఘటనలు శంకర్ పల్లి రాజేంద్రనగర్, బాసర ఆర్జీయూకేటీలో ఈ నెలలోనే మూడు చోటు చేసుకోవడం ర్యాగింగ్ తీవ్రత ఎలా ఉందో అద్దం పడుతోంది. దీన్ని కట్టుదిట్టం చేయడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మార్గదర్శకాలు కఠినంగా అమలు చేయాలి. ర్యాగింగ్‌కు పాల్పడినవిద్యార్థులను ఎక్కడా చదువుకోకుండా జీవితకాలం నిషేధం విధించాలి. ఏ విద్యాసంస్థల్లో చేర్చుకోకుండా ఆదేశాలివ్వాలి. అంతేకాకుండా విచారణ జరిపి జైలు శిక్ష, జరిమానా బేషరతుగా విధించాలి.

-టి. గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

### కాలుష్యాన్ని అరికట్టాలి

తీర ప్రాంతాల్లో ఇష్టానుసారం ఏర్పాటు చేస్తున్న పలు ఫార్మా కంపెనీలు రసాయన వ్యర్థాలను సముద్రంలోకి విడిచిపెడుతుండడం వల్ల మత్స్య సంపద నశించిపోతుంది. తద్వారా మత్స్యకారుల జీవనానికి విఘాతం ఏర్పడుతుంది. పట్టణాల్లో చెత్తాచెదారాన్ని,ప్లాస్టిక్ వ్యర్థాలను టన్నుల కొద్దీ ట్రాక్టర్ల ద్వారా తెచ్చి నిత్యం సముద్రాలలో పడివేయడంతో సముద్రజలాలు కాలుష్యం అవుతున్నాయి. నీటికాలుష్యం వల్ల ప్రజలు కూడా అస్వస్తతకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సముద్రజలాల కాలుష్యం అరికట్టాలి.

-ఎన్.శివరాం, నెల్లూరు

### రహదారి మీద ధాన్యం ఆరబోత

రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో ఉన్న ప్రధాన రహదారులు, వివిధ పట్టణాలు, నగరాలు, మండలాలను కలిపే రహదారుల మీద వ్యవసాయ దారులు ధాన్యం ఆరబోసి, వాని పక్కన బండరాళ్లు పెడుతుండడంతో ఆయా మార్గాలగుండా ప్రయాణించేవారు ప్రమాదానికి గురిఅవుతూ, మరణించిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. తాజాగా హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం శనిగరం గ్రామం వద్ద రోడ్ మీద ధాన్యం ఆరబోయడంఅదేమార్గంలో కార్‌లో ప్రయాణిస్తూ నలుగురు మరణించిన ఘటన అందరినీ కలచి వేసింది. అలాగే ప్రతీరోజూ ఏదో ఒకచోటఇలాంటి సంఘటనలు జరుగుతూ ఉన్నాయి. రాత్రివేల ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి. ఏ సీజన్‌లో వేసే పంటను ఆ సీజన్‌లో రోడ్ల మీద ఆరబోస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు, పోలీసు శాఖ స్పందించి రైతులు ధాన్యాన్ని ఆరబోయకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### పాలకపక్షాలను విమర్శించడమే పని

పాలక పక్షాలు ఏం చేస్తున్నా ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. ప్రతినిత్యం అవి తు.చ తప్పకుండా పనిచేస్తున్నాయి. అయితే అధికార పార్టీని తిడుతూ కూర్చోవడం వల్ల ప్రజలకు ఎలాంటి ప్రయోజనం కలగదుపైగా వారికి రాజకీయ నాయకులపై చులకనభావం కలుగుతుంది.వారిని అస్యహించుకుంటారు. అయితే వారు ఏవీ పట్టించుకోరు.అధికార పక్షాన్ని విమర్శించటమే తమ పని అన్నట్టుగా ప్రవర్తిస్తారు. తమలో మార్పు తెచ్చుకునే ప్రయత్నంచేయరు. రాష్ట్రంలోను, దేశంలోను ఉన్న ప్రతిపక్షాల లక్ష్యం ఒక్కటే. అది పాలక పక్షాలను విమర్శించడమే.

-మిథునం, హైదరాబాద్

### ఆర్టీసీ బస్సుల్లో డిజిటల్ సేవలు

ప్రస్తుత కాలానికి అనుగుణంగా ఆర్టీసీ డిజిటల్ బాటపట్టింది. ఇప్పటివరకు ప్రయాణికులు ప్రయాణసమయంలో కండక్టర్‌కు నగదు చెల్లించి టికెట్ తీసుకోవాల్సి ఉండేది. చిల్లర సమస్యతో ప్రయాణికులు, కండక్టర్లు ఇబ్బందులు పడేవారు. పెద్ద నోటు ఇస్తే కండక్టర్లు టిక్కెట్ వెనకాల చిల్లర రాసి తర్వాత ఇచ్చేవారు. చిల్లర తీసుకోవడం మరిచిపోయి వెళ్లడం జరిగేది. ఇప్పుడు డిజిటల్ చెల్లింపులకు అనుకూలంగా కండక్టర్లకు కొత్త టిమ్స్ అందచేశారు. జేబులో డబ్బులు లేకపోయినప్పటికీ మొబైల్, ఎటిఎం కార్డు, ఖాతాలో నగదు ఉండే చాలు. గూగుల్, ఫోన్‌పే, పేటిఎం ద్వారా డబ్బులు చెల్లించి టికెట్ పొందేవిధంగా కొత్తటిమ్స్ అందుబాటులోకి వచ్చాయి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఆర్థిక అసమానతలు తొలగేదెప్పుడు?

**ఇన్నాళ్లూ ఎస్సీల వర్గీకరణ అధికారం రాష్ట్రాల పరిధిలోనిది కాదు అని దాటవేస్తూ వచ్చిన వారికి ఒక పరిష్కార మార్గంలా సుప్రీంకోర్టు ఆ అధికారం రాష్ట్రాలకు ఉంది అని స్పష్టం చేసింది. ఏ మార్పు చెందని సమాజం ఒక బండరాయి వంటిది. రాజకీయ పార్టీల్లో అందరి మద్దతు ఉన్నా వర్గీకరణ ఎందుకు కావడం లేదో, అది కోరుకునే సామాన్య ప్రజానీకానికి అర్థంకాదు. ఫలితం కోసం కళ్లుకాయలు కాసేలా చూసిన తర్వాత ఆకాంక్షల పట్ల అప్రమత్తం గా ఉండాల్సిన పాలక వర్గం నిర్లక్ష్య ధోరణే ప్రజలను చట్టసభల వైపు కాకుండా, కోర్టులవైపు చూసే దాకా చేసింది. కోట్ల రూపాయలు పెట్టి కొత్త పార్లమెంట్ భవనం కడుతున్నారు. కానీ పైసా ఖర్చు లేకుండా ఒక నూతన సమాజాన్ని దళిత గిరిజనుల్లో నిర్మించే వర్గీకరణను మాత్రం నిర్లక్ష్యం చేస్తున్నారు.**



మన్నారం నాగరాజు

భారతదేశ ప్రజలమైన మేము అనే భావాక్యంతో మన రాజ్యాంగం ప్రారంభమవుతుంది. ప్రజాస్వామ్య ప్రభుత్వంలో ప్రజలను పాలనలో భాగస్వామ్యం చేయడం, ప్రజాప్రతినిధులు, అధికారులు, న్యాయమూర్తులు, ప్రజానీకానికి జవాబుదారీవహించడం కీలకం. వీటికి చట్టబద్ధత కల్పించిందే రాజ్యాంగం. రాజ్యాంగ బద్ధత ప్రజాస్వామ్యానికి మూలస్తంభం. భారతదేశం ఒక సంపూర్ణ ప్రజాస్వామ్యదేశం.బానిస సమాజం,అర్థ బానిస సమాజం నుంచి రాజరికం దాకా వచ్చి ప్రస్తుతం ప్రజాస్వామ్యం వద్ద మనదేశం నిలిచింది. అందుకు ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు సాగాయి. అన్నికులాలకు, సామాజికవర్గాలకు వారి జనాభా దామాషా వాటా దక్కాలి. అప్పుడే దేశంలో సమైక్యత, సమగ్రత, శాంతి వెల్లివిరిస్తుంది. కానీ ఈ దేశంలో గత 75 సంవత్సరాలుగా నిచ్చెనమెట్ల కులవ్యవస్థ వల్ల దేశంలో దళితుల పరిస్థితి పురాణాల నుంచి ఆధునిక రోజుల వరకు హీనంగానే ఉన్నాయన్న చేదుగానైనా సమ్మతించాల్సిన అంశం. అణగారిన వర్గాల సామాజిక సమస్యల పరిష్కారానికి శతాబ్దాల తరబడి ఎంతో మంది పోరాడుతున్నారు. వర్గీకరణ కోసం అమరులు కూడా అయ్యారు. అందులో ఎవరి శక్తి మేరకు వారు కృషి చేశారనడంలో ఎటువంటి సందేహం లేదు. అయితే భారత స్వాతంత్ర్య ఉద్యమంలో దేశానికి రాజ్యాధికారం, స్వాతంత్ర్యం సామాజిక సమానత్వం కూడా కావాలని భారత రాజ్యాంగ రూపశిల్పి అంబేద్కర్ చేసిన పోరాటం అనిర్వచనీయం. ఆయన పోరాటం, బోధనలు ఇప్పటికీ ఎన్నో సామాజిక ఉద్యమాలను ప్రభావితం చేస్తున్నాయి. వాస్తవంగా దళితుల్లో కూడా ఆర్థిక అసమానతలు తీవ్రంగా ఏర్పడ్డాయంటే అతిశయోక్తికాదు. అందుకు పలు రాష్ట్రాల్లో దళిత ఉపకులాల వర్గీకరణ ఉద్యమాలే నిలువెత్తు నిదర్శనం. గతంలో 2016లో హైదరాబాద్ ధర్మయుద్ధం పేర పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన బహిరంగ సభ పెద్దఎత్తున విజయవంతం కావడం శుభకరమైన విషయం. పాలకపక్షం, ప్రతిపక్ష, వామపక్షం అందరూ వర్గీకరణ అనుకూలం అంటూ ప్రకటనలు చేయడం ఆనందకరమైన విషయం.కాంగ్రెస్ హయాంలో 1975లో పంజాబ్ అప్పటి జైల్‌సింగ్, 1994లో హర్యానాలో భజన్లాల్ వర్గీకరణకు చర్యలు చేపట్టిన విషయం తెలిసిందే. 1994లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వర్గీకరణ అమలు చేశారు. అటు తర్వాత వచ్చిన కాంగ్రెస్ ముఖ్యమంత్రులు వై.ఎస్ రాజశేఖర్‌రెడ్డి కూడా కొంత మేర వర్గీకరణ చర్యలు చేపట్టారు. ఇటీవల ఏర్పడిన కొత్త రాష్ట్రం దాని పగ్గాలు స్వీకరించిన టిఆర్ఎస్ కూడా వర్గీకరణకు అసెంబ్లీలో తీర్మానం చేసింది.అనుకూలం అని చెబుతున్నది. ఈ సమస్య అన్నివర్గాల ప్రజల దృష్టిని ఆకర్షిస్తున్నది. అయితే టిఆర్ఎస్ ప్రభుత్వం మరింత కృషి చేయాల్సిన అవసరం ఉంది. తీర్మానం చేసి చేతులు దులుపుకోకుండా కేంద్ర ప్రభుత్వం చెంతకు అఖిల పక్షాన్ని తీసుకెళ్లాల్సిన అనివార్యత కనిపిస్తోంది. వర్గీకరణ ఒక సుదీర్ఘ ఉద్యమం.రాజకీయ నాయకుల హామీలు, పాలకుల ప్రకటనలు కొద్దిసేపు పక్కన పెట్టి 75 ఏళ్ల స్వతంత్ర భారతంలో అధికారికంగా నివేదించబడిన కొన్ని చారిత్రక నిజాలను తెలుసుకుందాం.



స్వాతంత్ర్యం వచ్చిన తొలి దశాబ్దంలోనే షెడ్యూల్డ్ కులాలు, తెగల రిజర్వేషన్లను సంఖ్యాపరంగా అధికంగా, రాజకీయంగా అవగాహన ఉన్న ఒకటి, రెండు కులాలు, తెగలు మాత్రమే ఆయా రాష్ట్రాల్లో అత్యధికంగా లబ్ధిపొందుతున్నాయనే వాస్తవాలు బయటికొచ్చాయి. అందుకే కేంద్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల జాబితా సవరణకు నాడు లోకూర్ కమిషన్ (1965)ను నియమించింది. ఆ కమిషన్ 1956-57, 1957-58 సంవత్సరాలకు, సంబంధించిన నివేదిక పరిశీలించిన మేర 1958-59 నివేదికలో తక్కువ వృద్ధి సాధించిన షెడ్యూల్డ్ కులాలు, తెగలకు ప్రాధాన్యం ఇవ్వాలని భావించారు. లోకూర్ కమిషన్ తన నివేదిక తయారు చేసే ముందు అనేకమంది ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలను కలిసింది. ఆ సందర్భంగా దళితుల్లో అందరికంటే ముందున్న కొన్ని కులాలను జాబితా నుండి తొలగించాలని ఆనాడే అభిప్రాయం వ్యక్తం అయింది. వారు ఆంధ్రాలో, మహారాష్ట్రలో, ఉత్తరప్రదేశ్, బీహార్, పంజాబ్, మధ్యప్రదేశ్‌ల్లో ఉన్నారు. కారణాలేమైనా నాడు ఆ తొలగింపులు జరగలేదు. పరిష్కరించబడని ఏ సమస్య అయినా నిరంతరం రగులుతూనే ఉంటుంది. పరిష్కారం వెతకాల్సిన అవసరం, సందర్భం ఇప్పుడు వచ్చింది. ఈ అసమానతలతోనే కాలం గడుస్తున్న క్రమంలో 1975లో మొట్టమొదటి సారి ఈ వర్గీకరణ పంజాబ్ రాష్ట్రంలో జరిగింది. అందుబాటులో ఉన్న ఎస్సీ రిజర్వేషన్లలో 50 శాతం వెనుకబడ్డ దళిత కులాలకు కేటాయించబడ్డాయి. 1986-87 సంవత్సర వార్షిక నివేదికలో 'అఖిల భారత స్థాయిలో రిజర్వ్ ఖాళీల భర్తీ, అసమానుల మధ్య పోటీలా తయారైంది. రాష్ట్రాలలో కూడా ఇదే పరిస్థితి ఉంది. అభివృద్ధి చెందిన వారితో పోటీపడి ఈ అవకాశాలు పొందడంలో వెనుకబడ్డ వారు అసంతృప్తితో ఉన్నారు అని స్పష్టంగా పేర్కొనడం జరిగింది. స్వాతంత్ర్యం వచ్చిన తొలి దశాబ్దంలోనే బయట పడ్డ ఈ అసమానతలు గుర్తించినా ఏ మార్పుని కోరుకోని పాలకుల నిర్లక్ష్యం వల్లే ఇప్పటికీ ఆ అసంతృప్తి దళిత కులాలు, గిరిజనుల్లో నెలకొని ఉంది. 1994లో హర్యానాలో ఎస్సీ రిజర్వేషన్లు బ్లాక్ ఏ అండ్ బిగా విభజన చేశారు. ఇవన్నీ కూడా సమస్య తీవ్రత తగ్గించడానికి ఆయా రాష్ట్రాలు తమ పరిధిలో తీసుకున్న నిర్ణయాలు. వాటితో కొంతమేర ఫలితాలు దక్కాయి. కానీ ఆ ఫలితాలు ఇంకా శాశ్వతం కాలేదు. దక్షిణ భారతదేశంలో కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ఈ వర్గీకరణ సమస్య ఉంది. తమిళనాడులో అరుంధతీయులకు మూడుశాతం ప్రత్యేకంగా రిజర్వేషన్లను ఇచ్చారు. అవి ఇప్పటికీ అమలవుతున్నాయి. దళిత ఉద్యమాలు సాగిన ప్రతి రాష్ట్రంలో ఈ అంశం చర్చకు వచ్చింది. ఉత్తరప్రదేశ్, బీహార్, మహారాష్ట్ర, పంజాబ్, హర్యానా, ఉత్తరాఖండ్ వంటి రాష్ట్రాల్లో ఈ అంశంవారు పైవారిని అందుకోలేక ఇంకా వెనుకబడిపోతున్నారు. 'బలవంతుడి దగ్గర పండ్ల తట్టు పెడితే మిగతా వారి సంగతేంటి' అని ప్రశ్నించింది సుప్రీంకోర్టు. అయినా ఇంకా ఈ విషయం పరిష్కారానికి నోచుకోలేదు. ఇన్నాళ్లూ ఎస్సీల వర్గీకరణ అధికారం రాష్ట్రాల పరిధిలోనిది కాదు అని దాటవేస్తూ వచ్చిన వారికి ఒక పరిష్కార మార్గంలా సుప్రీంకోర్టు ఆ అధికారం రాష్ట్రాలకు ఉంది అని స్పష్టం చేసింది. ఏ మార్పు చెందని సమాజం ఒక బండరాయి వంటిది. రాజకీయ పార్టీల్లో అందరి మద్దతు ఉన్నా వర్గీకరణ ఎందుకు కావడం లేదో, అది కోరుకునే సామాన్య ప్రజానీకానికి అర్థంకాదు. ఫలితం కోసం కళ్లుకాయలు కాసేలా చూసిన తర్వాత ఆకాంక్షల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన పాలక వర్గం నిర్లక్ష్య ధోరణే ప్రజలను చట్టసభల వైపు కాకుండా, కోర్టులవైపు చూసే దాకా చేసింది. కోట్ల రూపాయలు పెట్టి కొత్త పార్లమెంట్ భవనం కడుతున్నారు. కానీ పైసా ఖర్చు లేకుండా ఒక నూతన సమాజాన్ని దళిత గిరిజనుల్లో నిర్మించే వర్గీకరణను మాత్రం నిర్లక్ష్యం చేస్తున్నారు. ●

# మానవత్వానికి మాయని మచ్చ యాసిడ్‌దాడులు

ఐ.పి.రావు

గత రెండు దశాబ్దాలుగా భారతదేశంలో ఎక్కువగా మహిళలపై యాసిడ్ దాడులు పెరుగుతున్నాయి. పురుషాంకారానికి ప్రతీకగా యాసిడ్ దాడులు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ప్రేమ వ్యవహారాలు బెడిసి కొట్టడంతో తట్టుకోలేక అసహనంగా, అనాలోచితంగా మానవుడు మృగంగా మారి క్షణికావేశంలో ఉద్దేశ్యపూర్వకంగానే ఇటువంటి దాడులకు ఒడిగట్టడం మానవ స్వభావానికి మాయని మచ్చలా ఉండిపోతుంది. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో తాజా సమాచారం ప్రకారం 2016 నుంచి 2021 మధ్యకాలంలో దేశవ్యాప్తంగా 1686 యాసిడ్‌దాడులు జరిగినట్లు నివేదిక పేర్కొంది. అనగా ప్రతీ సంవత్సరం సగటున 250 నుంచి 300 యాసిడ్‌దాడులు జరుగుతున్నట్లు సమాచారం. గత సంవత్సరం 2021లో ప్రతీ నెలా సగటున 14 యాసిడ్‌దాడులు జరిగినట్టు నివేదిక పేర్కొంది. ఈ యాసిడ్‌దాడుల్లో ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్ మొదటి స్థానంలో ఉన్నాయి. 2019లో 83శాతం యాసిడ్‌దాడులు జరగగా 54 కేసులు నిర్ధారణ అయింది. 2020లో 86 శాతం యాసిడ్ దాడులు జరగగా, 72 కేసులు నిర్ధారణ జరిగింది. ఇక గత సంవత్సరం 2021లో 89శాతం యాసిడ్ దాడులు జరగగా, కేవలం 20కేసులు నిర్ధారణ అయింది. తన ప్రేమను అంగీకరించలేదు అనే ఒకే ఒక కారణంతో ఆ అమ్మాయి జీవితాన్ని, అందాన్ని చెరిపివేయాలనే ఒకే ఒక దుర్మార్గపు ఆలోచనతో ఈ యాసిడ్ దాడులకు పాల్పడుతున్నారు. 2013 సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం యాసిడ్ అన్ని దుకాణాల్లో అమ్మరాదు. కానీ ఇటీవల ఆన్‌లైన్ ద్వారా కూడా యాసిడ్ అందుబాటులోకి వచ్చింది అని తెలుస్తోంది. నిఘా పెంచాలి. ఇటీవల ఉత్తరప్రదేశ్‌లో ద్వారకకు చెందిన 17 ఏళ్ల అమ్మాయిపై జరిగిన యాసిడ్ దాడి తాజా ఉదాహరణ. 2005లో యాసిడ్ దాడికి గురై తిరిగి ప్రాణాలతో బయటపడిన లక్ష్మీ అగ్రవాల్ యాసిడ్ దాడుల బాధితుల హక్కుల కోసం పోరాడుతున్నది. ముఖ్యంగా గత కొన్ని సంవత్సరాలుగా యువత మీద సోషల్ మీడియా, పలు సైట్లు చెడు సంస్కృతి, అలవాట్లను, హింసా ప్రవృత్తిని పెంచే విధంగా ప్రోత్సహిస్తున్నాయి. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. పిల్లల పెంపకంలో తల్లిదండ్రులు ఎక్కువ సమయం కేటాయించాలి.వారుచూసే వెబ్‌సైట్లు, చేసే స్నేహాలపై దృష్టి సారించాలి. తల్లిదండ్రులు, టీచర్లు, స్నేహితులు వలే మంచి సలహాలు సూచనలు ఇవ్వాలి.ఈ రోజు కుటుంబ సభ్యులు ఒకేచోట ఉన్న సందర్భంలో కూడా ఎవరి సెల్ గోల్ వారిదే అన్నట్లుగా దూరం పెంచుకుంటున్న సంఘటనలు మనముందే



అనేకం. ఇటువంటి పరిస్థితులు చూస్తుంటే కుటుంబ సంబంధాలు, మానవసంబంధాలు కనుమరుగై, ఒంటరితనం పెరిగి అనేక మానసిక రుగ్మతలు పెరిగి,నానా సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి.ముఖ్యంగా దేశంలో దాదాపు 40శాతం మందిప్రజానీకం మానసిక అనారోగ్యంతో బాధపడుతున్నారుఅని నివేదికలు చెబుతున్నాయి.అసహనం, హింసాప్రవృత్తి రోజురోజుకు పెరిగిపోతుంది.మన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని, సమాజాన్ని, ప్రభుత్వ విధానాలు, నిత్యావసర వస్తువుల ధరలు,నిరుద్యోగం వంటి విషయాలు గూర్చి విశ్లేషణ చేసే యువత కరవు అవుతుంది. రకరకాల మత్తులకు యువత బానిసలు అవుతున్నారు. దాదాపు ప్రతీ ఒక్కరూ ఇరవైనాలుగు గంటలూ సెల్‌తో సహజీవనం చేస్తున్నారుఅంటే అతిశయోక్తికాదేమో.చివరికి కుటుంబ వ్యవస్థకు పునాది అయిన 'వివాహం' వంటి సామాజిక బాధ్యతకు కూడా దూరంగా ఉండాలని నేటి యువత కోరుకుంటున్నట్లు కొన్ని సర్వేలు చెబుతున్నాయి.భవిష్యత్తులో సమాజ పరిణామంఎటు? వ్యక్తుల సమూహమే సమాజం. అటువంటి వ్యక్తులు ఒక క్రమ పద్ధతిలో జీవనవిధానం కొనసాగితేనే సమాజంలో కొన్ని వికృత చేష్టలకు చెక్‌పెట్టగలం.అదేవిధంగా ఆస్తి తగాదాలు, వివాహేతర సంబంధాలు పెరుగుతున్న ప్రస్తుత తరుణంలో ప్రతీఒక్కరూ నైతిక, సామాజిక, మానవ విలువలతో ఆదర్శంగా జీవించాలి. మన ప్రవర్తన మీదనే సమాజం ఆధారపడి ఉంటుంది అని గ్రహించాలి.అప్పుడు మాత్రమే యాసిడ్ దాడులు, అఘాయిత్యాలు, హత్యలు,ఆత్మహత్యలు,ఆక్రమణలు వంటి వాటిని అరికట్టగలం. అదే సమయంలో పాలకుల పనితీరు, స్వభావం కూడా ప్రజలపై ప్రభావం చూపుతుంది అనే విషయం నేటిపాలకులు ప్రభుత్వాలు గ్రహించాలి.చట్టాలు చేయడమే కాకుండా,వాటిని సక్రమంగా అమలు చేయడంలో చిత్తశుద్ధి చూపాలి. రేప్ చేసిన వారు, యాసిడ్‌దాడులు చేసిన వారు, హత్యలు, మానభంగాలు చేసినవారు, అవినీతిపరులు బయట ప్రపంచంలో మామూలుగా తిరుగుతున్నవైనం మనం ప్రత్యక్షంగా చూస్తూనే ఉన్నాం. నేరారోపణ ఎదుర్కొంటున్నవారు జైలు నుండి బయటకు వస్తుంటే, భారీఎత్తున పూలదండలు,బాణాసంచా కాల్చి ఆహ్వానం పలుకుతూ ఉండుటదేనికి సంకేతం?పౌరసమాజమా ఆలోచనచేయాలి. సరైన శిక్షలు ఖరారు చేసి, వేగంగా అమలు చేస్తేనే సమాజాన్ని గాడిలో పెట్టేందుకు వీలుకలుగుతుంది. లేకపోతే నేరప్రవృత్తికి మనదేశం చిరునామాగా మారే అవకాశంఉంది.ధర్మానికి,న్యాయానికి, మానవ విలువలకు, నైతికప్రవర్తనకు మారుపేరుగా చెప్పుకునే మన దేశంలో, అసభ్యకరమైన ప్రవర్తనకు,హింసకు, అవినీతికి, ఆక్రమణలకు నేడు కేరాఫ్ అడ్రస్‌గా మారుతున్న ప్రస్తుత తరుణంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వాలు,పాలకులు, స్వచ్ఛంద సంస్థలు,న్యాయ,రక్షణ సంస్థలు తమ సమయాన్ని బాధ్యతలను అంకితభావంతో పారదర్శకంగా అందించుట ద్వారానే ఉత్తమ భారతసమాజాన్ని నిర్మించగలం.●

# బ్యాంకుల పనితీరు మెరుగుపడాలి!

డా.యం. సురేష్‌బాబు

సామాన్య ప్రజలకు రూపాయి రుణం ఇవ్వడానికి సవాలక్ష షరతులు విధించిన ప్రభుత్వ బ్యాంకులు, పేద రైతులు తీసుకున్న రుణానికి న్యాయంగా ఇవ్వాల్సిన రెండు శాతం ఇంట్రెస్ట్ సబ్వెన్షన్ అలాగే సంవత్సరంలో కట్టిన వారికి ఒక్కశాతం ప్రాంప్ట్‌రి పేమెంట్ ఇన్సెంటివ్ ఇవ్వని బ్యాంకులు ఏకంగా కార్పొరేట్ సంస్థలకు, బడా పారిశ్రామికవేత్తలకు 11.17 లక్షల కోట్ల రుణాలు రద్దుచేయడం చూస్తుంటే ప్రభుత్వాలు ఎవరి సంక్షేమం కోసం పనిచేస్తున్నాయో తెలియందికాదు.సాధారణ ప్రజలుబ్యాంకు రుణాలను సకాలంలో కట్టకపోతే నోటీసులు, వేలం,జప్తు, జరిమానాలతో తెగ హడావిడి చేస్తాయి. వారిని బ్లాక్ లిస్టులో పెట్టి మిగతా బ్యాంకులు, ప్రైవేట్‌వ్యక్తులు అప్పులు పుట్టకుండా చేస్తారు. కానీ లక్షల కోట్లు ఎగవేసినవారికి మాత్రం ఎటువంటి దండన లేదు. సరికదా వారి అప్పులు ఏకంగా రద్దు చేసి రుణగ్రహీతల జాబితా నుంచి తొలగిస్తుండడాన్ని ఏమనాలి? తాజాగా కేంద్ర ఆర్థిక శాఖ రుణ ఎగవేతదారులకు సంబంధించిన రూ.11.17 లక్షల కోట్ల రుణాలను రద్దు చేసినట్టు ప్రకటించడం విస్మయం గొలుపుతోంది. ఆదాయం విషయంలో ముందుండే మోడీ సర్కార్ ఇటువంటి నిర్ణయం తీసుకోవడం ఏమిటన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. ప్రభుత్వరంగ బ్యాంకులు రూ.8,16,421 కోట్లు, కమర్షియల్ బ్యాంకులు 11,17,883 కోట్లు గత ఆరేళ్లలో రద్దుచేశాయి. ఇది 2021-22 ఆర్థిక సంవత్సరంలోపు కేంద్రం వద్ద ఉన్న సమాచారం. గడిచిన ఆరేళ్లలో దేశంలో బ్యాంకులు రూ.11.17 లక్షల కోట్లరుణాలు రద్దు చేశాయని పార్లమెంట్‌లో కేంద్రం వెల్లడించింది. అలాగే రూ.25 లక్షలకుపైగా రుణాల్ని రద్దు చేసిన రుణగ్రహీతల వివరాల్ని కూడా కేంద్రం వెల్లడించింది. కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి భగవత్ కారద్ ఈ విషయంపై లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ఆర్‌బిఐ నిబంధనల ప్రకారం నిరర్థక ఆస్తులు రద్దు చేయడం వంటి చర్యల ద్వారా రుణాల్ని రద్దు చేసినట్లు మంత్రి తెలిపారు. 2017 జూన్ 30నాటికి పాతిక లక్షలకుపైగా రుణాలు రద్దు అయిన వాళ్లు 8,045 మంది ఉండగా జూన్ 30,2022 నాటికి 12,439 మంది ఉన్నారు. ప్రైవేట్ బ్యాంకుల్లో జూన్ 30,2017 నాటికి రూ.25 లక్షల రుణాలు రద్దు చేసిన వారి సంఖ్య 1,616 మంది ఉండగా జూన్30,2022 నాటికి 2,447 మంది ఉన్నారు.బ్యాంకు మోసాలకు సంబంధించిన 515 మందిపై ఈడీ కేసులు నమోదు చేసింది. ఈ యేడాది డిసెంబర్ నాటికీ





ఈడీ జప్తు చేసిన ఆస్తుల విలువ రూ. 44,992 కోట్లుగాఉంది. దైనందిన జీవితంలో ఉదయం నుంచిరాత్రి వరకూ కొనుగోలు చేసే ప్రతీ వస్తువు నుంచి జిఎస్టీ వసూలు చేస్తున్నారు. పేద, ధనిక అన్న భేదం లేకుండా అవకాశం ఉన్నచోట ఆదాయాన్ని లాగేస్తున్నారు. అయితే ఇలా అధిక మొత్తంలో వస్తున్న ఆదాయం రుణ ఎగవేతదారులకు ఇస్తున్నారన్న ప్రశ్న ఇప్పుడు దేశవ్యాప్తంగా ఎదురవుతోంది. సాధారణ ప్రజలకు బ్యాంకు సకాలంలో రుణాలు కట్టనప్పుడు బ్యాంకర్లు తెగ హడావుడి చేస్తారు. సామాన్యుల విషయంలో సవాలక్ష భయాలు పెట్టే బ్యాంకర్లు బడాబాబుల విషయంలో ఎందుకు చూపడం లేదన్న ప్రశ్నకు సమాధానం లేకుండాపోతుంది. రుణాలను రద్దు చేయడం ద్వారా, బ్యాంకు తన పుస్తకాలపై నిరర్థక ఆస్తుల స్థాయిని తగ్గించవచ్చు. అదనపు ప్రయోజనం ఏమిటంటే అలా రద్దు చేయబడిన మొత్తం బ్యాంకు పన్ను బాధ్యతను తగ్గిస్తుంది. రుణగ్రహీత రుణం తిరిగి చెల్లించడంలో డిఫాల్ట్ అయిన తర్వాత రికవరీకి చాలా తక్కువ అవకాశం ఉన్న తర్వాత బ్యాంకు రుణాన్ని రద్దు చేస్తుంది. రుణదాత డిఫాల్ట్ చేసిన రుణాన్ని లేదా ఎన్పిఏ ఆస్తులవైపు నుంచి తరలించి, ఆ మొత్తాన్ని నష్టంగానివేదిస్తారు. రైట్-ఆఫ్ తర్వాత బ్యాంకులువివిధ ఎంపికలను ఉపయోగించి రుణాన్ని తిరిగిపొందేందుకు తమప్రయత్నాలను కొనసాగించాలి.వారుకూడా బందోబస్తు ఏర్పాటుచేయాలి. లాభంనుండి రాసినమొత్తం తగ్గించబడుతున్నందున పన్నుబాధ్యత కూడా తగ్గుతుంది. ఏదిఏమైనప్పటికీ రైట్-ఆఫ్ లోన్‌ల నుండి రికవరీ అవకాశాలు చాలాతక్కువగా ఉంటుంది. ఆర్‌టిఐ ప్రత్యుత్తరం చూపినట్లుగా ఈ డిఫాల్టర్లకు బ్యాంకులు రుణాలు ఇచ్చిన ఆస్తులు లేదా తాకట్టు గురించి ప్రశ్నలు లేవనెత్తుతుంది. అయితే ప్రభుత్వం తప్పు బ్యాంకర్లపైకి నెడుతున్నది. ఈపరిస్థితికి బ్యాంకర్ల ఉదాసీనతే దీనికి కారణం అనిచెబుతున్నారు.ఎవరో అప్పులుచేయడమేమిటి? వారు అప్పుకట్టపోతే రద్దు చేయడం ఏమిటి? ప్రజల నుంచి పన్నుల రూపంలో వస్తున్న ఆదాయం మాటేమిటి అన్న ప్రశ్నలకు తిరుగుడు సమాధానాలు చెబుతున్నారు.ఆదాయం విషయంలో మొండిగా వ్యవహరించే మోడీ సర్కారు అప్పులు ఇచ్చే విషయంలో మాత్రం శ్రద్ధ కనబరచకపోవడం ఏమిటని రాజకీయ విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికే ఆర్థిక తిరోగమన దిశలో దేశం ఉన్న దృష్ట్యా ఎంతో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం మొండి బకాయిలను, కేటాయింపులు జరిపిన నిరర్థక రుణాలను నాలుగేళ్ల తర్వాత బ్యాంకు వాటి ఖాతాపుస్తకాల్లో నుంచి రైటాఫ్‌చేస్తాయని రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధా నంగా ఆర్థిక మంత్రి చెప్పారు. రుణాలు రైటాఫ్ జరిగినా, సంబంధిత రుణగ్రస్తులు రుణాలు చెల్లించాల్సిందేనని, రికవరీ ప్రక్రియను బ్యాంకులు కొనసాగిస్తాయని వివరించారు. ●

# రెండు షెడ్‌లను ప్రత్యేకంగా ఏర్పాటు చేయండి

**: కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**

**విజయవాడ కార్పొరేషన్,డిసెంబరు 26,ప్రభాతవార్త** ఎక్సెల్ ప్లాంట్‌కు ప్రతి నిత్యం వచ్చే కొబ్బరి బోండాలు,చెట్ల కొమ్మలను క్రష్ చేసి ప్రాసెస్ చేయడానికి ప్రత్యేకంగా రెండు షెడ్‌లను



ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. నగర పర్యటనలో భాగంగా సోమవారం ఆయన ఎక్సెల్ ప్లాంట్,ఐకానిక్ పార్క్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. స్మశాన వాటికల వైపు గేటు వరకు రోడ్డును వేయడాలని ఆదేశించారు. ఐకానిక్ పార్కు పనులను పరిశీలించిన ఆయన ప్రహరీ గోడ,పార్కు ఆవరణలో చేపట్టిన ప్లాంటేషన్ పనులను త్వరగా పూర్తిచేయాలని పేర్కొన్నారు. పర్యటనలో అదనపు కమీషనర్ (ప్రాజెక్ట్స్)కెవి సత్యవతి,ఎఇలు సత్యన్నారాయణ,ఏఎస్ఎన్ ప్రసాద్,శానిటరీ ఇనస్పెక్టర్లు,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్పందనలో 58 అర్జీల స్వీకరణ

**విజయవాడ క్రైం,డిసెంబరు 26,ప్రభాతవార్త**



సోమవారం సిటీ కమీషనర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో సిపి క్రాంతి రాణా టాటా ప్రజల నుండి 58 ఫిర్యాదులను అందుకున్నారు. నడవలేని వికలాంగులు,వృద్ధుల వద్దకు ఆయనే స్వయంగా వెళ్ళి,వారి సమస్యలను తెలుసుకొని జూం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారును వెంటనే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సోమవారం వచ్చిన ఫిర్యాదుల్లో నగదు లావాదేవీలు-14,భార్యాభర్తలు, కుటుంబ కలహాలకు సంబంధించి-5,సివిల్ వివాదాలకు సంబంధించి-8,వివిధ మోసాలకు సంబంధించి-7,కేసుల దర్యాప్తు త్వరగా పూర్తి చేయాలని-2,ఇంటి అద్దెకు సంబంధించి-3,ఇతర చిన్న చిన్న వివాదాలు,సమస్యలు,సంఘటనలకు సంబంధించి-19లను స్వీకరించారు.

# అజ్మీర్ యాత్ర.. మక్కా యాత్రతో సమానం..

**ఎఎబిఎస్‌టిఎ దర్బార్ నిజాంబ వెల్లడి**

**వేమూరు, డిసెంబరు 26, ప్రభాత"వార్త" :**
రాజస్థాన్ రాష్ట్రంలోని అజ్మీర్ షరీఫ్‌లో వేంచేసివున్న హజరత్ సూఫీ ఖ్వాజా గరీబ్ నవాజ్ (ర.అ) పవిత్ర దర్గాను వేమూరు మండలం జంపని ఎఎబిఎస్‌టిఎ దర్బార్ నుండి దర్బార్ నిర్వాహకులు సూఫీ బాబా హజరత్ అతావుల్లా షరీఫ్ షాతాజ్



ఖాదరీ నఖీబుల్ ఔలియా (ర.అ) దివ్య ఆశీస్సులతో అతామొహమ్మద్ నిజాముద్దీన్ నిజామిషా తాజ్ ఖాదరీ వారు వేలాది మంది బాబా వారి భక్తులతో అజ్మీర్ షరీఫ్ దర్గాను సందర్శించి చాదర్, గంధం, గులాబి పూలను అత్తర్ సమర్పించి ఖాదింల ద్వారా ప్రత్యేక దువా (వేడుకోలు) జరిపారు. ఈ సందర్భంగా హజరత్ ఖ్వాజా బాబా దర్గావద్ద బాబా వారి భక్తులకు పెద్ద ఎత్తున లంగర్ షరీఫ్ నిర్వహించారు. నిజాంబ వెంట వెళ్లిన బాబా వారి భక్తులు కులమతాలకతీతంగా తమ మొక్కులను సమర్పించుకొని ప్రత్యేక ఖాదింల ద్వారా బాబా వారి ఆశీస్సులు పొందారు.

# ప్రభుత్వ నిర్ణయంపై హర్షం ప్రకటించిన ఐపిఎం ఉద్యోగుల సంఘం

**విజయవాడ డిసెంబర్ 26 ప్రభాత'వార్త' :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఐపిఎం డిపార్ట్‌మెంట్‌లో అనుభవజ్ఞులైన నూతలపాటి పూర్ణచంద్రరావును, సోమవారం జీవో ఆర్‌టి నెం.974 ది.26-12-2022న ప్రత్యేక ఉత్తర్వుల ద్వారా పూర్తిస్థాయి డైరెక్టర్‌గా నియమించడం ఆనందదాయకంగా ఉందని, అనేక సమస్యలతో మసక బారుతున్న డిపార్ట్‌మెంట్‌ను గాడిలో



పెట్టడం సాహసమైన చర్యేనని , ఉద్యోగుల సంక్షేమం ఇతరత్రాలతో డిపార్ట్‌మెంట్‌కు పూర్వవైభవం తీసుకొస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. గత 45రోజులు డైరెక్టర్‌గా కొనసాగి ఎంతోకాలంగా హెడ్ ఆఫీసులో సూపరింటెండెంట్‌ల పదోన్నతులకోసం ఎదురుచూస్తున్న ఉద్యోగులకు సీనియర్ అసిస్టెంట్‌ల సీనియర్ లిస్ట్ ప్రకటించారు. లేబరేటరీల్లో విధులు నిర్వహిస్తున్న టెక్నికల్, జూనియర్ అనలిస్ట్‌ల సీనియారిటీ లిస్ట్ ప్రకటించడమే గాక 15 కోట్లతో ఎఫ్ఎస్ఎస్ఏఐ న్యూఢిల్లీ వారితో ఒప్పందం కుదిర్చి విశాఖపట్నంలో స్టేట్ ఫుడ్ లేబరేటరీకి శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి ఎంటి కృష్ణబాబు ఐఏఎస్‌కు, కమీషనర్ జె.నివాస్ ఐఏఎస్‌కు ఏపి ఐపిఎం ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు, అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ మొకమాటం శ్రీనివాసరావు, తదితరులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నూతన డైరెక్టర్ నూతలపాటి పూర్ణచంద్రరావు అభినందించారు.

# అమరావతి వార్త





# జిఎంసీ స్పందనలో 40ఫిర్యాదులు

**గుంటూరు నగరపాలక సంస్థ, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** సచివాలయాల సమన్వయంతో పనిచేయాలని,ప్రజలకు వార్డు సచివాలయాల్లో అందే సేవలపై పూర్తి అవగాహన కల్గించాలని నగర కమీషనర్ కీర్తి చేకూరి సచివాలయ కార్యదర్శులకు స్పష్టంచేశారు.సోమవారం కమీషనర్ చాంబర్‌లో స్పందన,సచివాలయ కార్యదర్శులతో జూమ్ ద్వారా ప్రత్యేక సమావేశం నిర్వహించారు.తొలుత సచివాలయ కార్యదర్శులతో మాట్లాడుతూ సచివాలయం పరిధిలో ప్రజల స్థానిక సమస్యల పరిష్కారా నికి ప్రత్యేకశ్రద్ధ చూపాలని,ప్రతి సేవకు అందే అర్జీలు నిర్ధేశిత గడువులోగా పరిష్కరించాలన్నారు.కార్యదర్శులుం దరూ సచివాలయాల సచివాలయం పరిధిలో హోమ్,క్లస్టర్ కంపోస్టు తయారిపై ప్రత్యేక శ్రద్ధ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందేలా ఆయా కార్యదర్శులు చూపాలన్నారు.ప్రతిరోజు మధ్యాహ్నం 3నుంచి 5గంటల వరకు స్పందన



నిర్వహించాలన్నారు.సోమవారం నిర్వహించిన స్పందనలో 40ఫిర్యాదులు అందాయని వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం11, ఇంజనీరింగ్ విభాగం 10,ప్రజారోగ్య విభాగం 5,రెవన్యూ విభాగం 8,ఉపాసెల్ 3, పరిపాలన విభాగం1, అకౌంట్స్ విభాగం 2,ఫిర్యాదులు అందాయని, వాటిని నిర్ధేశిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు .కార్యక్రమంలో అదనపు కమీషనర్ పి.రోజా,డిప్యూటీ కమీషనర్ బి.శ్రీనివాసరావు,సిటి ప్లానర్ మూర్తి,సీఎంఓహెచ్ డాక్టర్ విజయలక్ష్మి,ఎంహెచ్ఓ డాక్టర్ భానుప్రకాష్,మేనేజర్ శివన్నారాయణ, ఏసిపిలు,ఆర్ఓలు,ఈఈలు, ఎస్.ఎస్ ,సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

# నవరస భరితంగా ఓం నమో వెంకటేశాయ ప్రత్యేకాంశం

**గుంటూరు కల్చరల్, డిసెంబర్ 26, ప్రభాతవార్త :**
స్థానిక శ్రీవేంకటేశ్వర విజ్ఞానమందిరంలో నృత్య కళాభారతి వ్యవస్థాపకులు నాట్యాచార్య,ప్రతిభామూర్తి,నాట్యవిజ్ఞాన్, కళాసారధి,నాట్యవిశారద ఎన్.బాలు నాట్యాచారిణి నవ్యబాలు ఆధ్వర్యంలో 24వ వార్షికోత్సవాలు 85మంది కళాకారులతో ఘనంగా కూచిపూడి నృత్య ప్రదర్శన కనుల పండువగా జరిగింది.ఓం శ్రీనమో వెంకటేశాయ తిరుమల విశేష ఘట్టాలతో నిర్వహించిన నృత్యప్రదర్శన ప్రత్యేకాకర్షణగా నిలిచి విశేషంగా పాల్గొన్న కళాకారులను ,ప్రేక్షకులను ఆనంద పరవసులను చేసింది.నృత్యాంశాలలో గం గం గం గణపతి,వినాయక కౌతం,ముద్దుగారే యశోద,గరుడ గమన,గణనాయక,గోవర్ధన గిరి,కాళింగనర్తన తదితర అంశాలను వారి శిష్యబృందంతో నిర్వహించారు.తొలుత కార్యక్రమాలను సాయిప్రియ టెస్ట్ ట్యూబ్ బేబి సెంటర్ డాక్టర్ కె.నళిని,డైరెక్టర్ విస్‌డమ్ చిల్డ్రన్స్ అకాడమీ డి.మీనాజ్యోతి ప్రకాశంన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమంలో శ్రీ సాయి మంజీరా కూచిపూడి ఆర్ట్స్ అకాడమీ కాజా వెంకట సుబ్రహ్మన్యం సభాధ్యత వహించారు.ముఖ్యఅతిధులుగా శుభ గృహ గ్రూప్స్ ఆఫ్ కంపెనీస్ ఎండి నంబూరు వసంతకుమారి,విశిష్ట అతిధిగా



వివిఐటి,ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్,గౌరవాతిధిగా వెంకటేశ్వ స్వామి దేవాలయం పాలకమండలి అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య,ఆత్మీయ అతిధిగా హిందూ కళాశాల తెలుగు విభాగాధిపతి డాక్టర్ ఎల్లాప్రగడ మల్లికార్జునరావు తదితరులు పాల్గొని కళాకారులను అనేకమంది కళాకారులతో నిర్వహించిన ఓంనమో వెంకటేశాయ అనే ప్రత్యేకాంశం అత్యద్భుతంగా ఉందన్నారు.సంస్థ వారు అతిధులను సత్కరించి గౌరవించారు.

# దళితుల పట్ల వైకాపా ప్రభుత్వం వివక్ష

**--దళితుల కార్పొరేషన్‌లో నిధులు శూన్యం--భాజపా ఎస్సీ మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి తుండియా**

**గుంటూరు అర్బన్, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** దళితుల పట్ల వైసీపీ ప్రభుత్వం వివక్ష చూపి,దళితుల కార్పొరేషన్లలో నిధులు లేకుండా చేసిందని భాజపా ఎస్సీ మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి,గుజరాత్ ఎమ్మెల్యే శంభునాద్ తుండియా విమర్శించారు.సోమవారం భాజపా ఎస్సీ మోర్చా ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్‌లో రద్దయిన 26పథకాలు వెంటనే అమలు చేయాలని గుంటూరు కలెక్టర్ కార్యాలయం ఎదుట 48గంటల పాటు నిరసన దీక్ష చేపట్టారు.నిరసన దీక్షకు ముఖ్యఅతిధులుగా



బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి,బిజేపి జాతీయ కార్యవర్గ సభ్యులు కన్నా లక్ష్మీనారాయణ హాజరయ్యారు.ఈ సందర్భంగా తూండియా మాట్లాడుతూ ఆం ధ్రాలో దళితులను హత్యచేసిన వారికి వైసీపీ ప్రభుత్వం మద్దతు ఇవ్వడం దారుణమని ఆగ్రహం వ్యక్తంచేశారు.రాజధాని దళిత రైతుల భూములు లాక్కుని,దోచుకొని వారికి అన్యాయం చేశారని ఆరోపించారు.ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ,ఎస్టీ,మైనార్టీలకు న్యాయం చేసేవరకు భారతీయ జనతాపార్టీ పోరాటం చేస్తుందని స్పష్టంచేశారు.బిజేపి జాతీయ కార్యవర్గ సభ్యులు కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం ఇచ్చే సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లించే హక్కు ఏపి ప్రభుత్వానికి ఎవరిచ్చారని ఎద్దేవ చేశారు.నవరత్నాల పేరుతో సబ్‌ప్లాన్ నిధులు పంచుతూ ఓట్లు అడిగే హక్కు సిఎం జగన్‌రెడ్డికి లేదని ఘాటుగా విమర్శించారు.కార్యక్రమంలో బిజేపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గుడిసె దేవానంద్,బిజేపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్సీ మోర్చా ఇన్‌చార్జ్ బిట్ర శివన్నారాయణ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేటుకూరి సూర్యనారాయణ రాజు,తాళ్ళ వెంకటేష్ యాదవ్,బిజేపి జిల్లా అధ్యక్షులు పాటిబండ్ల రామకృష్ణ,మీసాల ప్రేమ్‌కుమార్,భగవాన్‌దాస్ తదితరులు పాల్గొన్నారు.

# సాహిత్య తత్వవేత్త డాక్టర్ పాపినేని శివశంకర్

**--మాజీమంత్రి, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్**

**గుంటూరు కల్చరల్, డిసెంబర్ 26, ప్రభాతవార్త :**
సమాజ మార్పుకు సాహిత్యం ఒక పనిముట్టుగా పనిచేయాలని తన సాహిత్య రచనల ద్వారా కేంద్ర సాహిత్య అకాడమీ గుర్తింపు పొందిన డాక్టర్ పాపినేని శివశంకర్ సాహిత్య తత్వవేత్తగా రాణిస్తున్నారని రాష్ట్ర మాజీమంత్రి,శాసనమండలి సభ్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్ పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఆర్‌విఆర్ విద్య కళాశాల సమావేశ మందిరంలో ప్రసిద్దసాహిత్యవేత్త డాక్టర్ పాపినేని శివశంకర్ రచించిన కవితా సంపుటి "లోయలు-శిఖరాలు", కథా సంపుటి సరళరేఖలు పుస్తకాలను





మాణిక్యవరప్రసాద్ ముఖ్యఅతిధిగా పాల్గొని అవిష్కరించారు.సభకు సాహిత్య పరిశోధకులు మోదుగుల రవికృష్ణ అధ్యక్షత వహించగా ప్రముఖ కవి,కథకుడు ఎం.వి.రామిరెడ్డి లోయలు శిఖరాలు పుస్తకాన్ని పరిచయం చేస్తూ శివశంకర్ కవికి సమాజమే వస్తువు అయితే పాఠకులను రంజింప చేస్తూ జాగృతం చేసేలా రచనలు చేస్తున్న విశిష్ట కవి శివశంకర్ అని కొనియాడారు.సహజంగానే రైతుబిడ్డ అయిన పాపినేని తనకు ఇష్టమైన ముగ్గురు వ్యక్తుల పేర్లు చెప్పమంటే ఆ ముగ్గురు రైతులే అని వల్లేవేస్తుంటాడన్నారు.సౌమ్యుడిగా ఉండే శివశంకర్ రచనల్లో ఆర్ధ్రత,ఆవేదన,అగ్ని శిఖలు ప్రజ్వరిల్లుతాయన్నారు.సరళరేఖలు కథా సంపుటిని ప్రముఖ రచయిత్రి ఉమా నూతక్కి విశ్లేషిస్తూ అమరావతి ప్రాంత రైతుల దుస్థితిని రాజకీయాలకతీతంగా కథల ద్వారా తెలియచెప్పారని కొనియాడారు.కష్టజీవుల కన్నీటిని,చెమట స్పర్శను,గ్రామీణ వాతావరణాన్ని సరళరేఖల కథలు గొప్పగా చాటి చెప్పాయని తెలియజేశారు.రచయిత డాక్టర్ పాపినేని శివశంకర్ ప్రసంగిస్తూ తన గురువు తుమ్మల సీతారామ్మూర్తి ద్వారా ప్రాచీన సాహిత్యాన్ని అధ్యయనం చేస్తూ వ్యక్తిగా మానవీయ విలువలతో సాహితయ సేద్యాన్ని చేసే అవకాశం దక్కటం అదృష్టంగా భావిస్తున్నానని తెలియజేశారు.కార్యక్రమంలో ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు,అరసం జాతీయ ప్రధాన కార్యదర్శి పెనుగొండ లక్ష్మీనారాయణ,జనచైతన్య వేదిక అధ్యక్షులు వి.లక్ష్మణరెడ్డి,అమరావతి సాహితీమిత్రులు అధ్యక్షులు రావి రంగారావు,బండ్ల మాధవరావు,డాక్టర్ కోగంటి విజయ్,కళాశాల కరస్పాండెంట్ గద్దె మంగయ్య,రచయితల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని,పలువురు సాహితీవేత్తలు,సాహిత్య అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# దేవుని స్వరాన్ని వెంబడించుటయే ధన్యత

**--గుంటూరు సెంట్రల్ సినడ్ బిషప్ ఎస్.జోహాన్ బాబురావు**

**గుంటూరు, డిసెంబర్ 26, ప్రభాతవార్త :**
దేవుని స్వరాన్ని వెంబడించుటయే విశ్వాసులకు ధన్యత అని గుంటూరు సెంట్రల్ సినడ్ బిషప్,పా ్యరిష్ పాస్టర్,రైట్ రెవ.ఎస్ జోహాన్ బాబురావు అన్నారు.నార్త్ ప్యారిష్ చర్చిలో ఆరాధన క్రిస్మస్ పండుగ వాక్యోపదేశం సందర్భంగా బాబురావు క్రిస్మస్ సందేశాన్ని అందించారు.దేవుని స్వరమును వెంబడించడం ద్వారా



సత్యమార్గమును చేరుకుంటారని పేర్కొన్నారు.సాతాను స్వరమును వినటము ద్వారా దాన్ని ఆచరిస్తే సర ్వపతనానికి కారణభూతాలుగా మారతాయన్నారు.సంఘ స్వరములు వినడం ద్వారా సంఘాభివృద్ధి జరిగి నూతన జీవితాలు ఫలవంతం కావడానికి అవకాశాలు ఏర్పడతాయన్నారు.ఆంధ్ర సౌవార్తిక లూథరన్ సంఘం పరిశుద్ధ మత్తయి ఉత్తర గురుమండలం సభ్యులందరూ ఐక్యంతో సంఘాభివృద్ధికి తోడ్పాటు అందించాలని,సాతాను శక్తులను ఎదిరించుకోవాలని ఆయన సూచించారు.ఏసుక్రీస్తు మానవుని రూపంలో ఈ లోకంలో జన్మించాడని,ప్రతి విశ్వాసి కూడా ఇతరుల పట్ల ప్రేమ కరుణ దయ చూపించి దేవుని ప్రేమకు మార్గదర్శకంగా నిలవాలన్నారు.ఆరాధనలో అదనపు పాస్టర్లు ఎం రత్నపాల్,ఎం శామ్యూల్ జాన్,ఎన్ఎస్ సుధీర్,రెవ.ఫాదర్ పురుషోత్తం,సహభాగస్వాములుగా నిలిచి యావత్తు ప్రార్ధనా క్రమాన్ని నడిపించారు.సిటిలోనే వివిధ ప్రాంతాల నుండి లూథరన్ సంఘ సభ్యులు,విశ్వాసులు పెద్దఎత్తున క్రిస్మస్ ఆరాధనలో పాల్గొన్నారు.



# సమయ సందర్భాలతోనే కాపులు ముందుకు సాగాలి

**- వంగవీటి మోహనరంగాను స్ఫూర్తిగా తీసుకోవాలి- వంగవీటి మోహనరంగా కొందరివాడు కాదు అందరివాడు- ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య**

**పొన్నూరు, డిసెంబర్ 26,ప్రభాతవార్త:** చేయి చేయి కలుపు....చేయి జారదు గెలుపు అనే నినాదంతో ముందుకు సాగాలని కాపుల ఆరాధ్యదైవం స్వర్గీయ వంగవీటి మోహనరంగా పిలుపు నిచ్చారని, ఆ పిలుపుతో కాపులంతా ఐకమత్యంతో ముందుకు సాగాలని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య పిలుపునిచ్చారు. పట్టణంలోని తెగపాలెం రామమందిరం వద్ద సోమవారం వంగవీటి మోహన రంగా కాంస్య విగ్రహావిష్కరణ కాపు సంఘీయుల ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య మాట్లాడుతూ వంగవీటి మోహన రంగా జీవిత చరిత్రను ప్రతి కాపు తెలుసుకొని ఆయన స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడ్డ ఏకైక నాయకుడు వంగవీటి మోహన రంగా అని కొనియాడారు. పొన్నూరు నియోజకవర్గంలో గత పాలకులు కాపులను ఓటు బ్యాంకుగా వాడుకొన్నారే తప్ప ఈ సామాజిక వర్గానికి చేసిందేమీ లేదన్నారు. కాపులకు అధికారం రావాలంటే సంయమనం పాటించి, సమయ సందర్భాలను బట్టి ఉద్యమించాల్సి ఉందన్నారు. కాపులకు సంబంధించిన కొన్ని గ్రామాలు నేటికీ అభివృద్ధి చెందకపోవడం, గత పాలకులు వాటిపై దృష్టిపెట్టకపోవడం బాధాకరమన్నారు. కాపులకు కళ్యాణ మండపం, కమ్యూనిటీహాలు నిర్మాణాలకు త్వరలో శంఖుస్థాపన చేస్తామని, అప్పుడు ఈ రోజు సభకు వచ్చిన కాపు నాయకులందరికీ వర్తమానం పంపుతామని ఎమ్మెల్యే కిలారి హామీ ఇచ్చారు. అదేవిధంగా వంగవీటి మోహనరంగా పేరును ఒక జిల్లాకు పెట్టే విధంగా ముఖ్యమంత్రితో కూడా మాట్లాడుదామని ఇతర నాయకులకు చెప్పారు. సభకు అధ్యక్షత వహించిన ఆకుల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా ప్రయత్నం చేసినా వంగవీటి మోహనరంగా విగ్రహాన్ని ఏర్పాటు చేయలేకపోయామని, ఎమ్మెల్యే కిలారి చొరవతో కాపుల ఎన్నో కల నెరవేరిందన్నారు. రాధా రంగా మిత్ర మండలి రాష్ట్ర అధ్యక్షుడు వంగవీటి నరేంద్ర మాట్లాడుతూ కుల, మతాలకు అతీతంగా సేవ చేసిన నాయకుడు వంగవీటి మోహనరంగా అని చెప్పారు. పేద ప్రజలకు ఇళ్ళ స్థలాలు ఇచ్చేందుకు ఆమరణ నిరాహారదీక్షకు పూనుకొన్నాడని, రంగా ఎదుగుదలను చూసి ఓర్వలేని అప్పటి ఓ సామాజిక వర్గానికి చెందిన పాలకులు రంగాను హతమార్చారన్నారు. కమిట్‌మెంట్‌తో పనిచేసిన ఏకైక నాయకుడు వంగవీటి మోహనరంగా అని, రంగాలాంటి నాయకుడు గతంలో లేడని, రాబోయే రోజుల్లో పుట్టబోడన్నారు. కాపులంతా ఐకమత్యంతో ముందుకు సాగితే రంగా ఆశయాలను నెరవేర్చవచ్చన్నారు. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అధికారం, డబ్బు లేకపోవడం వల్లే వంగవీటి మోహన రంగా విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడానికి మూడు దశాబ్దాలు పట్టిందన్నారు. అధికారం ఉండబట్టే గత పాలకులు అడుక్కో విగ్రహం లెక్క పెట్టారన్నారు. కాపుల్లో ఇప్పుడిప్పుడే చైతన్యం వస్తుందని, ఈ చైతన్యం అధికారం వచ్చే దాక ఉండేవిధంగా ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలన్నారు. కాపునాయకుడు తాడివాక రమేష్‌నాయుడు మాట్లాడుతూ వంగవీటి మోహన రంగా పేరు మీద రాష్ట్రంలో ఏదో ఒక జిల్లాకు ఆయన పేరు వచ్చే విధంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్ నెలలో 10లక్షల మందితో పెద్ద ఎత్తున ఉద్యమించబోతున్నట్లు చెప్పారు. సభలో చందు సాంబశివరావు, ఆమంచి స్వాములు, ఉగ్గిరాల సీతారామయ్య, దేగల ప్రభాకరరావు, జక్కా శ్రీనివాసరావు, వడ్రాణం హరిబాబు, ఆకుల రామమోహన్, యరసాని శ్రీరామమూర్తి, ఆకుల సాంబశివరావు, ఆకుల చిన వెంకటేశ్వరరావు, కత్తుల రవికిరణ్, దేగల శ్రీరామమూర్తి, యన్నం నాయుడు, కొత్త శ్రీనివాసరావు, బోయిన శివశంకరపద్మారావు, అంబటి వెంకటేశ్వరరావు, మొవ్వా వెంకటకృష్ణ, అల్లం సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



వంగవీటి మోహనరంగా కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య, కాపునాయకులు



చేయి చేయి కలుపుతూ ఐక్యతను చాటుతున్న వివిధ పార్టీల కాపు నాయకులు

# అంబేద్కర్, పెరియార్ ఆశయసాధనలో అశువులు బాసిన వంగవీటి

**- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కా శ్రీనివాసరావు**

**పొన్నూరు, డిసెంబర్ 26,ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్, ప్రజా నేత పెరియార్‌ల ఆశయ సాధనలో అశువులు బాసిన ప్రజానేత వంగవీటి మోహనరంగా అని కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కా శ్రీనివాసరావు అన్నారు. మండల పరిధిలోని కట్టెంపూడి గ్రామంలో వంగవీటి మోహన రంగా వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జక్కా మాట్లాడుతూ వంగవీటి మోహనరంగా ప్రజా బలానికి అడ్డుకట్ట వేసేందుకు విఫలయత్నాలు చేసిన నాటి పాలక ప్రభుత్వం వ్యవస్థలన్నింటిని ఉపయోగించి రంగాను అత్యంత పాశవికంగా చంపేసిందన్నారు. ఇందులో మరో ఆలోచనకు తావులేదని చెప్పారు. రాష్ట్రం చూసిన ముగ్గురు ప్రజానాయకుల్లో రంగ అగ్రగణ్యుడని, రాష్ట్ర రాజకీయ ముఖచిత్రాన్ని ఆయన ప్రభావితం చేసినట్లు మరెవ్వరూ చేయలేదన్నారు. నేడు రాజకీయ పార్టీలన్నీ ఆయన జపం చేస్తున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి దీనబాబు, పక్కెల సాంబయ్య, అమర్, సూరిశెట్టి వెంకటస్వామి, యక్కటి సుబ్బారావు, ఆకుల జానకీబాబు తదితరులున్నారు.



# సేవే భగవంతుని చేరే మార్గం

**పొన్నూరు, డిసెంబర్ 26,ప్రభాతవార్త:**

సేవా భగవంతుని చేరే మార్గమని భగవాన్ శ్రీ సత్యసాయిబాబా అన్నారని భగవాన్ సత్యసాయి సేవా సమితి కన్వీనర్ నన్నపనేని ఉత్తేజ్‌కుమార్ అన్నారు. నిడుబ్రోలులో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గత 26సంవత్సరాల నుండి అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రూ.50వేలు విలువ చేసే కుట్టుమిషన్లను మహిళలకు అందజేశారు. ప్రతి నెలా గత పదకొండు సంవత్సరాలుగా తొమ్మిది మంది నిరేపేదలకు నెలకు సరిపడా సరుకులు అందజేస్తున్నామన్నారు. మహిళలు ఆర్థికంగా తమ కాళ్ళపై తాము నిలబడాలన్న ఉద్దేశంతోనే కుట్టు మిషన్లు అందజేస్తున్నామన్నారు. మహిళలు దాతలు అందజేసిన కుట్టుమిషన్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో మహిళా విభాగం ప్రతినిధి శిరీష, పురుష సేవాదళ్ విభాగం అధ్యక్షుడ రోసారావు,మల్లంపాటి నాగవల్లి, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సిపిఐ 98వ వ్యవస్థాపక దినోత్సవం

**పొన్నూరు, డిసెంబర్ 26,ప్రభాతవార్త:** పట్టణంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ 98వ వ్యవస్థాపక దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ కార్యాలయం, ఐలాండ్ సెంటర్, ఓవర్‌బ్రిడ్జి తదితర చోట్ల పార్టీ పతాకాలను ఆవిష్కరించారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో నాటి బ్రిటీష్ పాలకులు కమ్యూనిస్టు పార్టీలపై కాన్పూర్ కుట్ర కేసు, మీరట్ కుట్రకేసు, లాహోర్ కుట్ర కేసులు బనాయించి కొందరిని యావజ్జీవ కారాగార శిక్షలు, మరికొందరిని ఉరితీయడం జరిగిందన్నారు. స్వాతంత్ర్యం అనంతరం దున్నేవాడికే భూమి అనే నినాదంతో పేద ప్రజలకు భూముల కోసం పోరాటం నడిపిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆరేటి రామారావు, కామేశ్వరరావు, గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.



# ఫ్యామిలి ఫిజిషియన్ ప్రోగ్రాంను సద్వినియోగం చేసుకోండి

**పొన్నూరు, డిసెంబర్ 26,ప్రభాతవార్త:** అర్హులైన ప్రతి ఒక్కరూ ఫ్యామిలి ఫిజిషియన్ ప్రోగ్రాంను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ కె.శివగోపాల్ సూచించారు. మండల పరిధిలోని మన్నవ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జూపూడి గ్రామంలో సోమవారం ఫ్యామిఇ ఫిజిషియన్ ప్రోగ్రాం నిర్వహించారు. గ్రామంలోని యుపి స్కూల్‌లలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామీణ ప్రాంతంలోని రోగులకు కూడా వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఫ్యామిలి ఫిజిషియన్ ప్రోగ్రాంను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ప్రతి నెలా నాల్గవ సోమవారం ఉదయం 9గంటల నుంచి రెండు గంటల వరకు ఓపి చూడడం జరుగుతుందన్నారు. గ్రామంలోని గర్భిణీస్త్రీలు, ఇతర రోగులను చూడడం జరిగింది. ఓపిలో బిపి, షుగర్, బలహీనత ఉన్న రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.శ్యామ్, సూపర్‌వైజర్ వేణు, ప్రత్యూష, సుజాత, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్‌లోని ఈకెవైసి నమోదు చేయాలి

**పొన్నూరు, డిసెంబర్ 26,ప్రభాతవార్త:** ప్రతి రైతు భరోసా కేంద్రంలో పెండింగ్‌లో వున్న పిఎం కిసాన్ ఖాతాలకు ఈకెవైసి నమోదు చేయాలని ఎడిఎ ని హెచ్ యం తిరుమలాదేవి ఆదేశించారు. మండల పరిది లోని వెల్లలూరు రైతు భరోసా కేంద్రాన్ని సోమవారం ఎడిఎ సందర్శించి, అక్కడ జరుగుతున్న పిఎం కిసాన్, ఈకెవైసి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. పొన్నూరు మండలంలో సుమారు 8,600 పిఎం కిసాన్ ఖాతాలు నమోదు చేయించుకోగా 5,300ఖాతాలు ఈకెవైసి పూర్తి చేయడం జరిగిందన్నారు. మిగిలిన 3,300ఖాతాలకు ఈకెవైసి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. రైతులందరూ తమ వివరాలను తీసుకొని రైతు భరోసా కేంద్రాలకు వెళ్ళి ఈకెవైసి నమోదు చేయించుకోవాలని సూచించారు. ఆధార్ కార్డు ఫోన్ నెంబర్ లింక్ చేయించుకోవాలన్నారు. వెల్లలూరు రైతు భరోసా కేంద్రంలో దాదాపు 103పెండింగ్ ఖాతాలు ఉన్నాయని తెలుసుకొని స్వయంగా రైతులకు ఫోన్ చేసి ఈకెవైసి చేయించడం జరిగింది. ఈ నెలాఖరులోపు అన్ని రైతు భరోసా కేంద్రాల్లోని పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.



# వంగవీటి కి కాంగ్రెస్ నేతలు నివాళులు

**తాడేపల్లి, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** మంగళగిరి తాడేపల్లి నగర పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో దివంగత ఎమ్మెల్యే వంగవీటి మోహన్‌రంగ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వంగవీటి చిత్రపటానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మండల అధ్యక్షుడు కుర్రా పున్నారావు మాట్లాడుతూ పేద,బడుగు,బలహీన వర్గాల ప్రజల కోసం అహర్నిశలు పాటుపడిన మహోన్నతవ్యక్తి వంగవీటి మోహన్‌రంగ అన్నారు. మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కుర్రా పున్నారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కూర్మాల దుర్గాప్రసాద్, కార్యదర్శి రేమినిశెట్టి హనుమంతరావు, నాయకులు గోలి సాంబశివరావు, గండికోట వెంకయ్య, ఆకుల హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.



# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

# ఫిర్యాదులను తర్వితగతిన పరిష్కరించాలి

**- పోలీస్‌శాఖ స్పందనకు 31 అర్జీలు - ఏఎస్పీ మహేష్**

**బాపట్ల,డిసెంబర్26,ప్రభాతవార్త :**

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోరకు స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా అడిషినల్ ఎస్పీ పి.మహేష్ చెప్పారు. సోమవారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ వకుల్‌జిందాల్ ఆదేశాల మేరకు స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిర్యాదులను తర్వితగతిన పరిష్కరించాలని సూచించారు. ఆయా పోలీస్‌స్టేషన్లలో ఇప్పటి వరకు స్పందన ద్వారా వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించి ఫిర్యాదు దారులకు న్యాయం చేయాలన్నారు. స్పందనలో అందిన ఫిర్యాదులపై చట్టపరిధిలో విచారణ జరిపి నిర్ణీత గడువులోపు చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదు దారులు నుంచి ఆయన స్వయంగా సమస్యలను అడిగితెలుసుకున్నారు. ఈ స్పందన కార్యక్రమానికి 31 అర్జీలు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఆర్‌బీ డీఎస్పీ జి.లక్ష్మయ్య, స్పందన సెల్ ఇన్స్‌పెక్టర్ పి.మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.



# 28న ఉచిత వైద్యశిబిరం

**బాపట్ల, డిసెంబర్26 ప్రభాతవార్త :**

లయన్స్‌క్లబ్ బాపట్ల శాఖ ఆధ్వర్యంలో ఈనెల 28వతేది బుధవారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షులు అలపర్తి శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం స్థానిక లయన్స్ క్లబ్ కార్యాలయంలో వైద్యశిబిరం కరపత్రాలను ఆయన క్లబ్ సభ్యులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు వైద్య సదుపాయాన్ని చేరువ చేయాలనే లక్ష్యంతో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో త్వరలో గ్రామాల వారీగా శిబిరాలను నిర్వహిస్తామన్నారు. బుధవారం ఉదయం 9గం॥ల నుంచి మధ్యాహ్నం 3గం॥ల వరకు స్థానిక పటేల్ నగర్ మొదటి లైన్‌లోని లయన్స్ క్లబ్ కార్యాలయంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించటం జరుగుతుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కె.సుధాకర్‌గుప్తా, బి.ఎస్.శాస్త్రి, అలపర్తి నాగేశ్వరరావు, రజనీకాంత్ పాల్గొన్నారు.



# రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

**పిట్టలవానిపాలెం, డిసెంబర్26, ప్రభాతవార్త :**

రాష్ట్రాభివృద్ధి తెలుగుదేశంపార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని ఆపార్టీ బాపట్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జి వేగేశన నరేంద్రవర్మ చెప్పారు. రాష్ట్రంలో తిరిగి టీడీపీ అధికారంలోకి రావాలంటే నాయకులు, కార్యకర్తలు శక్తివంచన లేకుండా పనిచేయాలని ఆయన సూచించారు. పిట్టలవానిపాలెం గ్రామంలో సోమవారం రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. గడపగడపకు వెళ్తూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుంటూ, ప్రస్తుత ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఆయన ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ వైసీపీ నిరుంకుశపాలనతో రాష్ట్ర ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. నేడు రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ ఇదేం ఖర్మ అనేస్థాయిలో ప్రస్తుత ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన విమర్శించారు. ఇదేం ఖర్మ కార్యక్రమంలో భాగంగా ప్రజలు తెలియచేసిన సమస్యలపై తెలుగుదేశంపార్టీ తరుపున పోరాటాలు చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పిట్టలవానిపాలెం తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పలు చోరీ కేసుల్లో నలుగురు నిందితులు అరెస్ట్

**- 7ద్విచక్రవాహనాలు స్వాధీనం**

**బాపట్లరూరల్, డిసెంబర్26, ప్రభాతవార్త:**

ద్విచక్రవాహనాలు చోరీకి పాల్పడే గ్యాంగ్‌కు బాపట్ల సబ్‌డివిజనల్ పోలీసులు చెక్‌పెట్టారు. గత కొద్దిరోజులుగా జిల్లాలోని పలు ప్రాంతాల్లో బైక్‌లు, దేవాలయాల్లోని హుండీలను దొంగలిస్తూ దర్జాగా తిరుగుతున్న నిందితులను పోలీసులు కటకటాలకు పంపారు. సోమవారం మండల పరిధిలోని సూర్యలంక సముద్రతీర ప్రాంతం చప్టావద్ద అనుమానంగా సంచరిస్తున్న నలుగురు వ్యక్తులను బాపట్ల డిఎస్పీ కె.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు రూరల్ ఎస్ఐ కె.వెంకట ప్రసాద్ నేతృత్వంలోని క్రైమ్ బ్రాంచ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ గుంటూరు జిల్లా పొన్నూరు మండలం మునిపల్లెకు చెందిన తలపాల వంశీ, ముకిరి శరత్ చంద్ర, బాపట్ల జిల్లా బాపట్ల మండలం కంకటపాలెంనకు చెందిన దేవరకొండ కృపా, ఊటుకూరి పవన్‌లు గత కొంత కాలంగా దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఈనిందితులు జిల్లాలోని ముత్తాయిపాలెం, మర్రిపూడి, కర్లపాలెం, చందోలు, రేపల్లె, చుండూరు, చీరాల, వేటపాలెం, ఈపూరుపాలెం, యద్దనపూడి గ్రామాల్లోని దేవాలయాల్లో హుండీలను, సూర్యలంక సముద్ర తీరంలో రెండు బైక్‌లు, చేబ్రోలు, ఒంగోలు, పర్చూరు, కారంచేడు పరిధిలో మరో ఐదు బైక్‌ల దొంగతనాలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడైందన్నారు. ఈ మేరకు మొత్తం 7 ద్విచక్రవాహనాలను, రూ.15వేల నగదును నిందితుల నుంచి రికవరీ చేసి కేసు నమోదు చేసుకుని కోర్టుకు హాజరు పరిచినట్లు డిఎస్పీ తెలిపారు. నిందితులను అరెస్ట్ చేయటంలో కీలకంగా వ్యవహరించిన రూరల్ సీఐ వేణుగోపాల్‌రెడ్డి, సిబ్బందిని ఆయన అభినందించారు.



# పరిసరాల పరిశుభ్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి

**కొల్లిపర,డిసెంబరు 26 ప్రభాతవార్త:** పరిసరాల పరిశుభ్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని ఎంపిడిఓ శ్రీనివాసులు అన్నారు.సోమవారం మండల కేంద్రం కొల్లిపరలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.పంచాయతీ కార్మికులు రోడ్లను శుభ్రపర్చి బ్లీచింగ్‌ను చల్లారు.గ్రామాల్లో దోమల నివారణ కొరకు మందులను పిచికారీ చేయించారు.ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ పారిశుద్ధ్యం పట్ల గ్రామీణ ప్రజలు సహకరించాలన్నారు.గ్రామాల్లో మురుగునీరు ఉండకుండా చూచుకోవాలన్నారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు,నాయకులు పాల్గొన్నారు.



# స్పందన అర్జీలపై దృష్టి సారించాలి

**- జేసీ శ్రీనివాసులు**

**బాపట్ల,డిసెంబర్26, ప్రభాతవార్త :**

న్యాయం కోరుతూ స్పందనలో అందిన అర్జీలపై ఆయా శాఖల అధికారులు ప్రతి రోజూ దృష్టి సారించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. సోమవారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశపు మందిరంలో స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలను వచ్చిన ప్రజల నుంచి ఆయన అర్జీలను స్వీకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జేసీ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి సోమవారం డివిజన్ స్థాయి అధికారులు మండలంలోని అధికారులతో స్పందన అర్జీలపై సమీక్షలు జరపాలని సూచించారు. ప్రజలకు మేలు చేయటమే లక్ష్యంగా అధికారులు పని చేయాలన్నారు.జిల్లాలో 7,794మందికి వైఎస్సార్ పెన్షన్లు, 5వేలమందికి ఏఆర్‌పీ పెన్షన్లు నూతనంగా మంజూరు కానున్నట్లు చెప్పారు. సమగ్ర విచారణతోనే పెన్షన్లు మంజూరు చేస్తామని తెలిపారు. 4453మందిని నిబంధనల మేరకు అనర్హులుగా గుర్తించామని, వారికి నోటీసులు కూడా జారీ చేయటం జరిగిందన్నారు. 300 యూనిట్లకు మించి విద్యుత్ వినియోగిస్తున్న 1774మందిని, 10ఎకరాలకు పైగా మాగాణి భూమి ఉన్నవారిగా 738మంది, 107 మంది నాలుగుచక్రాల వాహనాలు కలిగి ఉన్నారని, మిగిలిన కారణాలతో మరి కొంతమందిని అనర్హుల జాబితాలో చేర్చటం జరిగిందన్నారు. వీరిపై మరలా సమగ్ర విచారణ జరిపి అధికారులు ప్రభుత్వానికి నివేదక అందించాలని ఆయన సూచించారు. అర్హులకుఅన్యాయం జరగకుండా క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఏటా జనవరి, జూన్ మాసాల్లో సంతృప్తి కర పద్ధతి మేరకు లబ్ధిదారుల జాబితాలను ప్రభుత్వం క్షుణ్ణంగా పరిశీలించి విచారిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో కె.లక్ష్మిశివజ్యోతి, వివిధశాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# బీసీ జనగణన చేయాలి

**- బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్**

**బాపట్ల, డిసెంబర్26, ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ జనగణన సత్వరమే చేపట్టాలని జిల్లా బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు గొర్ల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక కమిటీ కార్యాలయంలో ఆయన బీసీ జనగణన అంశంపై పలు సూచనలతో కూడిన కరపత్రాలను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలో 1872లో ప్రారంభమైన జనాభా లెక్కల వివరాలు 1931 వరకు కుల ప్రాతిపదికనే జరిగాయని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశ జనాభా లెక్కల ప్రక్రియలో ఎస్సీ,ఎస్టీ సామాజిక వర్గాల వివరాలను మాత్రమే సేకరిస్తూ మిగిలిన సామాజిక వర్గాలనే ఒకే కేటగిరిలో లెక్కిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 1931లో జరిగిన బీసీ జనగణన ప్రకారమే నేడు రిజర్వేషన్లు కొనసాగుతున్నాయన్నారు. ఆంధ్రా, తెలంగాణా ప్రభుత్వాలు శాసనసభలో తీర్మాణాలు చేసి బీహార్‌రాష్ట్రం మాదిరిగానే బీసీ జనగణన చేపట్టాలన్నారు. ప్రభుత్వాలకు బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే బీసీ జనగణన చేపట్టి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు సతీష్, కె.వెంకటఫణికుమార్, తాతయ్య, డి.బసవయ్య, దర్శి భాస్కరరావు, బోయిన సూరిబాబు, కృష్ణచైతన్య,మోర్ల చిన్నవెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

**తహశీల్ధార్ నాంచారయ్య**

**కొల్లిపర,డిసెంబరు 26 ప్రభాతవార్త:** సచివాలయంలో పనిచేస్తున్న సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తహశీల్ధార్ నాంచారయ్య అన్నారు. సోమవారం మండల పరిధిలోని వల్లభాపురంలో సచివాలయాన్ని ఎంపిడిఓ శ్రీనివాసులతో కలసి ఆయన తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా నాంచారయ్య మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ప్రభుత్వ నిభంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు.ఎంపిడిఓ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పధకాలు పేద ప్రజలకు అందేవిధంగా చూడాలన్నారు.కార్యక్రమంలో సర్పంచ్ వల్లభాపురం నిర్మల,ఉప సర్పంచ్ అవుతు పోతిరెడ్డి,హౌసింగ్ ఏఈ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



# రంగా ఆశయ సాదనే లక్ష్యంగా జనసేన పార్టీ పనిచేస్తుంది

**--వంగవీటి మోహనరంగా కు ఘన నివాళులు --చిల్లపల్లి శ్రీనివాసరావు**

**మంగళగిరి, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** వంగవీటి మోహన రంగా ఆశయ సాధనే లక్ష్యంగా జనసేన అధినేత పవన్ కల్యాణ్ ముందుకు సాగుతున్నారని రాష్ట్ర చేనేత వికాస విభాగం చైర్మన్,మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు అన్నారు.సోమవారం జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ కార్యలయంలో మంగళగిరి ఇన్‌చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన వంగవీటి మోహనరంగ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు,నగర అధ్యక్షులు మునగపాటి మారుతీరావు లు రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ వంగవీటి మోహన రంగా బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి,పేదలపాలిటి పెన్నిది,ప్రజా సమస్యలపై ప్రాణాలు సైతం లెక్కచేయకుండా అహర్నిశలు పోరాటం చేసి తన ప్రాణాలు కోల్పోయిన మహానీయుడన్నారు.జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ కార్యాలయంలో వర ్ధంతిని పురస్కరించుకొని నివాళులర్పించడం జరిగిందన్నారు.జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కల్యాణ్ వంగవీటి రంగా ఆశయాలను నెరవేర్చే దిశగా జనసేన పార్టీ ప్రజల్లోకి తీసుకెళ్తున్నారని అన్నారు.కార్యక్రమంలో పార్టీ ఎంటిఎంసి అధ్యక్షులు మునగపాటి వెంకట మారుతీరావు,వెంకట సాంబశిబరావు,మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పార్టీ సెల్ కో-ఆర్డినేటర్ షేక్ సుభాని,సుందరయ్య,మంగళగిరి పట్టణ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ జొన్నాదుల పవన్‌కుమార్,చిల్లపల్లి యూత్ అధ్యక్షులు మేకలసాయి,శివ సందీప్,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా భారత కమ్యూనిస్టు పార్టీ 98వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

మంగళగిరి, డిసెంబర్ 26, ప్రభాతవార్త :

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 98వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను సోమవారం మంగళగిరి వేములపల్లి శ్రీకృష్ణభవన్‌లో ఘనంగా నిర్వహించారు.సిపిఐ పార్టీ కార్యాలయంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ భూస్వామ్య పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు,త్యాగాలతో ఏర్పడినది భారత కమ్యూనిస్టు పార్టీ అని దున్నేవాడిదే భూమి అనే నినాదంతో దేశవా్యప్తంగా భూ పోరాటాలు నిర్వహించి వేలాది ఎకరాలు భూ పంపిణీ చేసిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీ కె దక్కిందన్నారు. ప్రజలు,రైతులు,కార్మికుల పక్షాన నిలబడి ఎన్నో సమరశీల పోరాటాలు చేస్తూ అనేక త్యాగాల చరిత్ర గల పార్టీ సిపిఐ పార్టి అన్నారు.కార్యక్రమంలో పిల్లలమర్రి నాగేశ్వరరావు,మండల కార్యదర్శి జాన్‌బాబు,నందం బ్రహ్మేశ్వరరావు,అన్నవరపు ప్రభాకర్,గండికోట దుర్గారావు,కాబోతు ఈశ్వరరావు,చిన్ని సత్యనారాయణ,ముక్కంటి,సిపిఐ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

**డాక్యుమెంట్సు పోయినవి**

వట్టికూటి సత్యనారాయణ
సన్నాఫ్ వెంకటకృష్ణయ్య
డి.నెం.183/1987; 4402/1987
మొసలిపాడు గ్రామం, కొల్లూరు మండలం,
బాపట్ల జిల్లా.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

**బొల్లాపల్లి, డిసెంబర్26, ప్రభాతవార్త:** మండలంలోని వెల్లటూరు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పరిశీలించారు. పేరూరుపాడులో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళుతూ ఆకస్మికంగా పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. ధాన్యం కొనుగోళ్ళలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని అధికార ులను ఆదేశించారు. రైతుల సంక్షేమం కోసమే ప్రభుత్వం పని చేస్తుందని రైతులకు ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తక్షణమే తీసుకురావాలని అన్నారు.



## ఘనంగా సీపీఐ 98వ ఆవిర్భావ దినోత్సవం

**వినుకొండ, డిసెంబర్26, ప్రభాతవార్త:** భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) 98వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలో మోటారు బైక్ ర్యాలీ చేపట్టి స్థూపం సెంటర్ వద్ద భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. సభకు సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వర ప్రసాద్ మాట్లాడుతూ పేద, బడుగ, బలహీన, కార్మిక, ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పార్టీ ఆవిర్భావం మొదలు నేటి వరకు సీపీఐ పోరాటాలు చేసిందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ, మండల, గ్రామ, పట్టణ స్థాయి సీపీఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

**వినుకొండ, డిసెంబర్26, ప్రభాతవార్త:** విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో కూడా చురుగ్గా పాల్గొని రాణించాలని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. ఉమ్మడి జిల్లాల స్కూల్ గేమ్స్ అండర్-14, అండర్-17 బాలికల బాల్ బ్యాడ్మింటన్ సెలక్షన్ కార్యక్రమం స్థానిక నిర్మలా స్కూల్ నందు నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే బొల్లా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యతోపాటు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. క్రీడాభివృద్ధికి ప్రభుత్వం అనేక ప్రోత్సహాక కార్యక్రమాలు చేస్తుందన్నారు. వినుకొండ ప్రాంత విద్యార్థులు క్రీడల్లో రాణించి రాష్ట్ర స్థాయి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.



## అందరివాడు వంగవీటి మోహనరంగా

**వినుకొండ, డిసెంబర్26, ప్రభాతవార్త:** బడుగు, బలహీన వర్గాలకు వెన్నుదున్నుగా ఉండి వారి అభ్యున్నతికై పోరాడిన మహానేత వంగవీటి మోహన్‌రంగా అని మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు అన్నారు. వంగవీటి మోహన్‌రంగా 34వ వర్ధంతి కార్యక్రమాన్ని కాపు సంఘం నాయకులు, రంగా అభిమాన సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పేదలకు పండ్లు, రొట్టెలు పంపిణీ, అన్నదానం, రక్తదాన శిబిరం వంటి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన రంగా విగ్రహానికి ప ూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మక్కెన మాట్లాడుతూ వంగవీటి మోహనరంగా అందరివాడుగా గుర్తింపు పొందారన్నారు. పేదలకు రంగా ఎనలేని సేవలు చేసి వారి హృదయాల్లో చిరస్మరణీయులుగా నిలిచారన్నారు. రంగా ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అలాగే జనసేన నాయకులు నిశ్శంకరరావు శ్రీనివాసరావు రంగా విగ్రహానికి నివాళులర్పించారు. కాపు యువ నాయకులు వంగూరి నాగరాజు నేతృత్వంలో రంగా విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో కాపు సంఘాల నాయకులు, రంగా అభిమాన సంఘాల నేతలు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు. వైకాపా కార్యాలయంలో రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చివరి శ్వాస వరకు పేదల పక్షాన పోరాడిన ప్రజా నాయకుడు రంగా అని ఆయన సేవలను కొనియాడారు. మార్కెట్‌యార్డు ఛైర్మన్ బత్తుల చిన్నబ్బాయి, వైస్ ఛైర్మన్ కొమ్మిరిశెట్టి రామారావు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ విగ్రహం ధ్వంసం చేసిన వారిని శిక్షించాలి

**వినుకొండ, డిసెంబర్26, ప్రభాతవార్త:** నూజెండ్ల గ్రామంలోని పార్కులో ఏర్పాటు చేసిన దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ధ్వంసం చేయడం దారుణమని పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. సోమవారం జీ.వీ మాట్లాడుతూ ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వైకాపా అరాచక శక్తులు పని చేస్తున్నాయన్నారు. పార్కులోని విగ్రహాన్ని ధ్వంసం చేయడం వైకాపా మూకల దాడులకు పరాకాష్ట అన్నారు. కారకులను గుర్తించి చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమా ండ్ చేశారు. ప్రజల హృదయాల్లో ఎన్టీఆర్‌ను తొలగించడం ఎవరికీ సాధ్యం కాదన్నారు.



## ఒక్క ఛాన్స్ ఇస్తే చాలంటూ గద్దెనెక్కి రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారు

**పెదకూరపాడు, డిసెంబర్ 26 ప్రభాతవార్త :** ఒక్క ఛాన్స్ ఇస్తే చాలంటూ గద్దెనెక్కిన సిఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. సోమవారం పెదకూరపాడు జెండా చెట్టు సెంటర్‌లో నిర్వహించిన ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా శ్రీధర్ ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా కార్య నిర్వహణ కార్యదర్శి సేక్.ముంతాజ్ మాట్లాడుతూ తెదేపా హయాంలోనే పెదకూరపాడు నియోజకవర్గం అభివృద్ధి చెందిందన్నారు. బడుగు, బలహీన వర్గాలు, మైనార్టీ ప్రజలకు న్యాయం జరిగిందని ఆమె అన్నారు. ఈ కార ్యక్రమంలో జిల్లా తెదేపా కార్యదర్శి అర్తిమళ్ళ రమేష్, వడ్లమూడి అప్పారావు, లీలావతి, అజుముల్లా, భాష్యం ఆంజనేయులు, మిలటరీ మౌలాలి, మలాట్ రఫి, మక్కెన సాగర్, కృష్ణకుమారి, మండల తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## సామాజిక తనిఖీపై ప్రజా వేదిక

**పెదకూరపాడు, డిసెంబర్ 26 ప్రభాతవార్త :** ఈ నెల 28న మండలంలోని పెదకూరపాడు ఎంపిడిఓ కార్యాలయంలో సామాజిక తనిఖీ కార్యక్రమంపై ప్రజా వేదిక ఏర్పాటు చేసినట్లు ప్రోగ్రాం అధికారి సోమవారం తెలియజేశారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా పెదకూరపాడు మండలంలోని 20 గ్రామ పంచాయితీల్లో జరిగిన పనులపై 14,15 విడత సామాజిక తనిఖీ నిర్వహిస్తున్నామన్నారు. ఈ తనిఖీలలో భాగంగా గుర్తించిన అంశాలపై ప్రజావేదికను ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## ఎస్పీ స్పందనకు ఫిర్యాదులు

**నరసరావుపేట, డిసెంబర్ 26 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను ఆయన స్వీకరించారు. ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఫిర్యాదును శ్రద్ధగా పరిష్కరించాలన్నారు. నిర్ణీత గడువులోగా బాధితులకు న్యాయం చేయాలని ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు ఆదినారాయణ, విజయభాస్కరరావు, రవిచంద్ర, సి.ఐ.సుభాషిణి పాల్గొన్నారు.



## కోట్లాది మందికి వంగవీటి రంగా ఆరాధ్యదైవం

**నరసరావుపేట, డిసెంబర్ 26 ప్రభాతవార్త :** కోట్లాది మంది ప్రజలకు వంగవీటి మోహన్ రంగా ఆరాధ్యదైవమని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. సోమవారం స్థానిక గుంటూరురోడ్డులోని రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడుతూ మోహన్‌రంగా ఎంతో మంది ప్రజలకు అభిమాన నాయకునిగా ఎదిగారన్నారు. అన్నివర్గాల ప్రజలకు ఆయన మేలు చేసే విధంగా తన జీవితంలో పోరాటం చేశారని తెలియజేశారు. ఎన్నో ఏళ్ళు గడుస్తున్నా అందరి హృదయాలలో ఆయన సజీవంగా ఉన్నారని తెలిపారు. పేదల కోసమే తన జీవితాన్ని ఆయన అంకితం చేశారని కొనియాడారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు. కార్యక్రమంలో రాయల శ్రీనివాసరావు, ఏలూరి ప్రసాద్, బాలకోటిరెడ్డి, కుమ్మెత కోటిరెడ్డి, రంగిశెట్టి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## సమస్యలు పరిష్కరించాలని ఎంఐఎం వినతిపత్రం

**రొంపిచర్ల, డిసెంబర్ 26 ప్రభాతవార్త :** నరసరావుపేట, రొంపిచర్ల మండలాల్లో ఉన్న మైనార్టీల కబరస్తాన్‌ల సమస్యలు పరిష్కరించాలని ఎంఐఎం నాయకులు సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మస్తాన్‌వలి, మౌలాలి, కరిముల్లా, దరియావలి, రెహమాన్ తదితరులు మాట్లాడారు. కబరస్తాన్ పవిత్రను కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. ప్రహరీ గోడలు నిర్మించాలన్నారు. ములకలూరు, అగ్రహారం, మునమాక, విప్పర్లపల్లి గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాలన్నారు. పిచ్చి మొక్కలు తొలగించాలన్నారు. దీనిపై స్పందించిన కలెక్టర్ వక్ఫ్‌బోర్డు వారితో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.



## రాధా - రంగా మిత్రమండలి ఆధ్వర్యంలో రంగా వర్ధంతి

**నరసరావుపేట, డిసెంబర్ 26 ప్రభాతవార్త :** రాధా - రంగా మిత్రమండలి ఆధ్వర్యంలో వంగవీటి మోహన్‌రంగా 34వ వర్ధంతిని సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో కాపు సంఘం నాయకులు రాయల శ్రీనివాసరావు, అద్దేపల్లి ఆనంద్, గుప్తా శ్రీకాంత్, నారాయణ, రంగిశెట్టి రామకృష్ణ, బెల్లంకొండ అనీల్, శ్రీను, కొండలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బలహీన వర్గాల వారి కోసం రంగా తన జీవితం మొత్తం ఎంతో కృషి చేశారని తెలిపారు. విజయవాడ నగరంలో కార్మికుల కోసం ముఖ్యంగా ఆయన నిరంతరం పోరాటం చేశారని తెలియజేశారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తామన్నారు. పేద ప్రజల కోసం రంగా చూపిన మార్గంలో ముందుకు వెళ్తామన్నారు. వంగవీటి మోహన్‌రంగా ఆశయసాధనే లక్ష్యంగా భవిష్యత్తులోనూ కార్యక్రమాలు నిర్వహిస్తామని కాపు సంఘం నాయకులు తెలియజేశారు. తొలుత రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



## ఘనంగా వంగవీటి మోహన్‌రంగా 34వ వర్ధంతి

### - నాలుగు వేల మందికి అన్నదానం

**సత్తెనపల్లి, డిసెంబర్ 26 ప్రభాతవార్త :** బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహన్‌రంగా 34వ వర్ధంతిని స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. రంగా చిత్రపటానికి జనసేన నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పట్టణ కాపు యువత ఆధ్వర్యంలో రంగా విగ్రహం ఎదుట అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసయాదవ్ మాట్లాడుతూ పేదల అభ్యున్నతికి రంగా ఎనలేని పోరాటం చేశారన్నారు. జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రంగా మరణించి 34 సంవత్సరాలు అయినప్పటికీ ప్రజల గుండెల్లో ఆయన చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, రంగా అభిమానులు పాల్గొన్నారు. సుమారు 4 వేల మందికి అన్నదానం నిర్వహించినట్లు పార్టీ నాయకులు తెలిపారు.



**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...**

స్థానిక కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో వంగవీటి మోహన్‌రంగా 34వ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దాసరి జ్ఞాన్‌రాజ్‌పాల్ ఆధ్వర్యంలో రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విజయవాడ నగర పరిసర ప్రాంతాల్లో రౌడీయిజాన్ని అరికట్టి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఈ సందర్భంగా జ్ఞాన్‌రాజ్‌పాల్ తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త చుక్కా చంద్రపాల్, పిసిసి కార్యదర్శి మాదంశెట్టి వేదాద్రి, పల్నాడు జిల్లా కాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్త లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## పేద బడుగు వర్గాల సాధికారతే రంగా ఆశయం

**పిడుగురాళ్ళ, డిసెంబర్ 26, ప్రభాతవార్త:**

**కాపు యూత్ ఆధ్వర్యంలో** వంగవీటి మోహనరంగా 34వ వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం కాపు యూత్ ఆధ్వర్యంలో రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పేదలకు పండ్లు, ఫలహారాలను పంచి పెట్టారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ వంగవీటి రంగా ఆశయసాధనలు అంటూ జయంతికో వర్ధంతికో స్మరణ చేసుకోవడం కాదని రంగా అంటే నడుంబిగించి కదంతొక్కి ముందుకు సాగడమే తన పయనముకున్న మహోన్నత వ్యక్తిత్వం కలిగిన మనిషిగా నేటికి నానాటికి పేదవాడి హృదయంలో తనదైన ముద్రను వంగవీటి పదిలపరచుకున్నాని తెలిపారు. దారిద్ర్యరేఖకు దిగువనున్న దర్జాగా బతకాలనే ఆయన నినాదం రాజకీయ పార్టీలకు కంటవింపుగా మారడంతో కుయుక్తులు పన్ని నల్లముసుగులతో హతమార్చడం అమానుషమన్నారు. భౌతికంగా రంగా మన మద్యలేకపోయినా ఆయన ఆశయసాధనల స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని వక్తలు కోరారు. ఈ కార్యాక్రమంలో కొమ్మా మహేష్, నాగేంద్రబాబు, వేపూరి అమర్, ఆముదాల గంగయ్య, కొటారు నరసింహారావు, నూతి నారాయణ, ద్రోణాదుల అంకారావు, గుర్రం బ్రదర్స్, కామిశెట్టి రమేష్, దేశినేని రాంబాబు, శ్రావణ్, నకరికంటి శివ, ఉల్లి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదలకు అండా దండ అయిన స్వర్గీయ వంగవీటి మోహనరంగా 34వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించారు. పిడుగురాళ్ళ కాపు యువ నాయకులు కామిశెట్టి రమేస్, తోట శ్రవణ్,, నగరికంటి శివ సారధ్యంలో పట్టణంలోని ఐలాండ్ సెంటర్‌లో రంగా వర్ధంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్విహించడం జరిగింది. ముందుగా కాపు పెద్దలు రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిడిత ప్రజలకోసం అహర్నిశలు కష్టపడి వారి బాగుకోసం చివరి వరకు పోరాడిన మహయోధుడు రంగా అని ఆయన అడుగుజాడల్లో నడుస్తూ రాజ్యధికారమే లక్ష్ యంగా పనిచేయలని అన్నారు. ఇకపై అందరూ కలసి కట్టుగా ఉంటూ ముందుకు సాగాలని వారు తెలిపారు. అనంతరం రంగా వర్ధంతిని పురస్కరించుకొని పులిహోర, బజ్జి వితరణ చేసారు. ఈ కార్యాక్రమంలో పిడుగురాళ్ళ కాపు సంఘం నాయకులు ఆముదాల పెద్ద గంగయ్య, చిన్న గంగయ్య, నూతి నారాయణ, దేశినేని రాంబాబు, కోఠారి నరసింహారావు, కామిశెట్టి రంగా రోళ్ళ కోటేశ్వరరావు, తక్కెళ్ళపాడు మాజీ సర్పంచ్ ద్రోణాదుల అంకారావు మహిళా నాయకురాలు ఉల్లి రమాదేవి, నాగేంద్రం, గుర్రం కోటి బ్రదర్స్, తోట, బేతంచర్ల ప్రసాద్, బేతంచర్ల నాగేశ్వరావు, నూతి నాగరాజు, ఆవుల రమేష్, గద్దెనబోయిన సతీష్, యలమంద, శ్రీను, అంబటి సాయి. కామిశెట్టి అశోక్, మరియు కాపు యువత భారీగా పాల్గోన్నారు.



## రికార్డు స్థాయి ఆదాయాన్ని నమోదు చేసిన ఆర్టీసీ కార్గో

**నరసరావుపేట టౌన్, డిసెంబర్ 26 ప్రభాతవార్త :** సరుకు రవాణాలో ఆర్టీసీ కార్గో రికార్డుస్థాయి ఆదాయాన్ని పొందిందని డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి సోమవారం తెలియజేశారు. తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది ఇప్పటికే రూ.122 కోట్ల ఆదాయాన్ని దాటిందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం మూడు నెలల వ్యవధి ఉండగానే గత ఏడాది ఆదాయాన్ని అధిగమించి ఈ ఘనత సాధించిందన్నారు. రాష్ట్రమంతటా డోర్ డెలివరీ సౌకర్యాన్ని ఇస్తుందన్నారు. విజయవాడ, విశాఖపట్నం, రాజమండ్రి, గుంటూరు, నెల్లూరు, తిరుపతి బస్‌స్టేషన్‌లలో 24 గంటలు పార్శిల్, బుకింగ్ సేవలు అందుబాటులో ఉంటాయని, ఈ సౌకర్యాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. ఈ ఘనత సాధించేందుకు సహకరించిన అధికారులు, సూపర్‌వైజర్లు, కార్గో సిబ్బందికి డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి అభినందనలు తెలిపారు.

## బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి : డాక్టర్ అరవింద్‌బాబు

**నరసరావుపేట, డిసెంబర్ 26 ప్రభాతవార్త :** ఇటీవల నరసరావుపేటలో హత్యకు గురైన వ్యక్తి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన కలెక్టర్ కార్యాలయ ఆవరణలో మాట్లాడుతూ ఇటీవల పట్టణంలో ఇబ్రహీం అనే వ్యక్తి దారుణ హత్యకు గురయ్యారని తెలిపారు. అధికారపార్టీకి చెందిన వారు ఈ సంఘటనకు బాధ్యులని ఆరోపించారు. ఖచ్చితంగా అధికారంలో ఉన్నవారి ప్రోత్సహంతోనే ఈ హత్య సంఘటన జరిగిందన్నారు. చనిపోయిన ఇబ్రహీం పేద కుటుంబానికి చెందినవాడని తెలిపారు. ఈ సంఘటనకు కారణమైన బాలాజీగౌడ్, వరవకట్ట బాబులను అరెస్ట్ చేశారని తెలిపారు. అదే విధంగా పరోక్షంగా ఈ హత్యకు కారణమైన వారిని అరెస్ట్ చేయాలన్నారు. టిడిపి ధర్నా నిర్వహిస్తే కలెక్టర్, డిఎస్పీలు బాధిత కుటుంబానికి రూ.25 లక్షలు నష్టపరిహారం ఇస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. అదే విధంగా పలు గ్రామాల్లో వాలంటీర్లు పింఛన్లు తొలగిస్తామని భయపెడుతున్నారని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు విమర్శించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మునగోడులో మసీదు ఏఅల్ అక్సా నిధుల దుర్వినియోగం

**నకరికల్లు, డిసెంబర్ 26 ప్రభాతవార్త :** అమరావతి మండలంలో మునగోడు గ్రామంలో మసీదు ఏఅల్ అక్సాకు సంబంధించిన నిధులు దుర్వినియోగం అయ్యాయని ఆ గ్రామానికి చెందిన మస్తాన్‌వలి, సైదా, ఖాశింవలి, మౌలాలి తదితరులు ఆరోపించారు. ఈ మేరకు సోమవారం స్పందనలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. వివరాలు వారు తెలిపారు. రసూల్ అనే వ్యక్తి సమాచార హక్కు చట్టం అనుసరించి 2015-2022 వరకు విధులు నిర్వహించే మౌజాన్, ఇమామ్‌ల గౌరవ వేతనాలు, వాటి ఖర్చుల వివరాలను తెలియజేయాలని తెలిపారు. వక్ఫ్‌బోర్డు వారు సమాధానంగా షేక్.బుడే అనే వ్యక్తి ఎకౌంట్‌లో రూ.6.90 లక్షలకు పైగా నిధులు జమ చేసినట్లు తెలిపారు. ఈ మొత్తం డ్రా చేసి దుర్వినియోగం చేసినట్లు తెలిపారు. కేవలం రూ.37 వేలు మాత్రమే ఎకౌంట్‌లో ఉన్నాయన్నారు. ఇందుకు సంబంధించి ఖర్చులను దొంగ రశీదుల పేరుతో ఇచ్చారని ఆరోపించారు. జిల్లా కలెక్టర్ ఈ మొత్తం వ్యవహారంపై విచారణ చేసి సరైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారులు కోరారు.

## సిపిఐ 98వ వార్షికోత్సవం

**నరసరావుపేట, డిసెంబర్ 26 ప్రభాతవార్త :** సిపిఐ 98వ వార్షికోత్సవం స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కాసా రాంబాబు, వైదన వెంకట్, ఉప్పలపాటి రంగయ్య, దేవి, సైదా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని కమ్యూనిస్టులు పోరాటం చేశారని తెలిపారు. పేద ప్రజల కోసం, వారి విముక్తి కోసం సుదీర్ఘమైన పోరాటాలు జరిగాయన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచి ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయని తెలియజేశారు. కార్యక్రమంలో తొలుత పార్టీ పతాకాన్ని నాయకులు ఆవిష్కరించారు.

## పొలాలకు మీటర్లు బిగించే పద్ధతి ఆపివేయాలి

**నరసరావుపేట, డిసెంబర్ 26 ప్రభాతవార్త :** పొలాలకు మీటర్లు బిగించే పనులను ఆపివేయాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్‌కు వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడుతూ పట్టణంలో తెలుగు రైతు ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించామన్నారు. అదే విధంగా విద్యుత్ కార్యాలయంలోనూ, కలెక్టర్‌కు వినతిపత్రాలు అందజేయడం జరిగిందని తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం పొలాలకు మీటర్లు బిగించమని ఆదేశాలు ఇచ్చినా ఇతర రాష్ట్రాలలో రైతులకు అన్యాయం జరుగుతుందని, ఆ నిర్ణయాన్ని వ్యతిరేకించారని తెలిపారు. మన రాష్ట్రంలో మాత్రం మీటర్లు బిగించే ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. నష్టపోయిన మిర్చి, పత్తి రైతులకు న్యాయం చేయకుండా వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి మోటార్లు కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. అదే డబ్బును వ్యవసాయానికి ఉపయోగిస్తే రైతులకు ఊరట కలుగుతుందన్నారు. ఇటీవల అధిక వర్షాల కారణంగా మిర్చి, పత్తి పొలాలు దెబ్బతిన్నాయన్నారు. అదే విధంగా వరి పంట కూడా దెబ్బతిందని ప్రభుత్వం ఆదుకోవాలని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు వీరారెడ్డి, గొట్టిపాటి జనార్ధన్‌బాబు, కడియం కోటి సుబ్బారావు, శ్రీనివాసరావు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# క్రిస్మస్ కేక్ కట్‌చేసి చిన్నారులకు శుభాకాంక్షలు తెలిపిన ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు

**చిలకలూరిపేట, డిసెంబర్26, ప్రభాతవార్త:** పట్టణంలోని వైసిపి నాయకుడు పేర్ల శరత్‌చంద్ర ఇంటికి నర్సరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు సోమవారం విచ్చే సారు. ఈ సందర్బంగా ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయులు



క్రిస్మస్‌కేక్ కట్‌చేసి చిన్నారులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేసి దీవించారు. అనంతరం ఆయనను పేర్ల శరత్‌చంద్ ఘనంగా సత్కరించారు. అదేవిధంగా ఎంపితో పాటు విచ్చేసిన వైసిపి కృష్ణ, గుంటూరు, ఎన్‌టీఆర్ జిల్లాల రీజినల్ కో ఆర్డినేటర్, మాజీ శాసనసభ్యుడు మర్రి రాజశేఖర్‌కు, ఆరాఫౌండేషన్ అధినేత ఆరా మస్తాన్‌కు శాలువాలు కప్పి శరత్‌చంద్ కుటుంబసభ్యులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో దశరధరామయ్య, మానుకొండ లక్ష్మణ, ఎంవి రత్నారెడ్డి, షేక్ మస్తాన్, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక సేవలో విరాజిల్లుతున్న చిరుమామిళ్ల గ్రామం

**నాదెండ్ల, డిసెంబర్26, ప్రభాతవార్త:** మండలంలోని చిరుమామిళ్ల గ్రామం సోమవారం హరేరామ, హరేకృష్ణ నామస్మరణతో మారుమ్రోగింది. గ్రామం అంతటా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొన్నది. గత రెండు సంవత్సరాలుగా



గోసేవ చేస్తున్న మోరా వెంకట హనుమాన్ రెడ్డి కుటుంబం గ్రామ ప్రజల సహకారంతో ఇస్కాన్,కొండవీడు గోశా లలో ఉన్న గోవులకు, పశుగ్రాసం, మరియు కోతులకు ఆహారంగా అరటికాయలు అందించి సేవ చేస్తున్నారు. సోమవారం గ్రామంలో 40 మంది భక్త బృందంతో హరే రామ, హరేకృష్ణ సంకీర్తన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొని సంకీర్తన చేశారు.

# వంగవీటి మోహన్‌రంగా విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

**సత్తెనపల్లి, డిసెంబర్ 26 ప్రభాతవార్త :** రంగా అభిమాన సంఘాల ఆధ్వర్యంలో వంగవీటి మోహన్‌రంగా 34వ వర్ధంతిని పురస్కరించుకొని వంగవీటి మోహన్‌రంగా విగ్రహం ఏర్పాటు కొరకు భూమిపూజ కార్యక్రమం సోమవారం జరిగింది. అనంతరం 34వ జయంతి సభ జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ కంభాల వీరబాబు, గంధం కోటేశ్వరరావులు పాల్గొని రంగా సేవలను కొనియాడారు. రంగా వర్ధంతి సందర్భంగా వృద్ధులకు, వికలాంగులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రంగా అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీశెట్టి పార్థసారధి, బిసి నాయకులు తిరువాయిపాటి ఆంజనేయులు, నీలం ప్రసాద్, అన్నం శ్రీనివాసరావు, గాదె సాంబశివరావు, అంబటి నారాయణ, చెంచయ్య, రామిశెట్టి రంగయ్య, దేవిశెట్టి అనంత నాయుడు, కిలారి ఆంజనేయులు, తోట శ్రీనివాసరావు, సాదా మంగయ్య పాల్గొన్నారు.

# ఘనంగా వంగవీటి మోహన్‌రంగా వర్ధంతి వేడుకలు

**సత్తెనపల్లి, డిసెంబర్ 26 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాజుపాలెంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో స్వర్గీయ వంగవీటి మోహన్‌రంగా వర్ధంతి కార్యక్రమాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వర్గీయ వంగవీటి మోహన్‌రంగా ప్రజల కోసం చేసిన మంచి పనులను ఆయా కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వంగవీటి మోహన్‌రంగా అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమస్యలపై పట్టించుకోని పంచాయతీ సర్పంచ్ కమిటీ

**వట్టిచెరుకూరు, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** మండల పరిధిలోని చమళ్ళమూడి గ్రామంలో మంచినీటి శుద్ధి ఇసుక బావులు ఎన్నో సంవత్సరాలుగా పూర్తిస్థాయిలో మరమ్మత్తులకు నోచుకోని పరిస్థితి. తాగునీటి అవసరాలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న గ్రామస్థుల కొరకు ఒక దాత సుజల స్రవంతి పథకం ద్వారా వాటర్ ప్లాంట్ నిర్మించగా, తాగునీటి అవసరాలను తీరుస్తూ గ్రామస్తులకు ప్లాంట్ మూలాధారమైంది. అప్పట్లో పంచాయితీ ఆధ్వర్యంలో నిర్వహణ జరగగా, కాలక్రమంలో వాటర్ ప్లాంట్ స్థలం, నిర్వహణ



బాధ్యతలురెండూ ఎండోమెంట్ అధికారుల ఆధ్వర్యంలోకి వెళ్ళాయి. అప్పటినుంచి ప్లాంట్ ద్వారా వచ్చే మొత్తం ఆదాయం ఎండోమెంట్ పరిధిలోనికి వెళ్తున్నా ప్లాంట్ వినియోగ కరెంట్ బిల్లు మాత్రం పంచాయతీ అధికారులు కడుతున్నట్లు గ్రామస్థులు తెలిపారు. ఎండోమెంట్ పరిధిలో దాదాపుగా 300ఎకరాల పైచిలుకు సేద్యపు భూములు ఉండి లక్షల్లో ఆదాయం వస్తున్నా, గుడికి, చెరువులకు అభివృద్ధి కమిటీలు ఉన్నా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఉదయం 10.30గంటలు దాటితే వాటర్ ప్లాంట్‌కు వేసిన తాళాలు దర్శనమిస్తాయి. ప్రతిరోజు సాయంత్రం 4గంటల వరకు అదే పరిస్థితి. పొలాలకు వెళ్ళి వచ్చే రైతులు ఇళ్ళల్లో మంచినీళ్ళు అయిపోతే సాయంత్రం వరకు ఆగాల్సిందే. మంచినీటి చెరువుల చుట్టూ ఫెన్సింగ్ కూడా వేయలేని పరిస్థితుల్లో ఉన్నారంటే ఎండోమెంట్ అధికారుల వైఫల్యం ఎంతవరకు ఉందో తెలుస్తుంది. గ్రామస్తుల సమస్యలపై పంచాయితీ సర్పంచ్ కమిటీ ఏమి చేస్తున్నట్లు? ఎండోమెంట్ అధికారులను నిలదీస్తున్నారా? లేదా? అన్నదానిపై సందిగ్ధం వీడటం లేదని గ్రామస్తులు తెలిపారు. మంచినీటి సమస్యపై సంబంధిత అభివృద్ధి కమిటికి, ఎండోమెంట్ అధికారికి తెలియజేసినా పట్టించుకోవడం లేదని వాటర్‌ప్లాంట్‌కు కాయిన్ బాక్స్ సిస్టం పెడితే సమస్య నుంచి బయట పడతామని ఆశాభావం వ్యక్తంచేశారు. చెరువుల చుట్టూ ఫెన్సింగ్ లేకపోవడంతో సాయంత్రం వేళల్లో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు వాపోయారు.

# శేకూరులో ఐఏఎస్ గురుకుల విద్యాలయం

**తెనాలి, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** తెనాలికి 13కిలోమీటర్ల దూరంలోని పొన్నూరు నియోజకవర్గం, శేకూరు గ్రామంలో ఐఏఎస్ గురుకుల విద్యాలయాన్ని ప్రారంభిస్తున్నట్లు ఐఆర్‌ఎస్ అధికారి పి.శివ అచ్చయ్య అన్నారు. సోమవారం స్థానిక కుమార్ పంప్స్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 9వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన బాల బాలికలకు



ఐఏఎస్, ఐపిఎస్, ఐఆర్‌ఎస్, సివిల్ సర్వీసులకు ఎంపిక చేసేందుకు తాము గురుకల విద్యాలయాన్ని జనవరి నుడి ప్రారంభిస్తున్నామని, సిఫార్సులు, రికమండేషన్లు ఏమీ లేకుండా కేవలం మెరిట్ ఆధారంగా విద్యార్థులను ఎంపిక చేసుకుంటామన్నారు. 9, 10, ఇంటర్మీడియట్, డిగ్రీ తమ వద్దే పూర్తి చేసే విధంగా ఏర్పాట్లు చేశామన్నారు. ఈ విధ్య పూర్తయ్యాక చివరి సంవతసరం ఐఏఎస్ సంవత్సరంగా తాము పరిగణనలోనికి తీసుకున్నామని, మొత్తం 8ఏండ్ల కాలంలో సివిల్ సర్వీస్‌కు ఎంపికయ్యే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దామన్నారు. తమ వద్ద చేరగోరే విద్యార్థులు కేవలం శాఖాహారం తీసుకోవాలని సెల్ ఫోన్లు అంగీకరించబడవని, అత్యావసర సమాయాల్లో ఒకటి రెండు రోజులు మినహా సెలవులు మాత్రమే ఇస్తామని అంతకుమించి ఇచ్చే ప్రసక్తి లేదన్నారు. భారతదేశంలో ఇప్పటివరకు ఒకే వివేకానందుడు ఉన్నారని, తమ ప్రయత్నంలో సివిల్ సర్వీస్‌కు ఎంపికైన ప్రతి ఒక్కరూ వివేకానందుడు అవుతాడన్నారు. తన 39ఏళ్ళ అనుభవంలో సమాజానికి మంచి చేయాలనే ఉద్దేశ్యంతో ఈ మహాయజ్ఞం తలపెట్టామన్నారు. దీన్ని ఛాలెంజ్‌గా తీసుకొని ముందుకు వెళుతున్నామని, ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. కుమార్ పంప్స్ అధినేత కొత్త సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు శేకూరులో రెండెకరాల స్థలం ఏర్పాటు చేయడం జరిగిందని తెనాలి ప్రాంతవాసులు గర్వంగా చెప్పుకునేందుకు తాను ముందుకు రావడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఇందులో చేరగోరే ప్రతిఒక్కరు దేశ సౌభాగ్యానికి దోహద పడతారని ఆశిస్తున్నానని అన్నారు. సమావేశంలో కె.హరికుమార్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి రూపొందించిన బ్రోచర్‌ను వారు ఆవిష్కరించారు.

# స్పందనలో 16 అర్జీల స్వీకరణ

**విజయవాడ కార్పొరేషన్, డిసెంబరు 26, ప్రభాతవార్త**

నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ రూంలో మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమీషనర్ స్వప్నిల్




దినకర్ పుండ్కర్‌లు సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి 16 అర్జీలను స్వీకరించారు. అర్జీదారుల సంతృప్తే లక్ష్యంగా, సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారం చూపాలని ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఇంజనీరింగ్-6, పట్టణ ప్రణాళికా విభాగం-5, యుసిడి-3, పబ్లిక్ హెల్త్ విభాగం-1, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్-1 అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో అదనపు కమీషనర్(జనరల్) శ్యామల, చీఫ్ ఇంజనీర్ యం.ప్రభాకరరావు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.రత్నావళి, ప్రాజెక్ట్ ఆఫీసర్(యుసిడి) శకుంతల, జాయింట్ డైరెక్టర్ (అమృత్)డాక్టర్ కెబిఎన్ఎస్ లత, సిటీ ప్లానర్ జివిజిఎస్‌వి ప్రసాద్, ఏడిహెచ్ శ్రీనివాసు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వాహనాల తనిఖీ, ఆపై అవగాహన కల్పించిన ఎస్సై

**ఎ కొండూరు, డిసెంబరు 26, ప్రభాత"వార్త" :** ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ కాంతిరాణా టాటా ఆదేశాల మేరకు విజయవాడ - తిరువూరు జాతీయ రహదారి-30పై ఎ కొండూరు మండలం చీమలపాడు జంక్షన్‌లో సోమవారం సాయంత్రం ఎస్సై రాజులపాటి అంకారావు, సిబ్బంది బాషాతో పాటు వాహనాల తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ తనిఖీలో పత్రాలు, లైసెన్స్ సక్రమంగా లేని వాహనదారులకు జరిమానా విధించడం, అలాగే వారికి అవగాహన కల్పించినట్లు ఎస్సై అంకారావు తెలిపారు.



# ఉచిత వైద్యశిబిరాలను సద్వినియెగం చేసుకోండి

**పోలవరం (చాట్రాయి)డిశంబరు26, ప్రభాతవార్త** నిరుపేదల గురించి స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పోలవరం సహకార సంఘం అధ్యక్షులు చెలికాని సత్యధర్మారావు అన్నారు. మండలంలో పోలవరం గ్రామంలో లయిన్స్‌క్లబ్ మరియు గిఫర్డ్ మెమోరియల్ హస్పటల్ (అమెరికన్ ఆసుపత్రి) ఆద్వర్యంలో ఉచిత కంటి వైద్య శిభిరం ఏర్పాటు చేయగా ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది పేదలు గ్రామీణ ప్రారంతాలలో వైద్య సేవలు అందకపోవటం వల్ల కళ్లను కోల్పోతున్నారని అందువల్ల ఈ శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. అయితే ఈ శిబిరానికి 100 కళ్ల పరిక్షలు చేయించుకోగా 42మంది ఆపరేషన్లుకు ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఆపరేషన్లు కూడా ఉచితంగా చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్.పి.టి.సి. చెలకాని అనూష, యువనాయకుడు శ్రీరామ్, వైద్యులు జెమ్మద్ షాహీన్, లయిన్స్ క్లబ్ సభ్యులు జె.రంగారెడ్డి, రామశేషు, బి.వేంకటేశ్వరరావు, మధుసూధనరావు తదితరులు పాల్గొన్నారు.



# జగనన్న పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లండి

## ఎమ్మెల్యే మేకా ప్రతాప్ అప్పారావు

**బూరుగుగూడెం(చాట్రాయి)డిశంబరు26, ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన భాద్యత నాయకులకు కార్యకర్తలపై ఉందని అన్నారు. మండలంలోని బూరుగుగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ



జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను 98శాతం నెరవేర్చారని ఈ విషయం ప్రజల్లోకి వెళ్లాలని, ఇంకా ఎవరైనా మిగిలి ఉంటే వారికి కూడా అందించాల్సిన భాద్యత తీసుకోవాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డిని మరోసారి చూడాలని ఇందుకు ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల్లా పనిచేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రస్తుతం గృహనిర్మాణం ముమ్మరంగా జరుగుతోందని ఇల్లు లేని ప్రతి ఒక్కరికీ ఇల్లు మంజూరు అయిందా లేదా అనే విషయాన్ని కూడా తెలుసుకొని మంజూరు చేయించాలని అవసరం ఉందని చెప్పారు. ప్రతి ఇంటికీ పథకాలు అందించాలని దీనికి పార్టీలతో సంబంధం లేదని అన్నారు. ద్వాక్రా మహిళలకు అందిన పథకాలను గురించి వివరించి పార్టీ కార్యక్రమాల పట్ల ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని కోరారు. గడగడపు కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో విజయవంతం కావాలని ఏ గ్రామంలో జరిగినా మండలంలో అందరూ నాయకులు పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి, ఎం.పి.పి. లంకా నిర్మల, మాజీ ఎం.పి.పి. దేశిరెడ్డి హైమావతి, దామెర ప్రసాద్ బాబు, కారంగుల శ్రీనివాసరావు, పామర్తి నాగేశ్వరరావు, పుచ్చకాయల అప్పిరెడ్డి, మిద్దె బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కొర్నెపాడులో ఇదేం ఖర్మరా రాష్ట్రానికి నిరసన కార్యక్రమం

**వట్టిచెరుకూరు, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** ప్రజా సమస్యలపై సమర శంఖం పూరించిన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా "ఇదేం ఖర్మరా రాష్ట్రానికి " నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయి. ప్రత్తిపాడు నియోజకవర్గంలో కో-ఆర్డినేటర్ మాకినేని పెద్దరత్తయ్య అధ్యక్షతన వట్టిచెరుకూరు మండల పరిధిలోని కొర్నెపాడు గ్రామంలో




సమస్యలపై నిరసన కార్యక్రమం జరిగింది. మండల వ్యాప్తంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని పలు వీధుల్లో కాలినడకన ఇంటింటికి తిరుగుతూ, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు ఒక్కొక్కటిగా ప్రజలకు వివరించి అవగాహన కలిగించారు. నిరుద్యోగ సమస్య, అడ్డగోలుగా నిత్యావసర ధరలు, మద్యపానం, మాదకద్రవ్య సమస్య, తాగునీటి సమస్య, కుంటుబడిన అభివృద్ధి, ఇసుక మాఫియా, అవినీతి, మహిళల భద్రత, కరెంటు సమస్య, దుర్భరమైన రోడ్లు, నిధుల దుర్వినియోగం, గిట్టుబాటు ధరలు, రాజధాని రాజకీయాలు, నిలకడలేని పాలన వంటి 14సమస్యలపై ప్రజల అభిప్రాయాలు సేకరించి, అవగాహన కలిగించినట్లు మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు మన్నవ పూర్ణచంద్రరావు తెలియజేశారు.

# పట్టణంలో ఘనంగా వంగవీటి రంగా 34వ వర్ధంతి వేడుకలు

**చిలకలూరిపేటటౌన్ డిసెంబర్26, ప్రభాతవార్త:** పట్టణంలో వంగవీటి రంగా 34వ వర్దంతి కార్యక్రమాలను పలు రాజకీయపార్టీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రంగా విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో........** పేద ప్రజల రక్షకుడు వంగవీటి రంగా చిరస్మరణీయుడు అని అన్నారు. భూస్వాములు పెత్తందారి దోపిడినుంచి దాడులనుంచి రక్షణ కవచంగా నిలిచాడనాడని, జైలు జీవితం గడుపుతూ చట్టసభకు ఎన్నికైన ఏకైక దక్షిణ భారతీయుడు వంగవీటి మోహన్‌రంగా అని కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ యం రాధాకృష్ణ అన్నారు. డి మార్ట్ వద్దనున్న వంగవీటి రంగా విగ్రహానికి పూలమాలవేసి నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ బేతంచర్ల రామకోటేశ్వరరావు, గోవిందు శంకర శ్రీనివాసన్, ఎం ప్రసన్న, చేరెడ్డి శ్రీరాంరెడ్డి, దార్లరాజు, అల్లం సుబ్బారావు, గొట్టిపాటి మోహన్‌రావు, మిరియాల వెంకటరత్నం, దాసరి శ్యాంబాబు, సుంకర హరిబాబు, పాలెపోగు దానియెల్, సాగి మల్లిఖార్జునరావు, తాళ్లూరి నాగేశ్వరరావు, సాగి నరసింహరావు, కొండెపోగు ఐజయ్య, షేక్ నస్రుద్దిన్, భాష, జిల్లిబోయిన అమర్, మహమ్మద్, రఫీ, ఈశ్వర్, అంకరాజు, సాంబశివనాయక్, శ్రీనాథ్, ఉమర్‌అలి, కొండలు, ఆదినారాయణ తదితర కార్యకర్తలు పాల్గొని నివాళులు అర్పించారు.

**జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి తోట రాజారమేష్ ఆధ్వర్యంలో........** జనసేన పార్టీ ఆధ్వర్యంలో విశ్వనాథ్ సెంటర్‌లో ఉన్న వంగవీటి మోహన్‌రంగా విగ్రహానికి పూలమాలవేసి నాయకులు నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా తోట రాజారమేష్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి రంగా అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పఠాన్ ఖాదర్‌భాష, మునీర్‌హసన్, లీలాకిషోర్, స్టీల్ అంజి, జానీభాష, అచ్చుకోల శేషు, వెంకటస్వామి, సాంబ, మోహన్, తోట వెంకట కోటేశ్వరరావు, కరిముల్లా, నరేంద్ర, తన్నీరు శ్రీను, హేమలేశ్వరరావు, ఆఫ్రోజ్, రామారావు, షేక్ కరిముల్లా, పనుసులేటి సాయి, రవి, కిషోర్, వీర మహిళ కోటేశ్వరమ్మ, మరియు కార్యకర్తలు పాల్గొని నివాళులు అర్పించారు.

**జనసేన పార్టీ నాయకుడు పెంటేల బాలాజీ ఆధ్వర్యంలో..................**

స్వర్గీయ వంగవీటి రంగా 34వ వర్దంతి సందర్బంగా స్దానిక విశ్వనాథ్‌సెంటర్ వద్దనున్న వంగవీటి మోహన్‌రంగా విగ్రహనికి జనసేన నాయకుడు పెంటేల బాలాజీ తదితర నాయకులు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా బాలాజీ మాట్లాడుతూ వంగవీటి రంగాను కేవలం కాపు కులం ఓట్లకోసం పార్టీలు వాడుకున్నారన్నారు. నిజంగా రంగాగారిని స్మరించే హక్కుకుడా ఆయాపార్టీలకు లేదన్నారు. రంగా గారు నిజమైన ప్రజానాయకుడు అన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా ప్రోగ్రామ్స్ కమిటి సభ్యుడు అచ్చుకోల బ్రహ్మస్వాములు, లీగల్‌సెల్ కార్యదర్శి రామాంజనేయులు, పట్టణ నాయకులు అరుణ్, గణేష్, యస్‌ఆర్, సాయి, తదితర జనసైనికులు పాల్గొని నివాళులు అర్పించారు.

**కాపుసంఘం ఆధ్వర్యంలో...........**

కాపు సంఘం ఆధ్వర్యంలో చీరాలరోడ్‌లో ఉన్న బాపూజి వృదాశ్రమంలో ముందుగా వంగవీటి రంగా చిత్రపటానికి పూలమాలవేసి సంఘ నాయకులు నివాళులు అర్పించారు. అనంతరం వృద్దులకు రొట్టెలు, పండ్లు పంపిణీ నిర్వహించారు. ఈ సందర్బంగా కాపు సంఘ నాయకుడువూసా రమేష్ మాట్లాడుతూ వంగవీటి రంగా పోరాట స్ఫూర్తిని ప్రసంసించారు. రంగా ఆశయాలకోసం పోరాడతామని తెలిపారు. అనంతరం కాపు నాయకుడు వూసా ఆదిశేషు ఆశ్రమానికి నిత్యావసర వస్తువులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఇర్రి రాఘవ, ఏడుకొండలు, ఉయ్యూరి నరసింహరావు, పి పరమేష్, చెన్నంశెట్టి రాజ, ఇంటూరి నాగేశ్వరరావు, వెజెండ్ల సుబ్రహ్మణ్యం, ఎస్‌ఆర్ టైలర్ నాగరాజు, మరియు ఇతర కాపునాయకలు పాల్గొని నివాళులు అర్పించారు.









# జన్మభూమికి "తానా ఫౌండేషన్ " చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయం

## : మాజీమంత్రి ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,డిసెంబర్26,ప్రభాతవార్త:** జన్మభూమికి "తానా ఫౌండేషన్" చేసు ్తన్న సేవా కార్యక్రమాలు అభినందనీ యమని మాజీమంత్రి,రాష్ట్ర టిడపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. సోమవారం విజయవాడ చౌటౌట్ పల్లిలో ఎర్పాటు చేసిన మెడికల్ క్యాంపులో ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ తెలుగువారిగా అమెరికా వెళ్లి అక్కడ స్దిరపడి



జన్మభూమి రుణం తీర్చుకుంటున్న తానా సభ్యులు అభినందనీయులని అన్నారు. తానా చేస్తున్న సహాయ సహకారాలు విద్యా,వైద్య రంగాలతో పాటు వ్యవసాయ రంగానికి కూడా విస్తరించాలని సూచించారు. రైతు మనుగడే ప్రశ్నార్ ధకంగా మారిందని ఆయన ఆవే దన వ్యక్తం చేశారు.రైతు సోదరులకు తానా అండగా నిలబడాలని ఆయన కోరారు. అనంతరం ప్రత్తిపాటిని తానా ఫౌండేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో తానా సభ్యులతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా టిడిపి నాయకుడు షేక్ జానీకి కేక్ జన్మదిన వేడుకలు

**చిలకలూరిపేట,డిసెంబర్26,ప్రభాతవార్త:** టిడిపి యువనాయకుడు షేక్ జానీ జన్మదిన వేడుకలు ప్రత్తిపాటి స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం పట్ట ణంలోని ప్రత్తిపాటి స్వగృహంలో వంకాయలపాడు గ్రామానికి చెందిన టిడిపి గ్రామ యూత్ నాయకుడు షేక్ జానీచే మాజీమంత్రి,రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు కేక్ కట్‌చేయించి జానీచే కేక్ తినిపించారు.అనంతరం జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# మిర్చి రైతులకు పరిహారం చెల్లించాలి

**చిలకలూరిపేట,డిసెంబర్26,ప్రభాతవార్త:** ఇటీవల మండలాలలో కురిసిన అధిక వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయారని, ప్రభుత్వం వెంటనే పరిహారం చెల్లించి ఆదుకోవాలని టిడిపి మహిళా నేతలు అన్నారు. సోమవారం మండలంలోని బొప్పూడి గ్రామంలో టిడిపి అధినేత నారా చం ద్రబాబునాయుడు, మాజీమంత్రి ప్రత్తిపాటి ఆదేశాల మేరకు పార్టీ ఆధ్వర్యంలో " మాటా-మంతి" కార్యక్రమం నిర్వహించారు. బొప్పూడి పొలాలలో రైతులను పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.



వారికి మాటామంతి కరపత్రాన్ని అందచేశారు. ఈ సందర్బంగా టిడిపి రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి జరీనా సుల్తానా మాట్లాడుతూ రైతులను ఆదుకునే ఉద్దేశం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి లేదన్నారు. వెంటనే పంట నష్టపోయిన మిర్చిరైతులను ఆదుకోవాలని డిమండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళ అధ్యక్షు రాలు అమరా రమాదేవి, ప్రధాన కార్యదర్శి పోపూరి లక్ష్మీ, నియోజకవర్గ మహిళా ఉపాధ్యక్షురాలు చెన్నంశెట్టి పద్మ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని జగన్ అప్పులకుప్పగా మార్చాడు

## : మండల టిడిపి అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ

**నాదెండ్ల,డిసెంబర్26,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చాడని తెలుగుదేశం పార్టీ నాదెండ్ల మండల అధ్యక్షుడు బండారుపల్లిసత్యనారాయణ ఆరో పించారు. ఆదివారం రాత్రి మండలంలోని సాతులూరు గ్రామంలో టిడిపి ఆధ్వర్యంలో నిర్వహించిన " ఇదేంఖర్మ ఈ రాష్ట్రానికి" కార్యక్రమం లోపాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ ఇదేంఖర్మ క్యాలెండర్‌ను పంపిణీ చేశారు. గ్రామప్రజలను అడిగి సమస్యలను



తెలుసుకున్నారు. వైసిపి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధా నాలను ప్రజలకు తెలియపరిచి వారి సమస ్యలను నమోదు చేసుకున్నారు. ఈ సందర్బంగా సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలను దోచుకొని వచ్చిన సోమ్మును దాచుకోవడమే వైసిపి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని దారుణమైన పరిస్దితులలో ప్రభుత్వం ఉందన్నారు. రాష్ట్రాన్ని అన్నివిధాల అభివృద్ధి చేయాలంటే మళ్లి చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలని తెలుగుదేశం పార్టీని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాదెండ్ల,తదితర మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రత్తి,మిర్చి రైతులను ఆదుకోండి

## : జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించిన తెలుగురైతు నాయకులు

**చిలకలూరిపేట,డిసెంబర్26,ప్రభాతవార్త:** వేలకోట్ల రూపాయిలు ఖర్చుచేసి మోటార్లు కొనుగోలు చేసేబదులు ఆదే ఖర్చును వ్యవసాయానికి వినియోగించి రైతులను ఆదుకోవాలని తెలుగురైతు నాయకులు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్‌కు వినతిపత్రం ఇచ్చి రైతుల సమస్యలను వివరించారు. రైతుల సమస్యలపై జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ సానుకూలంగా స్పందించారు. అనంతరం కోటబజార్ వెనుకవైపు ఉన ్న విద్యుత్ కార్యాలయంలో ఇన్‌చార్జి అధికారికి వినతిపత్రం అందించారు. ఈ సందర ్భంగా తెలుగురైతు



నాయకులు మాట్లాడుతూ పొలాలకు విద్యుత్‌మీటర్లు బిగించమని ఆదేశించినప్పటికి పక్క రాష్ట్రం ఆ నిర్ణయాన్ని వ్యతిరేకించిందన్నారు. కానీ ముఖ్యమంత్రి జగనో ్మహన్‌రెడ్డి మా త్రం పొలాలకు మీటర్లు బిగించి రైతు మెడలకు ఉరితాడు బిగించే ప్రయాత్నాలు చేస్తున్నట్లు వారు అన్నారు. ఆలాగే మిర్చి, పత్తి రైతులకు న్యాయం చేయాలని డిమండ్‌చేశారు. రైతులను ఆదుకోని పక్షంలో రాబోయే ఎన్నికలలో రైతులందరూ సమైక్యంగా జగన్ ప్రభుతా ్వనికి బుద్ది చెపుతారన్నారు. ఇప్పటి వరకూ ఎకరాకు కౌలు కాకుండా రూ 20వేల వరకు పెట్టుబడి అయిందన్నారు. రైతులను ఆదుకోకపోవడం దుర్మార్గమన్నారు. ఈ కార్య క్రమంలో నరసరావుపేట టిడిపి ఇన్‌చార్జి డాక్టర్ చదలవాద అరవింద్‌బాబు, పల్నాడు జిల్లా తెలుగురైతు అధ్యక్షుడు మద్దూరి వీరారెడ్డి, రాష్ట్ర తెలుగురైతు అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్ధన్‌బాబు, కార్యదర్శులు కోమటినేని శ్రీనివాసరావు, రాష్ట్ర తెలుగురైతు నాయకుడు గుర్రం నాగపూర్ణచంద్ర రావు, ముంద్రు సుబ్బారావు, కడియంకోటి సుబ్బారావు, తెలుగురైతు నాయకులు రావిపాటి నాణయ్య, మక్కెన ఆంజనేయులు, భాష్యం ఆంజనేయులు, బచ్చుఅంజి రెడ్డి, అంబటి సోంబాబు, లింగరామయ్య, యర్ర వెంకటనారాయణ, దగ్గుపాటి లింగయ్య, ముత్తినేని నాగేశ్వరరావు, కృష్ణప్రసాద్, యడ్లపల్లి ఆదినారాయణ, అచ్చుల బాలనాగయ్య, వెంకట్రావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# కాపుల అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి రంగా

**మాచర్ల, డిసెంబరు 26 ప్రభాతవార్తః** కాపుల అభివృద్ధికి ఎంతగానో కృషి చేసిన వ్యక్తి వంగవీటి మోహన్‌రంగా అని ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలో కాపు నేత రామిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యాన నిర్వహించిన రంగా వర్ధంతిలో ఎమ్మెల్యే పీఆర్కే పాల్గొన్నారు. పార్కు సెంటర్లో రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగా ఎంతో పట్టుదల ఉన్న వ్యక్తన్నారు. కాపులు ఐక్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి, మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, శ్రీనివాసశర్మ, రామిశెట్టి వెంకటేశ్వర్లు, యరబోతుల శ్రీను, ఆకుల శ్రీనివాసరావు, గడ్డం మల్లయ్య, లెనిన్‌బాబు, ఉప్పలపాడు జాని, కరిముల్లా మేస్త్రీ, జలీల్, ఎక్స్ కరిముల్లా, గడియారం సుభాని, దస్తగిరి, డాక్టర్ జింకల నాగేశ్వరరావు యాదవ్, బిజ్జం సుధాకరరెడ్డి, దొండేటి పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రంగా తెగింపును యువత ఆదర్శంగా తీసుకోవాలి

**మాచర్ల, డిసెంబరు 26 ప్రభాతవార్తః** వంగవీటి మోహన్‌రంగా తెగింపును యువత ఆదర్శంగా తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన రెంటచింతలలో నిర్వమించిన రంగా వర్ధంతిలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. 1988లో రంగా కిరాయి మూకల చేతిలో హత్యకు గురయ్యారన్నారు. ఆయన ప్రాణ త్యాగ ఫలితంగానే 1989లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిందన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో రాగిడి ప్రతాపబాబు, షేక్‌బాబు, గాదె పుల్లారెడ్డి, జీవీ సత్యనారాయణ, జాకబ్‌రాజు, కోటయ్య, తులసినాయక్, కొమ్ము జాన్, కోటిరెడ్డి, చలమయ్య, గౌరీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వంగవీటి మోహన్‌రంగ వర్ధంతి

**దుర్గి, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** వంగవీటి మోహన్‌రంగ వర్ధంతిని సోమవారం దుర్గిలో ఘనంగా నిర్వహించారు. వేణుగోపాలస్వామి దేవాలయ సమీపంలో ఉన్న రంగా విగ్రహానికి పలువురు ఆయన అభిమానులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. వంగవీటి మోహన్‌రంగా ఒక మతానికో, ఒక కులానికో, ఒక వర్గానికో చెందిన వ్యక్తి కాదని ఆయన అందరివాడని ఆయన అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు ఎగటీల బుచ్చిబాబు, ఎంపిటిసి సభ్యులు కటకం గోపాల్, బిజెపి మండల కన్వీనర్ వెలిదండి శ్రీనివాసరావు, చలువాది సత్యనారాయణ, శెట్టిపల్లి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# మాణిక్యరావుకు నివాళులర్పించిన ఎమ్మెల్యే పీఆర్కే

**మాచర్ల, డిసెంబరు 26 ప్రభాతవార్తః**

రెంటచింతల మండల ఎంపీటీసీ పాముల సంపూర్ణమ్మ భర్త మాణిక్యరావు సోమవారం అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డిలు రెంటచింతలకు చేరుకున్నారు. మాణిక్యరావు భౌతికకాయం వద్ద నివాళులర్పించారు. అనంతరం మాణిక్యరావు కుటుంబసభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# ఘనంగా కాకాని సెంటర్‌లో రంగా వర్ధంతి

**పెదకాకాని,డిసెంబర్27,ప్రభాతవార్త:** పెదకాకాని సెంటర్ నందు ఘనంగా మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహన్‌రంగా వర్ధంతి కార్యక్రమాని పెదకాకాని కాపుసంఘం నాయకులు అధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమాంలో వై.యస్.ఆర్.సిపి నాయకుడు శ్యాము పాల్గొని ఈసందర్భంగా మాట్లాడుతు బడుగు.బలహిన వర్గాల కోసం అహర్నిశిలు శ్రమించారాని ,ప్రజలకోసం, పేదలకోసం అనగారిన వర్గల కోసంపని చేయటాని జీర్ణించుకో లేక కొందరు వ్యక్తులు హత్యచేశారని అన్నారు,నమ్మి వచ్చిన వారి కోసం తనశక్తి వంచన లేకుండా పనిచేసేవారని,మనం కూడ రంగా ఆశయాలకోసం పాటుపడాలని తెలిపారుఈకార్యక్రమంలో జనసేనమండల అధ్యక్షుడు విరెళ్ల వెంకటేశ్వరరావు,బండారు అప్పారావు,గుమ్మడి సత్యనారయణ,జనసేనగ్రామఅధ్యక్షుడు మండలనేని శ్రీనువాసు,వై.సి.పి.నాయకుడు బందెల ఉదయశంకర్‌ఆలపాటి రాఘువ,తడవర్తికోటేశ్వరావు,రంగా అభిమానులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# భారత కమ్యూనిస్ట్ పార్టీ 98వ వార్షికోత్సవ వేడుకలు

**చిలకలూరిపేట,డిసెంబర్26,ప్రభాతవార్త:** భారత కమ్యూనిస్ట్ పార్టీ 98వ వార్షికోత ్సవ వేడుకలను పట్టణంలో సిపిఐ నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగాపార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ ఏరియా కార్యదర్శి నాగభైరు సుబ్బాయమ్మ మాట్లాడుతూ పీడిత,భాదిత ప్రజల కోసం వారి సమస్యలు, వారి హక్కుల సాధనకోసం సిపిఐ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. అనంతరం పట్టణంలో పలు సెంటర్లలో 17 పార్టీ జెండాలని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలోఎపి రైతుసంఘం జిల్లాఅధ్యక్షుడు తాళ్లూరి బాబూరావు,ఏఐటియుసి అధ్యక్ష,కార్యదర్శులు పేలూరి రామారావు,దాసరి వరహాలు,మద్దుకూరి రవీంద్రబాబు, కాసాసాంబయ్య,బి లలితకుమారి, శివలీల, నాయుడు శివ, తన్నీరు వెంకటేశ్వర్లు, ఖాదర్‌వలి, సురభీరాజు, బొంతా భగత్‌సింగ్, ఆరాధ్యుల రామకృష్ణ, సిహెచ్ నాగేశ్వరరావు, గూడూరి సుబ్బాయమ్మ, తోట నరసింహ, కరణం కోటేశ్వరరావు, తంగిరాల జీవరత్నం, బొంతా శేషయ్య, గాత్రం నాగయ్య,స్టాలిన్, తదితరులు పాల్గొన్నారు.



# 31న మున్సిపల్ కౌన్సిల్ ప్రత్యేక సమావేశం

**చిలకలూరిపేట,డిసెంబర్26,ప్రభాతవార్త:**

ఈనెల 31వ తేదీన మున్సిపల్ కౌన్సిల్ ప్రత్యేక సమావేశం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పురపాలక సంఘం శ్రీ మైలవరపు గుండయ్య మున్సిపల్ కౌన్సిల్ హాల్‌నందు ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పురపాలక సంఘంనకు సంబందించి 2022-23 సంవత్సరమునకు సవరించిన ఆదాయవ్యయ అంచనాలు, మరియు 2023-24 సంవత్సరంనకు సంబందించి ఆదాయవ్యయ అంచనాలతో తయారుచేసిన బడ్జెట్‌ను కౌన్సిల్ ఆమోదానికి ఉంచుతున్నట్లు వారు తెలిపారు. కావున ఈ సమావేశమునకు సభ్యులందరూ హాజరు కావలసినదిగా కోరారు.

# మహోన్నత వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి రంగా

**గురజాల, డిసెంబరు 26 ప్రభాతవార్తః**

మహోన్నత వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి వంగవీటి మోహనరంగా అని, అందుకే ప్రజల హృదయాల్లో సుస్థిరస్థానం సంపాదించుకున్నారని కాపు యువసేన అధ్యక్షుడు కర్ణా శ్రీను, జనసేన జిల్లా కార్యదర్శి బడిదెల శ్రీనివాసరావులు అన్నారు. సోమవారం పట్టణంలో రంగా వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో రంగా విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ జరిపారు. రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రంగా స్ఫూర్తితో యువత ముందుకు సాగాలన్నారు. ఆయన్ను కోల్పోవడం రాష్ట్రానికి తీరని లోటన్నారు. అనంతరం పులిహోర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గంగవరం మాజీ సర్పంచ్ చలవాది నారాయణ, జనసేన గురజాల అధ్యక్షుడు ఉప్పిడి నరసింహారావు, సాంబ, జక్కా సత్యం, వెంకట్రావు, రంగనాయుడు, వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, గురవయ్య, వేణు, చవకాల వెంకటనారాయణ, వెంకటేష్, శివ, అనిల్, కె శివ, యల్లయ్య, గోపి, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.



# వైసీపీ ప్రభుత్వంపై ప్రజల్లో తిరుగుబాటు మొదలైంది

**గురజాల, డిసెంబరు 26 ప్రభాతవార్తః** త్వరలోనే టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు సారథ్యంలో 50 వేల మందితో మాచర్లలో సభ నిర్వహిస్తామని, దమ్ముంటే ఆపండి అంటూ మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు సవాల్ విసిరారు. పట్టణంలోని సబ్‌జైల్లో రిమాండ్‌లో ఉన్న టీడీపీ కార్యకర్తలను ఆయన పరామర్శించి అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈనెల 16వ తేదీన మాచర్లలో తమ పార్టీ నేతలు ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహిస్తుంటే వైసీపీ గూండాలు దాడులకు దిగారన్నారు. తమ పార్టీ కార్యకర్తలపై దాడి చేసిందే కాక కేసులు నమోదు చేశారని, భయపడేదే లేదని రానున్న రోజుల్లో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. దాడి సంఘటనలో వైసీపీ నేతలపై ఎన్ని కేసులు పెట్టారని ప్రశ్నించారు. మాచర్ల నియోజకవర్గంలో జూలకంటి బ్రహ్మారెడ్డి రాకతో పిన్నెల్లి సోదరుల్లో భయం పట్టుకుందన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎక్కడికి వెళ్లినా వేలాధిగా జనం తరలివస్తున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వంపై ఎప్పుడో ప్రజల్లో తిరుగుబాటు మొదలైందన్నారు. మూడున్నరేళ్లలో కనీసం రోడ్లను కూడా బాగు చేయలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో కోట్లాది రూపాయలు వెచ్చించి పంచాయతీరాజ్ గెస్ట్‌హౌస్ నిర్మిస్తే దాన్ని నిర్వహించలేని పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉందని ఎద్దేవా చేశారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి బాబాయి గతంలో విధ్వంసం సృష్టిస్తే తరువాత ఎన్నికల్లో గెలవలేకపోయారని, రానున్న ఎన్నికల్లో ఇదే రిపీట్ అవుతుందని అన్నారు. 2014-2019లలో గురజాల నియోజకవర్గంలో ఒక్క హత్య కూడా జరగలేదని గుర్తు చేశారు. అక్రమ సంపాదనతో కోట్లకు పడగలెత్తిన పిన్నెల్లి బ్రదర్స్ రౌడీయిజం చేస్తున్నారని మండిపడ్డారు. పోలీసులు డ్యూటీ చేయకుండా రాజకీయం చేస్తే రానున్న రోజుల్లో తీవ్ర పరిణాలు ఎదుర్కొంటారని హెచ్చరించారు. ఈ సమావేశంలో టీడీపీ పట్టణ కన్వీనర్ అడపా శ్రీనివాసరావు, శ్రీను, నేలవల్లి బొల్లయ్య, పోటు నాగేశ్వరరావు, పాతూరి శివనాగు, ఐనాల నాగయ్య, గనిపల్లి శ్యాం, రాంబాబు, వంశీ, దావీదు, మరియదాసు, జానీమూన్, నాగేంద్రం తదితరులు పాల్గొన్నారు.



# సుపరిపాలన సీపీఐతోనే సాధ్యం

**మాచర్ల, డిసెంబరు 26 ప్రభాతవార్తః** దేశంలో సుపరిపాలన సీపీఐతోనే సాధ్యమని, ఇందుకు పేదలు, కర్షకులు ఐక్యమై పోరాటానికి సిద్ధం కావాలని సీపీఐ ఏరియా కార్యదర్శి మేకపోతు శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలో సోమవారం సీపీఐ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఆ పార్టీ నేతలు ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూడు, గూడు, గుడ్డ నినాదంతో పేదలకు బాసటగా నిలిచింది సీపీఐ పార్టీ అన్నారు. బ్యాంకుల జాతీయకరణ, గ్రామీణ ఉపాధిహామీ పథకం సీపీఐ ఉద్యమ ఫలితమేనన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ఎందరో పోరాడి ప్రాణాలు పోగొట్టుకున్నారని, వారి పేర్లకు బదులు పాఠ్య పుస్తకాల్లో బీజేపీ నేతల పేర్లు ముద్రించేలా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం దుర్మార్గమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలన వలన పేద, మధ్య తరగతి కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మిద్దెపోగు బాబురావు, మంజుల లక్ష్మయ్య, చిన రామయోగి, నర్రా రంగస్వామి, ఆకుల అమరయ్య, కందుకూరి కిరణ్, బ్రహ్మాచారి, సీతయ్య, మాచర్ల మరియదాసు, గొట్టిముక్కల రాందాసు, చల్లా వెంకటరావు, మాచర్ల నాగేశ్వరరావు, మందా సునీల్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరిక

**వెల్దుర్తి, డిసెంబరు 26 ప్రభాతవార్తః** ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు ప్రజలు ఆకర్షితులై వైసీపీలో చేరుతున్నారని ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మండల కేంద్రమైన వెల్దుర్తి ఎస్సీ కాలనీకి చెందిన 20 టీడీపీ కుటుంబాలు సోమవారం ఆ పార్టీని వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. మాచర్ల పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే పీఆర్కే సమక్షంలో వీరు పార్టీలోకి చేరారు. వీరికి పార్టీ కండువాలు కప్పి ఎమ్మెల్యే పీఆర్కే సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీఆర్కే మాట్లాడుతూ వైసీపీ పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెడుతుందన్నారు. ప్రజల్లో ప్రభుత్వంపై పెరుగుతున్న ఆదరణ ఓర్వలేక ప్రతిపక్షాలు విమర్శలకు దిగుతున్నాయన్నారు. ప్రజలు వీటన్నింటిని గమనిస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో తగిన బుద్ధి చెబుతారన్నారు. రానున్న ఎన్నికల్లో పార్టీని గెలిపించుకొని జగన్‌మోహన్‌రెడ్డిని మరలా ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి, ఎంపీపీ శివరామయ్య, కోట్ల పాపిరెడ్డి, టౌన్ వీరారెడ్డి, కేశిరెడ్డి పిచ్చిరెడ్డి, పులుసు నారాయణరెడ్డి, కేశిరెడ్డి నాగిరెడ్డి, నారాయణరెడ్డి, ఆదినారాయణ పాల్గొన్నారు.



# నవరత్నాలను ప్రజలకు మరింత చేరువ చేయాలి

**మాచర్ల, డిసెంబరు 26 ప్రభాతవార్తః** ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాలను ప్రజలకు మరింత చేరువ చేయాలని వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి సూచించారు. సోమవారం పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో పట్టణ, మండల సచివాలయ కన్వీనర్లతో ఆయన సమావేశమై పలు సూచనలు చేశారు. గడపగడపకు మన ప్రభుత్వంలో ప్రభుత్వ విప్, వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డితో కలిసి గడపగడపకు వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించాలన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రజలకు చేకూరిని లబ్ధిని తెలియజేయాలన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల పరిధిలోని సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.



## 96వ రోజుకు చేరిన అన్న క్యాంటీన్

**సత్తెనపల్లి, డిసెంబర్ 26 ప్రభాతవార్త :** స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద మాజీ శాసనసభ్యులు వై.వి.ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ సోమవారం 96వ రోజుకు చేరింది. కార్యక్రమంలో పేదలతో పాటు కూలీలు, వివిధ ప్రాంతాల నుండి పనులపై పట్టణానికి వచ్చిన ప్రజలకు అన్న క్యాంటీన్ ద్వారా నాణ్యమైన భోజనం అందిస్తున్నారు.



## అందరివాడు వంగవీటి రంగా..కు ఘన నివాళి

**పెదకూరపాడు, డిసెంబర్ 26 ప్రభాతవార్త :** కులం..మతం..వర్గం..ప్రాంతంలో సంబంధం లేకుండా రాష్ట్రంలో అందరివాడిగా కీర్తి పొందిన మహోన్నత వ్యక్తి వంగవీటి మోహన్‌రంగా అని వైకాపా నియోజకవర్గ నాయకులు బచ్చు హనుమంతరావు అన్నారు. సోమవారం వంగవీటి రంగా 34వ వర్ధంతిని పురస్కరించుకొని జరిగిన కార్యక్రమాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. అనంతరం బలుసుపాడులోని వంగవీటి మోహన్‌రంగా విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బచ్చు హనుమంతరావు మాట్లాడుతూ కాపు సామాజిక వర్గంలో అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకుడు రంగా అని అన్నారు. అన్ని వర్గాలను కలుపుకొని పోవడంలో ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వంగవీటి మోహన్‌రంగా అభిమానులు పాల్గొన్నారు.



**క్రోసూరులోని జనసేన పార్టీ కార్యాలయంలో**

వంగవీటి మోహన్‌రంగా 34వ వర్ధంతి కార్యక్రమాన్ని మండల కేంద్రమైన క్రోసూరులోని జనసేన పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో లీగల్ కమిటీ సంయుక్త కార్యదర్శి బయ్యవరపు నరసింహారావు రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల కోసం పోరాడి దుర్మార్గుల చేతిలో హతమార్చబడిన వంగవీటి మోహన్‌రంగారావుకు నివాళులర్పించడం మనందరి బాధ్యత అన్నారు. అలాగే కాపు సంఘం నాయకులు, జనసేన నాయకుల ఆధ్వర్యంలో రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.




## అందరివాడు వంగవీటి రంగా : మంత్రి అంబటి

**సత్తెనపల్లి, డిసెంబర్ 26 ప్రభాతవార్త :** అత్యంత ప్రజాదరణ కలిగిన అందరివాడు వంగవీటి మోహన్‌రంగా అని రాష్ట్ర జలవనరులశాఖా మంత్రి అంబటి రాంబాబు అన్నారు. వంగవీటి మోహన్‌రంగా 34వ వర్ధంతిని సోమవారం వైకాపా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తాలూకా తెలగ సంఘం హాస్టల్, పోలేరమ్మ చెట్టు వద్ద ఉన్న రంగా విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ అన్నివర్గాలను కలుపుకుపోవడంలో రంగాను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## స్పందనకు స్పందించిన అధికారులు

**- ప్రజా సమస్యలు తీరేదెలా అని వాపోతున్న మండల ప్రజలు**

**పెదకూరపాడు, డిసెంబర్ 26 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదికగా స్పందన కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించింది. కొందరు అధికారుల నిర్లక్ష్యం వల్ల ఈ కార్యక్రమం సజావుగా సాగటం లేదని మండల ప్రజలు వాపోతున్నారు. అన్నిశాఖల అధికారులతో ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమం పెదకూరపాడు మండలంలో అన్నిశాఖల అధికారులు లేక వెలవెలపోతుంది. స్పందనకు స్పందించని అధికారులపై ఉన్నతాధికారులు తగు చర్యలు చేపట్టాలని, సమస్యల కోసం వచ్చే ప్రజల గోడు వినేందుకు అన్నిశాఖల అధికారులు సకాలంలో ఉండాలని స్పందనకు స్పందించాలని మండల ప్రజలు కోరుతున్నారు.



## ఎమ్మెల్యే నంబూరు శంకరరావు షెడ్యూల్

**క్రోసూరు, డిసెంబర్ 26 ప్రభాతవార్త :** పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు మండల కేంద్రమైన క్రోసూరులో 27,28,29 తేదీలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నారు. సచివాలయం -1 పరిధిలో మూడు రోజుల పాటు సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు కార్యక్రమం జరగనుంది. కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకరరావు ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ పథకాలను తెలియజేయడంతో పాటు ప్రజల సమస్యలను తెలుసుకోనున్నారని కార్యాలయ వర్గాలు తెలియజేశాయి.

## కార్మికులు కర్షకుల హక్కుల పోరాటం కోసం ఏర్పడిన పార్టీ సిపిఐ మునగోటి శ్రీనివాసరావు

**పెదకూరపాడు, డిసెంబర్ 26 ప్రభాతవార్త :** భారత కమ్యూనిస్ట్ పార్టీ 98వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా పెదకూరపాడు బస్టాండ్ సెంటర్‌లో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సిపిఐ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు, కర్షకుల కోసం, వారి హక్కుల, పోరాటం కోసం ఏర్పడిన పార్టీ భారత కమ్యూనిస్ట్ పార్టీ అని ఆయన అన్నారు. పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్ళు తప్ప అని కార్మికులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిపిఐ కార్యదర్శి పరగటి రాజు, హమాలీలు, ఆటో వర్కర్ యూనియన్ గ్యాస్ కంపెనీ యూనియన్ భవన నిర్మాణ కార్మికులు, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.



## భూమి కోసం భక్తి కోసం ప్రజల పక్షాన నిలిచిన జెండా సిపిఐ

**క్రోసూరు, డిసెంబర్ 26 ప్రభాతవార్త :** భూమి కోసం భక్తి కోసం ప్రజల పక్షాన అనేక ఉద్యమాలను నడిపిన చరిత్ర సిపిఐకే దక్కిందని క్రోసూరు మండల సిపిఐ కార్యదర్శి పోతుగంటి నాగేశ్వరరావు అన్నారు. మండల కేంద్రమైన క్రోసూరులోని నాలుగు రోడ్ల సెంటర్‌లో సోమవారం సిపిఐ 98వ వ్యవస్థాపక దినోత్సవ కార క్రమాన్ని సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ 1925లో డిసెంబర్ 26న సిపిఐ ఆవిర్భవించి ఆనాటి నుండి ఈనాటి వరకు అన్ని వర్గాల ప్రజల కొరకు పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. సాతంత్ర్య ఉద్యమంలో సిపిఐ పాత్ర గణనీయమని నాగేశ్వరరావు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు యాదగిరి కొండలరావు, ఏవైయఫ్ నియోజకవర్గ కార్యదర్శి పోతుగంటి నాగరాజు, వెంకటేశ్వరరావు, ఏఐటియుసి నాయకులు రవి, బాజీ తదితరులు పాల్గొని సిపిఐ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.



## పేదల హృదయాల్లో "వంగవీటి రంగా" చిరస్మరణీయం

**గుంటూరు కల్చరల్, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** అతి చిన్న వయస్సులోనే లక్షలాది పీడిత ప్రజల హృదయాల్లో ప్రజానాయకుడిగా ముద్ర వేసుకున్న వంగవీటి మోహన్ రంగా లక్షలాది తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నాడని పలువురు ప్రజాప్రతి నిధులు, రంగా అభిమానులు ఘనంగా నివాళులర్పించారు. వంగవీటి మోహన్ రంగా సేవా సంఘం ఆధ్వర్యంలో స్థానిక కొత్తపేట శనక్కాయల ఫ్యాక్టరీ కూడలి వద్ద వంగవీటి రంగా 34వ వర్ధంతి సందర్భంగా గుంటూరు తూరు ్ప, పశ్చిమ ఎమ్మెల్యేలు మహ్మద్ ముస్తాఫా, మద్దాళి గిరిధర్, మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ, టిడిపి తూర్పు నియోజకవర్గం ఇన్‌చార్జి నజీర్ అహ్మద్, పార్టీ నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్, జనసేన నగర అధ్యక్షులు నేరెళ్ళ సురేష్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్, 6వ డివిజన్ కార్పొరేటర్ పోతురాజు, సమత, తదితరులు పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించడంతోపాటు పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సేవా సంఘం నాయకులు ఎస్ దుర్గా వరప్రసాద్, దాసరి ప్రసాద్‌లు మాట్లాడుతూ రంగా లాంటి ప్రజా నాయకులకు మరణం లేదని చెప్పారు. సేవా సంఘం ఆధ్వర్యంలో గత మూడు దశాబ్దాలుగా అన్నదాతలు, స్కాలర్‌షిప్పులు తదితర సహ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో యాట్ల రవి, పోతురాజు వెంకట్, ఆళ్ళ కోటేశ్వరరావు, బొందలపాటి బాబు, ఎం.సతీష్, దావులూరి చిన్న తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**పెదనందిపాడు, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** మహ నయోము ప్రార్థన సహవాసము ఆధ్వర్యంలో పెదనందిపాడులో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. దైవ సేవకులు ఎన్ ఇస్సాక్ పౌలు విశ్వాసులను ఉద్దేశించి ప్రసంగిస్తూ దేవుని పుట్టుక యొక్క సారాంశం అది సత్యమని వివరించారు. ఆయన పుట్టుకలోని విశిష్టతను పరిశుద్ధాత్ముడు అని పేర్కొన్నారు. మానవుడు చేసిన పాపములు క్షమించుటకు ఆయన ఈ లోకముకు వచ్చారు. నూతన సంవత్సరం వస్తుంది కాబట్టి నూతనంగా మారి తమ జీవితాలను ప్రభువుకు సమర్పించుకోవాలని తెలిపారు. బ్రదర్ సంజీవ్ తమ సాక్ష్యాన్ని తెలియజేశారు. సీనియర్ జర్నలిస్ట్ సబ్ ఎడిటర్ మోడీ తాతయ్య, బ్రదర్ సవ్వతోటి వినోద్ కుమార్, బాల బాలికలు క్రీస్తు పుట్టుక గురించి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ వేడుకల్లో సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## అంగన్‌వాడీ కేంద్రం ఆపరేటర్ చేతివాటం

**వట్టిచెరుకూరు, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** అంగన్‌వాడీ కేంద్రం టీచర్లకు ప్రభుత్వంనుంచి వచ్చే ఆదాయం సరిపోవట్లేదేమో? వట్టిచెరుకూరు మండల కేంద్రంలోని ఎలిమెంటరీ పాఠశాల్లో వేర్వేరు ప్రాంతాల్లో ఉన్న ఎస్సీ, బిసి అంగన్‌వాడీ కేంద్రాలను ప్రభుత్వ ఉత్తర్వులతో గత నవంబర్ లో ఒకేచోట 12 + 12 మంది బాలలతో నిర్వహిస్తున్నారు. బిసి సెంటర్‌కుచెందిన బాలల కుటుంబాలు కొంచెం దూరంగా ఉండడం అంగన్వాడీ ఆయా విధులకు రిజైన్ చేయడం వల్ల హాజరయ్యే బాలలు పూర్తిగా తగ్గిపోయి 2నుంచి 5 మంది మాత్రమే హాజరవుతున్నారు. అయినా హాజరు రిజిస ్టర్‌లో మాత్రం 5నుంచి 12మందిని చూపించడం పట్ల ఉద్యోగుల చేతివాటం కనబడుతోంది. ఉదయం 9గంటలకు హాజరు వేయాల్సి ఉండగా మధ్యాహ్నం 2గంటలైనా హాజరు వేయకపోవడం పట్ల అసలు ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి ఎప్పుడో ఒక్కసారి అధికారులు చెకింగ్‌కు వచ్చినప్పుడు ఏదో ఒక కారణం చెబుతూ వారి ముందు హాజరెయ్యడం, రికార్డుల్లో అసలు కంటే అధికంగా హాజరు చూపించడం పట్ల బాలలకు అందించాల్సిన పోషక విలువలు గల కోడిగుడ్డు, నూనె, బియ్యం, కందిపప్పు, ఇతరత్రా పదార్థాలు ఏమవుతున్నట్లో అని పరిసర ప్రాంత ప్రజలు చెప్పుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారుల నామమాత్రం చెకింగ్‌లు కాకుండా, తప్పుడు మార్గంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రం ఉద్యోగుల పట్ల సరైన విధానంలో ఆదేశాలు జారీ చేయాలని కోరుతున్నారు.

## న్యాయశాస్త్ర విభాగంలో డాక్టరేట్ ప్రధానం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** వర్సిటీలోని న్యాయశాస్త్ర విభాగంలో పరిశోధన చేసినందుకు శీలు ఆగ్నేయరాజుకు పిహెచ్‌డి డాక్టరేట్ డిగ్రీని ప్రదానం చేసినట్లు రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.కిరణ్మయి తెలిపారు. ది లీగల్ ఎడ్యుకేషన్ సిస్టమ్ ఇన్ ఇండియా విత్ స్పెషల్ రిఫరెన్స్ టు ఆంధ్రప్రదేశ్ అనే అంశం మీద పరిశోధన చేశారు. ఆగ్నేయరాజుకు పరిశోధనలో పర్యవేక్షకునిగా డాక్టర్ ఎ.గురవయ్య వ్యవహరించారు.



## వినియోగదారులకు రాయితీ సౌకర్యం

**గుంటూరు విద్య, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న రెడ్‌డాట్‌లో ఆకర్షనీయమైన రీతిలో 50శాతం వరకు రాయితీని విస్తృతశ్రేణిలో చీరలు, సల్వార్ సూట్లు, కుర్తీలు, టునిక్స్, డ్రెస్ మెటీరియల్స్ పై పొందవచ్చని రెడ్ డాట్ ప్రతినిధి తెలిపారు. సోచ్ రెడ్ డాట్ సేల్లో విభిన్నమైన రంగుల్లో కాటన్, చందేరి కుర్తీలు సైతం లభిస్తాయని, ఆకర్షణీయమైన డిజైన్లలో సల్వార్‌సూట్లు ఉండడంతో పాటుగా డిసౌంట్‌లో లభిస్తున్న చీరలు సైతం వైవిధ్యంగా ఉంటాయని, వినియోగదారులు ఈ అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## 14వ లక్ష హనుమాన్ చాలీసా ఏకాసన పారాయణం

**గుంటూరు కల్చరల్, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీ పాటిబండ్ల సీతారామయ్య హైస్కూల్ ప్రాంగణంలో శ్రీ పరమ హంస పరివ్రాజకాచార్య సిందేం ద్ర భారతీ స్వామివారి ఆశీస్సులతో తెలుగు రాష్ట్రాల విద్యావ్యవహారాల సమన్వయకర్త, ఎన్నారై జూనియర్ కళాశాలలు, జూపిటర్ ప్రసాదరావు ఆధ్వర్యంలో చతుర్ధశ 14వ లక్షహనుమాన్ చాలీసా ఏకాసన పారాయణం అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగింది. మధ్యాహ్నం నుండి వేల సంఖ్యలో భక్తులు పాల్గొని అత్యంత భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసా ఏకాసన పారాయణం చేశారు. మహాహారతి అనంతరం హనుమాన్ చాలీసాలో పాల్గొన్నవారికి, భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. భారతి ధార్మిక విజ్ఞానపరిషత్ బొల్లేపల్లి సత్యనారాయణ, లలితాంబ దంపతులు భక్తులకు ప్రసాద వితరణ చేశారు. పూజా కార్యక్రమంలో పద్మజ, అభిరామ్, అనిరుద్, అఖిల, అనేక మంది ప్రముఖులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.



## సిపిఐ ఆవిర్భావ దినోత్సవం

**దుర్గి, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** సిపిఐ 98వ ఆవిర్భావ దినోత్సవం సోమవారం దుర్గిలో ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ సెంటర్‌లో సిపిఐ సీనియర్ నాయకులు చిట్టిప్రోలు ఆంజనేయులు పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆ పార్టీ మాచర్ల ఏరియా కార్యదర్శి మేకపోతు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ చారిత్రాత్మక కలిగిన పార్టీ సిపిఐ పార్టీ అని అన్నారు. సమ సమాజ స్థాపనకు పార్టీ బలోపేతానికి యువత కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి కాలా శివయ్య, సహాయ కార్యదర్శి చిట్టిప్రోలు అమరేశ్వరరావు, మాచర్ల పట్టణ కార్యదర్శి మిద్దెపోగు బాబురావు, ప్రజా నాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల ఏడుకొండలు, రైతు సంఘం నాయకులు వేమిరెడ్డి లచ్చిరెడ్డి, మారుగుండ్ల వెంకటేశ్వర్లు, అమ్మోరయ్య, దావీదు, కాసుల లక్ష్మీనారాయణ, బూదయ్య, పోలేపల్లి గరటయ్య, మారెళ్ళ శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




## చలనచిత్ర వీక్షణలో మరింత సాంకేతికత

**గుంటూరు విద్య, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** ప్రేక్షకులకు వినోదాన్ని పంచే సినిమా థియేటర్లు ప్రస్తుతం సాంకేతికను అందిపుచ్చుకొని వీక్షకులకు మధురానుభూతిని కలిగించే అంశాల్లో సుప్రసిద్ధ మల్టిప్లెక్స్ చైన్, ఐనాక్స్ లీజర్ లిమిటెడ్ (ఐనాక్స్) నగరంలో తమ మూడవ మల్టిప్లెక్స్‌ను ఎంజీ రోడ్డులోని లైలామాల్‌లో ప్రారంభించినట్లు వెల్లడించింది. ఈ నూతన మల్టిప్లెక్స్‌లో పూర్తిగా లీనమయ్యే రీతిలో తీర్చిదిద్దిన ఆడిటోరియా, మూడు స్క్రీన్‌లలోని ప్రతి ఒక్కటీ పూర్తి సౌకర్యవంతమైన అనుభూతులను అందించడంతో పాటుగా అత్యున్నత శ్రేణి సినిమా సాంకేతికతలకు సౌండ్, ప్రొజెక్షన్ కోసం కలిగి ఉన్నాయని తెలిపారు. రేజర్ షార్ప్ విజువల్స్ కోసం అత్యాధునిక లేజర్ ప్రొజెక్షన్ సిస్టమ్ కలిగి ఉంది. అదనంగా అత్యున్నత శబ్ద అనుభవాలను డాల్బీ ఆట్మాస్ టెక్నాలజీతో అందిస్తాయి. సినీ ప్రేక్షకులు లీనమయ్యే వాతావరణం కలిగిన ఈ ఆడిటోరియా వోల్ఫోనీ స్మార్ట్ క్రిస్టల్ డైమండ్ సొల్యూషన్ శక్ ్తిని కలిగి ఉండడం వల్ల అత్యంత ఆహ్లాదకరమైన 3డీ వ్యూ అందిస్తాయని నిర్వాహకులు వెల్లడించారు.

## విస్తృత శ్రేణిలో వాణిజ్యం విస్తరణ

**గుంటూరు విద్య, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** విస్త ృత శ్రేణిలో వాణిజ్యం భారతదేశంలో విస్తరణ జరగడమే కా కుండా మరి చాలామంది యువతను వ్యాపారవేత్తలుగా ఈ కామర్స్ మార్కెట్ మార్చడం అభినందనీయమని సంస్థ ప్రతినిధి తెలిపారు. మీషోకు ఈ ఏడాది అధి ్వతీయమైన సంవత్సరంగా నిలిచింది. ప్రతి ఒక్కరికీ ఇంటర్నెటల్ వాణిజ్యాన్ని చేరువచేయాలనే లక్ష్యసాకార దిశగా ఎన్నో మైలురాళ్ళను చేరుకుంది. ఈ సంవత్సరం అమ్మకాల పరంగా మూడు రికార్డులను నమోదు చేయడం అభినందనీయమని ప్రతి ఒక్కటి గీతం కంటే మిన్నగా ఉండడం మాత్రమే కాదు, దేశవ్యాప్తంగా అందుబాటు ధరల్లో నాణ్యమైన వసు ్తవులను కోరుకునే వినియోగదారులు, ప్రతిరోజు అతి తక్కువ ధరలతో కూడిన విస్త ృత శ్రేణి ఉత్పత్తులను ఎంచుకుంటున్నారని తెలిపారు.

## పేద వితంతువులకు చీరలు పంపిణీ

**గుంటూరు విద్య, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** సమాజ చైతన్య సంఘం నల్లపాడు 32వ వార్షికోత్సవం సందర్భంగా సేవా భావంతో పేద వితంతువులకు 60చీరలను పంపిణీ చేసినట్లు సమాజ చైతన్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుంటూరు పరిశుద్ధరావు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా 60మంది పేద విద్యార్థులకు లాంగ్ నోట్‌బుక్స్, పెన్నులు, తదితర చదువుల కు ఉపయోగపడే మెటీరియల విద్యార్థులకు అందజేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 27వ డివిజన్ కార్పొరేటర్ చల్లా రాజ్యలక్ష్మీ విచ్చేసి మాట్లాడారు. మథర్ థెరిస్సా సేవలను మానవీయ విలువలను గురించి ఆమె వివరించారు. సమాజ చైతన్య సంఘం సేవలను ఆమె కొనియాడారు. పాస్టర్ బెంజిమెన్ మాట్లాడుతూ ఇతరులపట్ల ప్రేమ దయ కరుణ కలిగి ఉండాలని నీ వలె నీ పొరుగు వారిని ప్రేమించాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు గుంటూరు పరిశుద్ధరావు మాట్లాడుతూ విధి నిర్వహణ క్రమశిక్షణ బోధనల గురించి వివరించారు. కార్యక్రమంలో ఎస్ వెంకటరమణ, జి.మనీకుమార్, ఎన్ జకరయ్య, జయరావు, యనమాల కోటయ్య తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల మంచికాలం పాలకుల గుప్పెట్లో

**గుంటూరు కల్చరల్, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** ప్రస్తుత పరిస్థితుల్లో రాబోయే కాలం బాగుంటుందా! లేదా ! అనేది ఉన ్న పాలకుల చేతుల్లో ఉందని ప్రజల మంచికాలం పాలకుల గుప్పెట్లో ఉందనే విషయాన్ని అందరూ గుర్తెరిగి ప్రవర్తించాలని అవగాహన సంస్థ నిర్వహించిన చర్చాగోష్టిలో పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు. చర్చలో అవగాహన కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ కొత్త సంవత్సరం వచ్చిన ప్రతిసారి మనిషి కాలం మీద ఆశపెట్టుకునే వెల్‌కమ్ చెబుతాడని గతం గతః అనుకుంటాడన్నారు. కాని ప్రజల మంచి కాలం పాలకుల గుప్పెట్లో ఉందని, ఒక ఫైల్ మీద బాధ్యత లేనిసంతకం, అమానవీయచట్టం తప్పుడు నిర్ణయం ప్రజలకు చేటుకాలం తెస్తుందన్నారు. కార్యక్రమంలో విద్యావేత్త ఎస్.రవిబాబు, విశ్లేషకులు ఆర్.వి.సింగరయ్య తదితరులు ప్రసంగించారు.




## మనరోజు వారీ పనులే వెన్నెముక సమస్యలకు కారణం

**గుంటూరు కల్చరల్, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** మనరోజు వారీ పనులే మనకు తెలియకుండా వెన్నెముకను దెబ్బతీసే సమస్యలకు కారణం అవుతాయని గుర్తించాలని శరీరంలో అత్యంత సుని ్నతమైన వెన్నెముక విషయంలో అప్రమత్తంగా ఉండాలని అవగాహన సంస్థ నిర్వహించిన ఆరోగ్యసభలో డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి దుంపా తెలిపారు. బరువులు ఎత్తడం, వ్యాయామం చేయటం వెన్నెముక పై భారాన్ని పెంచుతాయన్నారు. మొబైల్‌తో ఎక్కువసేపు గడిపేవారికి హైహీల్స్ పై నడిచేవారికి, ఎక్కువ సేపు కుర్చీలకు అతుక్కుని ఉండేవారికి వెన్నెముక సమస్యలు తప్పవన్నారు. సభానంతరం డాక్టర్ శ్రీకాంత్‌ను సంస్థ సభ్యులు దుశ్శాలువా పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఇంజనీర్లు మోహనరావు, ఘనశ్యామాచార్యులు ప్రసంగించారు.




## అవగాహన...లో క్రిస్మస్ వేడుకలు

**గుంటూరు కల్చరల్, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** క్రిస్మస్ ను ప్రపంచవ్యాప్తంగా ఏదేశంలో ఏపద్దతిలో జరుపుకున్నప్పటికీ శాంతియుత సహజీవనం ఒకరితో ఒకరు సమాదానం కలిగి ఉండాలని బోధించడం పండుగ ప్రజలకు అందించే సందేశమని క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న అవగాహన సంస్థ సభ్యులు అభిప్రాయపడ్డారు. సంస్థ కార్యాలయంలో క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రిస్మస్ గీతాలను ఆలాపించారు. వేడుకల్లో సినీ డైరెక్టర్ కె.జయకుమార్ మాట్లాడుతూ క్రిస్మస్ ను ఆచరించడమంటే ఎవరికి వారు ఆనందించడం కాదని అనేకుకు ఆనందం పంచటమన్నారు. క్రీస్తు గీతాల గాయకురాలు కమలకుమారి మాట్లాడుతూ పరిశుద్ధగ్రంధమైన బైబిల్ ప్రేమను గురించి, రాయబద్ధమాటలు అందరూ చదవాలన్నారు. సుప్రసిద్ధ క్రైస్తవ గీతాలను గాయనీ గాయకులు మల్లేశ్వరరావు, రాజశేఖర్, జయరావు, వెంకటరావు, కమలకుమారి తదితరులు ఆలాపించారు.

## విలక్షణ నటుడు చలపతిరావుకి నివాళి

**--అవగాహన సంస్థ నివాళులు**

**గుంటూరు కల్చరల్, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** ప్రతి నాయకుడు, సహ నటుడు, హాస్యనటుడిగా ప్రేక్షకులను మెప్పించిన సీనియర్ నటుడు తమ్మారెడ్డి చలపతి రావు మృతి తెలుగు సినీరంగానికి తీరని లోటని అవగాహన సంస్థ సంతాపం ప్రకటించింది. చలపతిరావు పేరు వినగానే ఆయన పోషించిన పాత్రలు మన కనులముందు కనిపించక మానవని తెలుగు సినిమా ఇండస్ట్రీలో "బాబాయ్" గా అందరిచేత పిలిపించుకున్న ఆయనను తెలుగు సినిమా ప్రేక్షకులు ఎప్పటికీ మర్చి పోలేరని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

## టెన్నిస్ విజేతలు

**గుంటూరు స్పోర్ట్స్, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** యశ్వంత్, రేవంత్ రుషి స్పోర్ట్ ్స అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో స్థానిక బి.ఆర్.స్టేడియంలో జరుగుతున్న శాప్ స్టేట్ లెవల్ టెన్నిస్ లీగ్ అండర్ -12 బాలుర విభాగంలో యశ్వంత్ బొమ్మి(విన్నర్స్), సుహాస్ (రన్నర్స్), ట్రోఫీని గెలుపొందారు. అండర్ -8 విభాగంలో రేవంత్ రుషి(విన్నర్స్), పి.అతరవ(రన్నర్స్)లు గెలుపొందారు. విజేతలకు శాప్ టెన్నిస్ కన్వీనర్ ఎస్.దుర్గాకుమార్, గ్లోబల్ స్పోర్ట్ ్స ఫౌండేషన్ కార్యదర్శి జి.వి.ఎస్.ప్రసాద్‌లు విజేతలకు ట్రోఫీలను, సర్టిఫికేట్‌లను అందజేశారు. కార్యక్రమంలో టెన్నిస్ కోచ్ అహ్మద్, వై.క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.



# భారీ ప్రక్షాళనతో ఆరెంజ్ ఆర్మీ ఐపిఎల్‌కు రెడీ




**కోచ్చి:** ఐపిఎల్ 2022 సీజన్‌లో దారుణంగా విఫలం అయిన ఆరెంజ్ ఆర్మీ ఈసారి ప్రమాదకరమైన జట్టుగా మారుతోంది. జట్టుప్రక్షాళనకు దిగిన ఆరెంజ్ ఆర్మీ కేన్ విలియమ్సన్‌తో సహా 12 మందిని వదిలేసి పనికొచ్చేవారినే కొనసాగించింది. వారిపై కోట్లు కుమ్మరించింది. మయాంక్ అగర్వాల్; హారీబ్రూక్, హెన్రిచ్ క్లాసెన్‌లను కొనుగోలుచేసి బ్యాటింగ్ బలోపేతం చేసుకుంది. ఆదిల్‌రషీద్; మయాంక్ మార్కెండేలతో స్పిన్‌విభాగం పటిష్టం చేసుకుంది. ఓపెనింగ్‌జోడిగా మయాంక్ అగర్వాల్, అభిషేక్‌శర్మలను ఎంపికచేసింది. మయాంక్‌కోసం సన్‌రైజర్స్ 8.25కోట్లు ఖర్చు చేసింది. అభిషేక్‌శర్మతోకలిసి మయాంక్ అగర్వాల్ ఓపెనింగ్‌కు వస్తాడు.

ఇక మిడిలార్డర్‌లో రాహుల్‌త్రిపాఠి, మార్క్‌రమ్, హారీబ్రూక్‌లు రావచ్చని అంచనా. త్రిపాఠి గత సీజన్‌లో 14 మ్యాచ్‌ల్లో 413పరుగులుచేసాడు. నంబర్3 స్థానంలో దుమ్మురేపాడు. త్రిపాఠి తర్వాత ఎయిడెన్ మార్క్‌రమ్ రాణించాడు. తర్వాత 13.25 కోట్లభారీ ధరకు కొనుగోలుచేసిన హారీబ్రూక్‌ఐదోస్థానంలో బరిలోకిదిగే అవకాశం ఉంది. మిడిలార్డర్‌బ్యాటర్‌గా మంచి రికార్డుఉన్న హారీబ్రూక్ ఫినిషర్‌రోల్‌తో ఉంటాడని సన్‌రైజర్స్ భావిస్తోంది. ఇక దక్షిణాఫ్రికా బ్యాటర్ హెన్రిచ్ క్లాసెన్ సన్‌రైజర్స్ వికెట్‌కీపర్‌గా ఉంటాడు. కీపింగ్‌తోపాటు జట్టుకు కావాల్సిన ఫినిషింగ్ టచ్ ఇస్తాడని ఆరెంజ్ యాజమాన్యం అంచనా. ఈ ఏడాది టి20ల్లో సూపర్‌ఫామ్‌తో ఉన్న క్లాసెన్ 155 స్ట్రైక్‌రేట్‌తో 238 పరుగులుచేసాడు. ఇక జట్టులో ఏకైక ఆల్‌రౌండర్‌గా వాషింగ్టన్‌సుందర్‌కు ఢోకాలేదు. బౌలింగ్, బ్యాటింగ్‌రెండింటా సత్తా చూపిస్తాడు. ఇక భువనేశ్వర్‌కుమార్ సన్‌రైజర్స్ బౌలింగ్ టీమ్‌లీడర్. తోడుగా ఉమ్రాన్ మాల్లిక్, యార్కర్లకింగ్ నటరాజన్‌పేస్ మద్దతుగా నిలుస్తారు. ఇక స్పెషలిస్టు స్పిన్నర్‌గా ఆదిల్ రషీద్ ఆడటం ఖాయం. టి20 ప్రపంచకప్‌లో రషీద్‌కీలక పాత్ర పోషించాడు.

ఈ ఏడాది 24 టి20ల్లో 7.50 ఎకానమీతో 23 వికెట్లుతీసాడు. ఇక సన్ రైజర్స్ తుదిజట్టులో మయాంక్ అగర్వాల్, అభిషేక్ శర్మ, రాహుల్ త్రిపాఠి, ఎయిడెన్‌మార్క్‌రమ్, హారీ బ్రూక్, హెన్రిచ్ క్లాసెన్ వాషింగ్టన్‌సుందర్, భువనే శ్వర్‌కుమార్ ఆదిల్‌రషీద్, నటరాజన్, ఉమ్రాన్ మాలిక్‌లు ఉంటారని అంచనా. వీరితోపాటే మయాంక్ మార్కెండే, వివ్రాంత్‌వర్మ, సమర్థ్‌వ్యాస్, సన్వీర్‌సింగ్, ఉపేంద్ర యాదవ్; మయాంక్ దగర్, నితీష్‌కుమార్‌రెడ్డి, అకీల్ హోస్సేన్, అన్‌మోల్‌ప్రీత్ సింగ్‌లు కూడా జట్టులో కొనసాగుతారు.



## టెస్టుసిరీస్ తొలిమ్యాచ్‌లోనే
# ప్రపంచరికార్డ్

**కరాచి:** పాకిస్థాన్‌తో రెండుమ్యాచ్‌ల టెస్టుసిరీస్ ఆడుతున్న న్యూజిలాండ్ 145 ఏళ్లక్రికెట్‌చరిత్రలో రికార్డును నమోదుచేసింది. కరాచీ వేదికగా ప్రారంభించిన తొలిమ్యాచ్‌లో ప్రపంచరికార్డును నమోదు చేసింది. టాస్‌గెలిచిన ఆతిథ్యఊపాకిస్థాన్ తొలుత బ్యాటింగ్ ఎంచుకోగా న్యూజిలాండ్‌కెప్టెన్ టిమ్‌సౌథీ బౌలింగ్ దాడిప్రారంభించాడు. ఈక్రమంలో నాలుగో ఓవర్‌లో బంతిని అజాజ్‌పటేల్‌చేతికి ఇవ్వగా స్పిన్‌తో తిప్పేసాడు. ఈ బాల్‌ను అంచనావేయడంలో పాక్ ఓపెనర్ అబ్దుల్లా షఫీక్ ఏడుపరుగులకే విఫలం కాగా వికెట్‌కీపర్ టామ్‌బ్లండల్ ఆతడిని స్టంపౌట్‌చేసాడు.ఇక ఏడో ఓవర్‌మొదటి బంతికి బ్రాస్‌వెల్ బౌలింగ్ లోనూ వన్‌డౌన్ బ్యాటర్ షాన్‌మసూద్‌ను మూడు పరుగులకే ఇదేరీతిలో బ్లండల్ స్టంపౌట్‌చేసాడు. ఈ క్రమంలోనే ప్రపంచరికార్డు నమోదయింది. 145 ఏళ్లపురుషుల టెస్టుక్రికెట్ చరిత్రలో ఇలా తొలిరెండు వికెట్లు స్టంపౌట్‌ద్వారా లభించడం ఇదేమొదటిసారి కాగా ఓవరాల్‌గా రెండోసారి. 1976లో ఆస్ట్రేలియా వెస్టిండీస్ మహిళాజట్లమధ్య జమైకాలో జరిగిన టెస్టులో తొలిసారి ఈ ఫీట్‌నమోదయింది. ఈమ్యాచ్‌లో ఆసీస్ ఆఫ్‌స్పిన్నర్ మారీ కార్నిష్ నాలుగు వికెట్లు తీసాడు. టూయీ బ్రౌనీ, జాస్మిన్‌సామీ, గ్లోరియా గిల్‌లను ఔట్‌చేసారు. అందులోమూడు స్టంపౌట్‌లే ఉన్నాయి.

# టీమిండియాలో పెరిగిన రాజకీయాలు
## శార్దూల్ ఠాకూర్‌కు పెరిగిన నెటిజన్ల మద్దతు




**ముంబయి:** టీమిండియా తుది ఎంపికలో బిసిసిఐ సెక్రెటరీ జైషా జోక్యం పెరిగిపోయిందని, గుజరాత్ ఆటగాళ్లకే ప్రాధాన్యం ఇస్తున్నారని సోషల్‌మీడియాలో నెటిజన్లు కోడైకూస్తున్నారు. బంగ్లాదేశ్‌తో ఆదివారంముగిసిన రెండో టెస్ట్‌లో కుల్దీప్‌యాదవ్‌ను పక్కనపెట్టి, జయదేవ్ ఉనద్కత్‌ను తీసుకోవడంతో ఈ వ్యవహారం మరింత రచ్చకెక్కింది. రెగ్యుల్‌పేస్ ఆల్‌రౌండర్ శార్దూల్‌ఠాకూర్‌ను ఆడించకుండా గుజరాత్‌ప్లేయర్ జయదేవ్‌ను ఆడించాల్సిన అవసరం ఏముందని విమర్శలు వెల్లువెత్తాయి. జైషా ఆదేశాలతోనే ఈమార్పులుచేసారని తెలుస్తోందని వ్యాఖ్యలుచేస్తున్నారు. శార్దూల్‌ఠాకూర్‌కు మద్దతుగా టీమిండియాలో రాజకీయాలు పెరిగాయని ఫ్యాన్స్ ట్వీట్లుపెట్టారు.

శార్దూల్ జట్టులో ఉండాలని, గుజరాత్ రాజకీయాలకు బలవుతున్నాడని పేర్కొన్నారు. శార్దూల్ రంజీట్రోఫీలు ఆడుకోవడం ఉత్తమమని సూచించారు. అయితే ఈ ట్వీట్లను శార్దూల్ లైక్‌చేయడం వివాదాస్పదం అయింది. కుల్దీప్‌యాదవ్‌ను కాదని జయదేవ్ ఉనద్కత్‌ను ఎంచుకోవడంపై ఓవైపు చర్చజరుగుతుంటే శార్దూల్ పరంగాకూడా సోషల్‌మీడియాకు చేరడంతో టీమిండియాలో రాజకీయాలున్నాయన్న చర్చ ఊపందుకుంది. 2018లో ఆరంగేట్రంచేసిన శార్దూల్‌కేవలం 8 టెస్టులుమాత్రమే ఆడి 27 వికెట్లుతీసాడు. తర్వాత జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్‌షమీ, మహ్మద్‌సిరాజ్ వంటి బౌలర్లరాకతో తుదిజట్టులోకి శార్దూల్ రాలేదు. తాజాగా బంగ్లాతో టెస్టుసిరీస్‌కు ఎంపిక అయినా ఒక్కమ్యాచ్‌కూడా ఆడలేదు.

# మినీవేలంలో భారీ ధర పలికిన నెట్‌బౌలర్లు




**కోచ్చి:** ఐపిఎల్‌లో ఏజట్టుకూ ఆడకపోయినా నెట్‌బౌలర్లుగా కొన్ని ఫ్రాంచైజీల్లో చేరిన క్రికెటర్లు ఇపుడు మినీవేలంలో భారీ ధరకు అమ్ముడుపోయారు. జట్టులో నెట్‌బౌలర్‌గా కూడా కనీస గుర్తింపులేని భావించినవారు ఇపుడు భారీ ధరపలికారు. ఐపిఎల్ మినీవేలంలో ఇలాంటివారు ఎక్కువమందే ఉన్నారు. టి20 ప్రపంచకప్‌లో న్యూజిలాండ్‌పై హ్యాట్రిక్‌తీసుకుని అందరిదృష్టిని ఆకర్షించిన ఐర్లాండ్‌యువపేసర్ జోషువా లిటిల్‌ను గతంలో సిఎస్కే నెట్‌బౌలర్‌గా తీసుకుంది. సీజన్‌మధ్యలోనే వదిలేసి వెళ్లిపోయాడు. ఈసారి గుజరాత్‌టైటాన్స్ ఏకంగా రూ.4.4 కోట్లకు కొనుగోలుచేసింది. అలాగే కుల్వంత్‌ఖేజ్రోలియా కూడా నిలిచాడేఉ. కెరీర్‌లో ఐదు ఊపిఎల్‌మ్యాచ్‌లు ఆడిన కుల్వంత్‌మూడు వికెట్లుతీసాడు. గతంలో ఆర్సీబి, ఢిల్లీకేపిటల్స్‌లో ఆడిన ఆతడు నెట్‌బౌలర్‌గా ఆర్సీబికి పనిచేసాడు. ఈసారి ఆతడిని కోల్‌కత్తానైట్‌రైడర్స్ కొనుగోలుచేసింది. ఐపిఎల్ పర్పుల్‌క్యాప్‌సాధించిన బౌలర్ మొహిత్‌శర్మ. పవర్‌ప్లేలో తనకు గుర్తింపు తెచ్చుకున్నాడు. గత ఏడాది ఎవ్వరూ కొనుగోలుచేయలేదు. దీనితో గుజరాత్ టైటాన్స్ నెట్‌బౌలర్‌గా తీసుకుంది. ఈసారి మినీవేలంలో 50 లక్షల బేస్‌దరకే టైటాన్స్ కొనుగోలుచేసింది. ఇక దేశవాళీల్లో అద్భుతంగా రాణించిన ముఖేష్‌కుమార్ మంచి పేసర్. చబెంగాల్‌క్రికెటర్‌గా ఆతడికి మినీవేలంలో గట్టిపోటీ వచ్చింది. ఢిల్లీకేపిటల్స్ ఆతడిని రూ.5.75 కోట్లకు కొనుగోలుచేసింది. గతంలో ఇదే ఫ్రాంచైజీలో ముఖేష్ నెట్‌బౌలర్‌గా పనిచేసాడు. ఈ ఏడాది అండర్19 ప్రపంచకప్‌సాధించిన భారత జట్టులో నిషాంత్ సింధు కూడా కీలకమే. ఎటమచేతివాటం స్పిన్నర్‌అయిన నిషాంత్ లెఫ్ట్‌హ్యాండ్ బ్యాటర్‌కూడా. మినీవేలంలో కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌తో పోరాడిన సిఎస్కే చివరకు రూ.60 లక్షలకు నిషాంత్‌ను కొనుగోలు చేసింది. గత సీజన్‌లో సిఎస్కేవద్దనే నెట్‌బౌలర్‌గా ఉన్న ఆతడిని రవీంద్రజడేజాకు బ్యాకప్‌గా తయారుచేయాలనేది సిఎస్కేప్లాన్‌గా ఉంది.

# న్యూజిలాండ్ సిరీస్‌కోసం పాక్‌జట్టు ప్రక్షాళన



**కరాచి:** సద్దఏశంలో ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌లో వైట్‌వాష్‌కు గురైన పాకిస్థాన్ మరోపోరుకు సిద్ధం అయింది. న్యూజిలాండ్‌తో రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌ను ప్రారంభించింది. కరాచీ వేదికగా సోమవారం ప్రారంభం అయిన తొలి టెస్టు ద్వారా నాలుగేళ్ల విరామం తర్వాత సర్ఫరాజ్ అహ్మద్ మళ్లీ వచ్చాడు. మహ్మద్ రిజ్వాన్‌ను తప్పించిన మేనేజ్ మెంట్ ఆతడి స్థానంలో తుదిజట్టుకు సర్ఫరాజ్‌ను ఎంపికచేసింది. దక్షిణాఫ్రికాతో చివరిసారి ఆడిన సర్ఫరాజ్ నాలుగేళ్ల తర్వాత జట్టులోకి వచ్చాడు. అంతర్జాతీయ టెస్టుల్లో 2010లో ఎంట్రీ ఇచ్చిన 35 ఏళ్ల ఇవికెట్‌కీపర్ బ్యాటర్‌గా ఉన్న సర్ఫరాజ్‌కు పాక్‌గడ్డపై ఇదే తొలిటెస్టు.

ఇక 2018లో అరంగేట్రంచేసిన పేసర్ మిర్‌హంజాకూడా కివీస్‌తో సిరీస్‌లో పునరాగమనంచేసాడు. తొలుత జట్టుకు ఎంపికచేయలేదు. చివరినిమిషంలో పేసర్‌కు చోటు దక్కింది. ఛైర్మన్ రమీజ్‌రజాను తప్పించి నజమ్‌సేథీని నియమించిన పాక్ చీఫ్‌సెలక్టర్‌గా మాజీ కెప్టెన్ షాహిద్ ఆఫ్రిదికి పగ్గాలు ఇచ్చింది. ఈక్రమంలోనే న్యూజిలాండ్‌సిరీస్‌కు వైస్‌కెప్టెన్ రిజ్వాన్‌ను తప్పించారు. ఒకటిరెండు మ్యాచ్‌ల స్కోర్ ఆధారంగా రిజ్వాన్‌ను తప్పించేస్తారా, సర్ఫరాజ్‌ను తీసుకోవడం మంచిదే కానీ అందుకోసి రిజ్వాన్‌ను ఎందుకు బలిచేసారని సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తాయి. ఈనిర్ణయం ఆఫ్రిదిదా లేక బాబర్ ఆజందేనా అంటూ ట్వీట్లతో నిరసన తెలిపారు.

# జోరు తగ్గిన ఐపిఒలు

**ముంబై, డిసెంబరు 26:** గత యేడాది లో పోలిస్తే 2021 లో ఐపిఒల సంఖ్య దాదాపు సగానికి పడిపోయింది. కానీ పబ్లిక్ ఇష్యూలో షేర్లు దక్కించుకున్న వారికి మాత్రం సగటున 32 శాతం వరకు ప్రతిఫలం అందడం విశేషం. ఈ యేడాది ఇప్పటి వరకు 38 కంపెనీలు ఐపిఒకు వచ్చాయి. క్రితం సంవత్సరం ఈ సంఖ్య 65గా ఉన్న విషయం విదితమే. ఈయేడాది పబ్లిక్ ఇష్యూకి వచ్చిన కంపెనీలు దాదాపు రూ.59వేల కోట్లు సమీకరించాయి. 2021లో ఈమొత్తం రికార్డుస్థాయిలో 1.31 లక్షల కోట్లుగా నమోదైంది. సగటు ఐపిఒ పరిమాణం కూడా క్రితం సంవత్సరంతో పోలిస్తే రూ.2,022 కోట్ల నుంచి రూ.1,844 కోట్లకు పడిపోయింది. 2022లో ఐపిఒకి వచ్చిన కంపెనీల్లో దాదాపు 80 శాతం కంపెనీలు లాభాల్లో ఉండడం విశేషం. అదానీ విల్మర్ 2022లో ఇన్వెస్టర్లకు లాభాలను తెచ్చి పెట్టాయి. ఇది దాదాపు 183శాతం రిటర్న్ ఇచ్చింది. తర్వాత హరి ఓం పైప్స్ 137శాతం రాబడితో ఇన్వెస్టర్లను మురిపించింది. మొత్తంగా ఈయేడాది ఐపిఒ




కి వచ్చిన వాటిలో నాలుగు కంపెనీలు ఇన్వెస్టర్ల సంపదను రెట్టింపు చేశాయి. మరో 18 కంపెనీలు రెండంకెల రాబడినివ్వడం విశేషం. ఈయేడాది ఇన్వెస్టర్ల సంపదను హరించేసిన ఐపిఒలూఉన్నాయి. వాటిలో ప్రభుత్వ రంగ సంస్థ ఎల్ఐసి కూడా ఉండడం విశేషం. రూ.21వేల కోట్ల సమీకరణ లక్ష్యంతో ఐపిఒకి వచ్చిన ఈ కంపెనీ షేర్లు 8.1 శాతం నష్టంతో స్టాక్ ఎక్స్ఛేంజీల్లో నమోదయ్యాయి. ఇష్యూ ధరతో పోలిస్తే ప్రస్తుతం 20శాతం నష్టంతో ట్రేడవుతున్నాయి. అయితే దేశంలోనే అతిపెద్ద ఐపిఒగా ఎల్ఐసి నిలిచింది. రూ.20,557 కోట్లతో అగ్రస్థానం దక్కించుకోగా తర్వాతస్థానాల్లో డెలివరీ రూ.5,235 కోట్లు, అదానీ విల్మర్ రూ.3,600 కోట్లు, వేదాంతా ఫ్యాషన్ రూ.3,149కోట్లు, గ్లోబల్ హెల్త్ రూ.2,205 కోట్లు ఉన్నాయి. 38 ఐపిఒల్లో కేవలం రెండుమాత్రమే కొత్తతరం టెక్నాలజీ కంపెనీలు. గత యేడాది ఐపిఒకు వచ్చిన పేటిఎం, కొన్ని సాంకేతిక సంస్థల షేర్లు పేలవ ప్రదర్శన చేయడం వల్ల ఈ యేడాది ఇలాంటివి 2 మాత్రమే ఐపిఒకు వచ్చాయి. హర్షఇంజినీర్స్ ఐపిఒకు 75 రెట్ల ఆదరణదక్కింది. ఎలక్ట్రానిక్స్ మార్ట్ ఇండియా 72 రెట్లు, డిసిఎక్స్ సిస్టమ్స్ 70 రెట్లు తర్వాత స్థానాల్లో నిలిచాయి. ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న ధరలను అదుపు చేసేందుకు ఆయా దేశాల కేంద్ర బ్యాంకులు తమ ద్రవ్య విధానాన్ని కఠినతరం చేశాయి.

# మ్యూచువల్ ఫండ్స్ 7% వృద్ధి

**ముంబై, డిసెంబరు 26:** గతేడాది మెరుగైన వృద్ధిని సాధించిన దేశీయ మ్యూచువల్ ఫండ్ పరిశ్రమ ఈ యేడాది ఆశించిన స్థాయిలో ఫలితాలను సాధించలేకపోయిందని విశ్లేషకులు తెలిపారు. భారత ఈక్విటీ మార్కెట్లు పెద్దగా రాణించకపోవడంతో మ్యూచువల్‌ఫండ్స్ (ఎంఎఫ్) పరిశ్రమలో నిధులు, ఇన్వెస్టర్లు కూడా పెరగలేదు. ముఖ్యంగా యేడాది ప్రారంభంలో రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, గ్లోబల్ సరఫరా, అధిక ద్రవ్యోల్బణం, వడ్డీరేట్ల పెంపు ధోరణి వంటి కారణాలతో ఈ యేడాది ఎంఎఫ్ పరిశ్రమ నెమ్మదించింది. దీనివల్ల పరిశ్రమ నిర్వహణలో ఉన్న ఆస్తుల విలువ స్వల్పంగా రూ.2,65 లక్షల కోట్లు అంటే 7శాతం మాత్రమే పెరిగింది. గతేడాది పరిశ్రమ ఆస్తుల వృద్ధి రూ.7లక్షల కోట్లు అంటే 22శాతంగా నమోదైంది. అయితే వచ్చే 2023లో పరిశ్రమ నిలదొక్కుకుంటుందని, ఎంఎఫ్ నిర్వహణలోని ఆస్తుల విలువ రూ.44 లక్షల కోట్లకు చేరుకుంటుందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. దీనికి కొత్త ఇన్వెస్టర్లు, ఆర్థిక వృద్ధి వంటి అంశాలు దోహదపడతాయంటున్నారు. అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా డేటా ప్రకారం, ఈ యేడాది నవంబరు నాటికి ఎంఎఫ్ పరిశ్రమ నిర్వహణలోకి ఆస్తుల విలువ రూ.40.37 లక్షల కోట్లతో రికార్డు స్థాయికి చేరుకుంది. 2020లో రూ.31 లక్షల కోట్లుగా ఉన్న పరిశ్రమ నిర్వహణలోకి ఆస్తులు రెండేళ్లలో గణనీయంగా పెరిగాయి. ఈ యేడాది స్వల్పంగా పెరిగినప్పటికీ వరుసగా పదో యేటా ఎంఎఫ్ నిర్వహణలోని ఆస్తుల విలువ వృద్ధి నమోదు చేసింది.




# క్రిప్టో బిలియనీర్లకు 116 బిలియన్ల కరెన్సీ నష్టం




**ముంబై, డిసెంబరు 26:** క్రిప్టో కరెన్సీ ఎంత వేగంగా అంచనాలను మించి విలువను పెంచుకుంది. దీంతో చాలా మంది క్రిప్టోకరెన్సీ పరిశ్రమలో భారీఎత్తున పెట్టుబడులు పెట్టి బిలియనీర్లుగా మారిపోయారు. కానీ గత కొంతకాలంగా క్రిప్టో కరెన్సీ పరిశ్రమలో బేర్‌మార్కెట్, దివాలా దాఖలాల మధ్య, వ్యవస్థాపకులు, పెట్టుబడిదారులు భారీఎత్తున తమ సంపదను కోల్పోయారు. కేవలం 2022 మార్చి నుంచి అంటే తొమ్మిది నెలల్లోపే 116 బిలియన్ల సంపదను కోల్పోయినట్లు కాయిన్ టెలిగ్రాఫ్ నివేదించింది. అలాంటి 17 మంది వ్యక్తులు ఏకంగా తమ వ్యక్తిగత ఈక్విటీని కోల్పోయారని, వారిలో 15 మందికిపైగా మార్చి నుంచి తమ సంపదలో సగానికిపైగా నష్టపోయారని నివేదిక పేర్కొంది.

# స్మార్ట్‌ఫోన్ మార్కెట్ 5% పతనం!

**న్యూఢిల్లీ, డిసెంబరు 26:** దేశీయ స్మార్ట్‌ఫోన్ మార్కెట్ ఈ యేడాది అనేక కారణాలతో నెమ్మదించింది. అధిక ద్రవ్యోల్బణం, సరఫరా సమస్యలు, విడి పరికరాల కొరత వంటి కారణాలతో ప్రస్తుత యేడాది స్మార్ట్‌ఫోన్ మార్కెట్ 5 శాతం పడిపోయింది. అయితే ప్రతికూల ప్రభావం ఇంకా కొనసాగుతున్న నేపథ్యంలో వచ్చే యేడాది కూడా మార్కెట్ ఒత్తిడిని ఎదుర్కోవాల్సి ఉంటుందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. ప్రస్తుతానికి దేశవ్యాప్తంగా 60 కోట్ల కంటే ఎక్కువ మంది స్మార్ట్‌ఫోన్ వినియోగదారులు ఉన్నారు. ఎక్కువ సంఖ్యలో ప్రజలు ఫీచర్ ఫోన్‌ల నుంచి స్మార్ట్‌ఫోన్‌లకు మారడం ద్వారా పరిశ్రమ వృద్ధి చెందనుంది. వచ్చే యేడాది ఇది సాధ్యం అయ్యే అవకాశాలున్నాయని పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి. కౌంటర్ పాయింట్ రీసెర్చ్ ప్రకారం, వచ్చే యేడాది స్మార్ట్‌ఫోన్ మార్కెట్ వేగంగా పెరగనుంది. ఈ యేడాది ఇప్పటికే మూడింట ఒక వంతు స్మార్ట్‌ఫోన్‌లలో 5జి సేవలు అందుబాటులోకి వచ్చాయి. 2023లో ఇది 50శాతానికి పెరగవచ్చని పరిశ్రమ విశ్లేషకులు అంకింత్ మల్హోత్రా చెప్పారు. కొత్త యేడాదిలో ద్రవ్యోల్బణం కూడా తగ్గుముఖం పడుతుందని ఆశిస్తున్నాం. తద్వారా కొత్త స్మార్ట్‌ఫోన్ కొనుగోళ్లు పెరుగుతాయని కౌంటర్‌పాయింట్ రీసెర్చ్ పేర్కొంది.



# అంబానీ కంపెనీ వేలంలో ట్విస్ట్..

**ముంబై, డిసెంబరు 26:** నష్టాలతో కూరుకుపోయిన అనిల్ అంబానీకి చెందిన చాలా కంపెనీలు వరుసగా వేలం జరుగుతోంది. ఇప్పటికే నావల్, రిలయన్స్ ఇన్‌ఫ్రాటెల్ కంపెనీల బిడ్డింగ్ జరిగింది. అయితే ఇప్పుడు ఆయనకు చెందిన రిలయన్స్ కేపిటల్ కొనుగోలుకు చాలా మంది నుంచి పోటీ పెరుగుతోంది. రిలయన్స్ కేపిటల్ వేలం ప్రక్రియ రోజురోజుకూ ఆసక్తికరంగా మారింది. ఎందుకంటే హిందూజా గ్రూప్ తన కొత్త ఆఫర్ ప్రకటించడమే దీనికి ప్రధాన కారణంగా ఉంది. రూ.8,640 కోట్లను ఆఫర్ చేసిన టొరంటో ఇన్వెస్ట్‌మెంట్స్ కంటే కంపెనీ రూ.760 కోట్లు ఎక్కువగా ఆఫర్ చేస్తూ రూ.9,400 కోట్లతో కొత్త బిడ్ దాఖలు చేసింది. దీంతో పోటీలో ఉన్న బిడ్డర్లు ఆశ్చర్యానికి గురవుతున్నారు. రిలయన్స్ కేపిటల్ వ్యాపారాన్ని చేజిక్కించుకోవాలని నిర్ణయించిన హిందూజా గ్రూప్ నిర్ణయంతో కంపెనీకి క్రేజ్ పెరుగుతోంది. బిడ్డింగ్ సమయం పూర్తైన తర్వాత కంపెనీ భారీ మొత్తానికి బిడ్ దాఖలు చేయడం పోటీలోని హీట్‌ను పెంచేస్తోంది. అయితే ఇది బిడ్డింగ్ ప్రక్రియకు పూర్తిగా విరుద్ధమైనదని అంటున్నారు. ఈపరిస్థితుల్లో కొత్తగా హిందూజాగ్రూప్ వేసిన బిడ్ చెల్లుబాటు అవుతుందా? లేదా అనే విషయాలు తెలియాల్సి ఉంది. దీనికిముందు హిందూజా రూ. 8,110 కోట్ల బిడ్ దాఖలుచేసింది. అయితే కట్‌ఆఫ్ తర్వాత ఆఫర్‌ను రూ.9,400 కోట్లకు పెంచింది. హిందూజా కొత్త ఆఫర్‌లో రిలయన్స్ కేపిటల్ కోర్ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీకి రూ.8,800 కోట్ల చెల్లింపు ఉంది. కంపెనీ ఇన్సూరెన్స్ నుంచి బ్రోకింగ్ వరకు 20 ఎంటిటిలను కలిగి ఉంది.



# వాణిజ్యం

## న్యూ ఇయర్‌లోనూ వర్క్ ఫ్రమ్ హోమ్..

**న్యూఢిల్లీ, డిసెంబరు 26:** కరోనా వైరస్ పుట్టినిల్లైన చైనాలో కేసులు రోజురోజుకూ క్రమంగా పెరుగుతున్నాయి. కొత్త రకం వేరియంట్ లక్షల మందిని ఆసుపత్రుల పాలు చేస్తోందని వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలో కంపెనీల్లోనే కాకుండా ఉద్యోగుల్లోనూ భయాలు మొదలయ్యాయి. దీనిలో భాగంగా కంపెనీలు 2023లోనూ హైబ్రిడ్ విధానాన్ని ఎంచుకోవచ్చని భావిస్తున్నారు. ఫ్లిప్‌కార్ట్, మారికో, టాటా స్టీల్, ఎల్‌టిఐ మైండ్‌ట్రీ, బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్‌తో పాటు మరిన్ని కంపెనీలు హైబ్రిడ్ విధానాన్ని కొనసాగించేందుకు అనుకూలంగా ఉన్నాయి. మరిన్ని కంపెనీలు ఇదే బాటను ఎంచుకునే అవకాశం ఉంది. దీని వల్ల ఉద్యోగులకు మంచి అవకాశం లభించవచ్చు. పైగా హైబ్రిడ్ మోడల్ వర్క్ అనేది కంపెనీలు, ఉద్యోగుల మధ్య ప్రాధాన్యత



ఎంపికగా మారుతోంది. పైగా ఇటు ఉద్యోగాన్ని, అటు కుటుంబాన్ని ఏకకాలంలో బ్యాలెన్స్ చేసేందుకు వర్క్ ఫ్రమ్ హోం దోహదపడుతుందని చాలా మంది ఉద్యోగులు భావిస్తున్నట్లు పలు సర్వేల్లో వెల్లడైంది. చాలా ఐటి సేవల కంపెనీలు తమ ప్రాజెక్టులకు అనుగుణంగా ఉద్యోగులు వారంలో కనీసం మూడు రోజులు ఆఫీసులకు వచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నాయి. దీనికి సంబంధించి రోస్టర్ తయారు చేయాలని మేనేజర్లకు కూడా సమాచారం ఇచ్చాయి. దీని వల్ల ఆఫీసుల్లో ఉద్యోగులు ఒకరిని ఒకరు కలవడం మంచి రిలేషన్‌షిప్ పెరగడానికి దోహదపడుతోందని కంపెనీలు భావిస్తున్నాయి. ఇది వారం ప్రొడక్టివిటీని కూడా పెంచడానికి సహాయకారిగా నిలుస్తుందని వారు అంటున్నారు. కంపెనీ గత కొన్ని నెలలుగా హైబ్రిడ్ మోడల్‌ను అమలు చేస్తోందని ఫ్లిప్‌కార్ట్ చీఫ్ పీపుల్ ఆఫీసర్ వెల్లడించారు. ఇదే సమయంలో ఎల్‌టిమైండ్ ట్రీ ప్రస్తుతం 100 శాతం ఉద్యోగులు ఆఫీసులకు రప్పిస్తున్నప్పటికీ, ఉద్యోగుల డిమాండ్, అవసరాలకు అనుగుణంగా హైబ్రిడ్ మోడల్ గురించి ఆలోచించవచ్చని కంపెనీ తెలిపింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14